Vol. [illegible]
No. [illegible]

[illegible]

Part II—Proceedings [illegible]

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II—Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

---

Twenty ninth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 24th February* 1958

The House met at Two of the Clock

[MR SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

(*See* Part I)

## The Andhra Pradesh Official Language Bill, 1958

*Shri Vavilala Gopalakrishnayya* (Sattenapalli) Mr Speaker, Sir, I beg to move .

"That leave to introduce the Andhra Pradesh Official Language Bill, 1958, be granted"

*Mr Speaker* Motion moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మనము చిరకాలంగా ఆశించిన ఆంధ్రరాష్ట్రస్థి తర్వాత ఆంధ్రప్రదేశ్‌ను గూడా సాధించాము తెలుగు భాషలోనే అన్ని వ్యవహారములు జరుపుకొను ఆశయంలో మనం ప్రత్యేక రాష్ట్రమును కోరడం జరిగింది ఈనాడు మనకే గాకుండా ఒక్క బొంబాయిరాష్ట్రము తప్ప తక్కినవారందరికీ భాషారాష్ట్రాలు ఏర్పడినవి అందువల్ల మన పరిపాలనా విధానం యావత్తు తెలుగులో జరగడం చాలా అవసరం కాన్‌స్టిట్యూషన్ లోని 345 వ సెక్షన్ ప్రకారం ప్రభుత్వం శాసనసభద్వారా ఒక శాసనం చేస్తే తప్ప ప్రభుత్వ కార్యకలాపాలు తెలుగులో జరపడానికి వీలులేదు ఒక్క అసెంబ్లీలో మాత్రమే గాకుండా విద్యావిధానం, కోర్టు వ్యవహారములు, ప్రభుత్వ విధానమంతా తెలుగులోనే

జరిపించాలని కోరుతున్నాను మనము ఇదివరకు ఆంధ్ర రాష్ట్రములో వుండగా 29–9–55న తెలుగు భాషను త్వరలోనే రాజభాషగా చేయవలసిందిగా ఒక తీర్మానం చేశాము తర్వాత ఆంధ్రప్రదేశ్ అవతరించింది మీరు అధ్యక్షులుగా ఏర్పడిన తర్వాత చాలావరకు తెలుగులో వ్యవహారం జరుపడానికి కృషి చేస్తున్నారు అందునిమిత్తం ఒక కమిటీని నియమించారు, ఇతరవిధములైన ప్రయత్నములు గూడ జరుగుచున్నవి తెలుగు టైపురైటర్ల కొరత చాలా తీవ్రంగా యున్నది అందుకు కావలసిన ప్రయత్నమంతా శాసనసభాపతిగా మీరు చేశారు ఈ లోపల కావలసిన పనులు కొన్ని వున్నవి ఉదాహరణకు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు గ్రామ కరణములకు తాఖీదులు వగైరా ఇంగ్లీషులో పంపడం జరుగుతున్నది అవి అన్నీ తెలుగులో జరుగునట్లు చర్య తీసుకొనవలయును

ప్రభుత్వ పరిపాలనా విధానమంతయును తెలుగుభాషలోనే జరుగ వలసి నటువంటి పరిస్థితి ఏర్పడాలి భారతదేశం తటికి ఏది రాజభాషగా నుండవలెనన్నదానిపై ఇంకా వాగ్వివాదములు జరుగుతూనే వున్నవి Official Language Commission తనయొక్క అభిప్రాయములను తెలియపరచినది రాష్ట్రములోగాని, కేంద్రములోగాని పరిపాలనా వ్యవహారమంత ప్రాంతీయ భాషలో జరుగ వలెనను ప్రతిపాదనపైనను, విద్యా విషయములో కూడ ప్రాంతీయ భాషలకు ఎక్కువ ప్రాధాన్యత ఈయవలెనను ప్రతిపాదనపైనను, భారతదేశమంతటిపైన ఏకాభిప్రాయము కలదు అందువలన మన ఆంధ్ర రాష్ట్రములో కూడ Constitution లో వున్న ఈ సెక్షను ప్రకారము వెంటనే తెలుగుభాషలో పరిపాలన జరుగడానికి అవకాశము చిక్కాలి అందుకొరకు నేను తెచ్చిన యీ బిల్లులో కొన్ని అవకాశాలు ఇచ్చియున్నాను ఇందులో మొదటిది పేరుకు సంబంధించినది రెండవ సెక్షన్‌లో "Telugu to be the official language of Andhra Pradesh" అనియు తరువాత "4 Language to be used in Bills, Orders, Courts, Educational Institutions, etc —The language is to be used

(i) In the Bills introduced in, or amendments thereon to be moved in or Acts passed by the Legislature or in Ordinances promulgated by the Governor under Article 213 of the Constitution of India,

(ii) Orders, Rules, Regulations and Bye laws issued by the State Government under any law of the Parliament or the Legislature of the State Government,

(iii) In Courts either appeals, affidavits, summons or tjudgments,

(iv) In the schools, colleges and other educational instiutions, the medium of instruction,

may, by notification, be specified  Provided that the State Government may appoint different dates in respect of the different items referred in clauses (i) to (ii) ''  అనియు వ్రాయడం జరిగింది

స్వరాజ్యం సాధించిన తరువాత ప్రాంతీయ భాషలో పరిపాలనా వ్యవహారము సాగించవలె నన్నది మన ఆంధ్రుల ఆశయం  అందుకోసమని యిన్నాళ్ళనుండి మహత్తరమైన త్యాగాలు చేసిన శ్రీ కొండా వెంకటప్పయ్య గారిని, కీ శే శ్రీ పొట్టి శ్రీరాములు గారిని ఒక్కసారి తలచుకొని జోహార్లు అర్పించక పోయినచో వారికి అపచారము చేసిన వారమవుతాము  వారు చేసిన కృషియేగాక మీవంటి పెద్దవారు ఇంక అనేకమంది కృషి కూడ జయప్రదము కావలెను  మీరు చేసిన కృషిని ప్రభుత్వము ఆమోదించింది  మేము అందరం కూడ ఒప్పుకొని యున్నాము  చివరకు కాంగ్రెసు అధిష్టాన పీఠము కూడ ప్రాంతీయ భాషలో పరిపాలన జరుగవలెనని చెప్పి యున్నది  దీనిని అమలు చేయవలెనని ఉద్దేశ్యముతో ఈ బిల్లును ప్రవేశ పెట్టుచున్నాను  ఈ ఆక్టు ఇప్పుడు నిర్బంధముగా జరుగవలసిన అవసరము లేదు  ఇది అమలు జరుపుటకు కావలసిన ప్రాథమిక సౌకర్యాలను కలిగించు ఉద్దేశ్యముతోనే, శాసన సభాపతిగా వున్న తమకు, శాసనసభ్యులకు  ప్రభుత్వాధినేతలగువారికి నేను మనవి చేయుచున్నాను  ప్రాంతీయ భాషలో పరిపాలన జరుపవలెననెడి ఉద్దేశ్యముతో అవిభక్త మదరాసు రాష్ట్ర ప్రభుత్వము, తమిళనాడలో తంజావూరు నందును, ఆంధ్ర ప్రాంతములో తూర్పుగోదావరి జిల్లాయందును experiment కోసమని ప్రాంతీయ భాషలో పరిపాలన జరుపవలెనని ఆదేశించి యుండెను  కాని దానికి కావలసిన సౌకర్యము అవకాశములు లేనందున యీ ఏర్పాటు సఫలీకృతము కాలేదు  ఇప్పుడు రాజ్యాంగ భాషగా హిందీ ఉపయోగమును గురించి చర్చించుట కాదు  మనకు తెలుగు ప్రాంతీయ భాష కావున దీనిని రాష్ట్రానికి రాజ భాషగా అనువర్తింపజేయుమని కోరుతున్నాను  మరొక విషయమేమనగా కొన్ని కొన్ని జిల్లాలలోని వాడుక భాషను సావకాశమును బట్టి స్థానిక అవసరముల దృష్ట్యా ప్రాంతీయ భాషగా పరిగణించవలెను  అందువలన నేను ఈ బిల్లును యీ క్రింది విధముగా ప్రవేశ పెట్టుచున్నాను

" This Act may be called the Andhra Pradesh Official Languages Act, 1958

It extends to the whole of the State of Andhra Pradesh

2  Telugu to be the officiallanguage of the Andhra Pradesh The Official language of the State of the Andhra Pradesh shall be Telugu

అనే ఈ బిల్లును తమముందు పెట్టుతూ దీని ఆశయాలను తమకు వినిపించెదను

" The cherished object of Andhra is achieved by the formation of Andhra Pradesh  Even before the Andhra Pradesh is formed  the Andhra Legislative Assembly recommended to the Government to conduct the business of the

Government in Telugu only as early as possible by a reoslution passed on September 29, 1955 Now by the States Re-organization Act, the States in India are being formed on the basis of Regional language except Bombay, and were made homogenous in language—

Article 345 of the Constitution of India provides *inter alia* that the State Legislature may, by law, adopt any one or more of the languages in use in the State for all or any purposes of the State As the desire of the people to have Telugu as Official Language since five decades and as to make Swarajya as a real Swarajya, the Government must run in the language of the Common man that is TELUGU WHICH IS SPOKEN BY ALMOST ALL IN THIS STATE HENCE THIS BILL

Constitution లోని 345వ ఆర్టికల్‌లో వున్నమాట ఒకటి తమకు వినిపించ డము అవసరమనుకుంటాను

"Subject to the provisions of Articles 346 and 347, the Legislature of a State may by law adopt any one or more of the languages in use in that State or Hindi as language or languages to be used for all or any of the official purposes of the State,

Provided that no legislature of the State otherwise provides by law that English language shall continue to be used for those official purposes within the State for which it was being used immediately before the commencement of this Constitution"

మనకు separate Constitution వచ్చి 8 సంవత్సరములు దాటినది కాని ఇప్పటికిని మనము English భాషనే ఉపయోగించుచున్నాము ఇందువల్ల చాలా ఇబ్బందులు వస్తున్నవి అందుచేత ఇంగ్లీషు భాష స్థానే రాజభాషగా మన ఆంధ్రలో పరిపాలనను తెలుగులో జరుపవలెనని, ఇతర వాడుక భాషలను పరిగణించుటకు అవకాశమిచ్చి ఈ బిల్లుపై చర్చను జరిపించుటకు అనుమతి నియ్యవలసినదిగా తమద్వారా శాసన సభను కోరుతున్నాను

## THE ANDHRA PRADESH OFFICIAL LANGUAGE BILL, 1958

Be it enacted in the ninth-year of Indian Republic and the fourth-year of Andhra Pradesh as follows

1 *Short title and extent* —(i) This Act may be called the Andhra Pradesh Official Language Act, 1958,

(ii) It extends to the whole of the State of the Andhra Pradesh.

2 Telugu to be the Official Language of the Andhra Pradesh

The Official Language of the State of the Andhra Pradesh shall be *Telugu*

3 *The Government power to notify the Official purposes for which Telugu be used* —The State Government may, by notification, issue from time to time, direct that Telugu shall be used in respect of such official purposes as may be specified in the notification

4 Language to be used in Bills, Orders, Courts Educational Institutions etc The language is to be used

(*i*) In the Bills introduced in, or amendments thereon to be move in or Acts passed by the Legislature or in ordinances promulgated by the Governor under Art 213 of the Constitution of India ,

(*ii*) Orders, Rules Regulations and Bye laws issued by the State Government under any law of the Parliament or the Legislature of the State Government

(*iii*) In Courts either appeals, affidavits, summons and judgements

(*iv*) In the schools, Colleges and other education Institutions the medium of instruction may by notification be specified Provided that the State Government may appoint different dates in respect of the different items referred in clauses (*i*) to (*iv*)

5 Notification issued under sections 3 and 4 shall as soon as possible after they are issued be placed on the table of the State Legislature and shall be subject to such modifications by way of amendments or repeal as the Legislative Assembly may make within fourteen days on which the house actually sits either in the same session or in more than one session

*Statement of Objects and Reasons*

The cherished object of Andhras is achieved by the formation of Andhra Pradesh Even before the Andhra Pradesh is formed, the Andhra Legislative Assembly recommended to the Government to conduct the business of the Govt in Telugu only as early as possible by a resolution passed on September 29, 1955 Now by the States Re-organisation Act the

States in India are being formed on the basis of Regional Language except Bombay and were made homogenous in language

Article 345 of the Constitution of India provides *inter alia* that the State Legislature may, by law, adopt any one or more of the languages in use in the State for all or any purposes of the State As the desire of the people to have Telugu as Official Language since five decades and as to make Swarajya as a real Swarajya, the Government must run in the Language of the Common man that is Telugu which is spoken by almost all in this State Hence this Bill

*Vavilala Gopalakrishnayya*
*Member,*

*Andhra Pradesh Legislative Assembly*

రెవెన్యూ మంత్రి (శ్రీ కె వెంకటరావు) — అధ్యక్షా! ఈ బిల్లు నేను ప్రతిఘటించు చున్నాను దీనికి ప్రధాన కారణములు ఏవో చెప్పేముందు అసలు యింత దీర్ఘోపన్యాసము ఇచ్చే అవకాశము నా మిత్రునకు దొరకునని నేననుకొనలేదు Brief statement అనేది వారి యొక్క ఉద్దేశాన్నిబట్టి కొండంత చేంతాడంత పొడుగు ఎదిగినది ఇప్పుడు వున్నటువంటి వాస్తవిక విషయాలు కొన్ని వారు చెప్పినారు ఆ విషయములలో నేను, ప్రభుత్వముకూడ ఏకీభవించుచున్నాము అసలు పరిస్థితులను సమయోచితముగా ఆలోచించి ఏ కార్యమైన చేసుకొనవలెనేగాని కొంచెము అవకాశముదొరకగానే అనధికారముగా యీ సమస్యను తిరుగతోడటవల్ల బాధంతేవ అసలు ఈ సమస్యయే చాలా కష్టదశలో పడగల అవకాశము కలదని తమకు మనవి చేయదలుచుకున్నాను ఇప్పుడేకాదు 10 సంవత్సరముల క్రితమే East Godavari జిల్లాలో ప్రభుత్వము తెలుగు భాషలో పరిపాలనా వ్యవహార కార్యకలాపాలు జరుపవలెనని ఒక నిర్ణయమునకు వచ్చియుండెను ఆ ఆర్డరు యింతవరకు withdraw చేయలేదు ముఖ్యముగా అప్పటికి యిప్పటికికూడ యీ విషయంలో రెండు ముఖ్యసంగతులువున్నవి ఒకటువది తెలుగు టైపు రైటర్లకొరత, చేతితో వ్రాయవలెనంటే ఇంగ్లీషుభాషకు బాగుగా అలవడిన గుమాస్తాలు "note" వ్రాయుటకే బాధ పడుచున్నారు అందుచేతవారికి తెలుగు భాషలో ప్రభుత్వము వ్యవహారం జరిపించుటకు కొన్ని సహాయాలను, సలహాలను యివ్వనిదే వారు పనిచేయుట కష్టము అగును అందువలన తెలుగు టైపురైటర్ ముఖ్యావసరముగా యున్నది దక్షిణాదిలో Official Languageగా తమిళమును గుర్తించినప్పటికిని దీనిని యింగ్లీషు టైపురైటరు కలచోట ప్రవేశపెట్టుటలేదు ఇంగ్లీషు Type writer లేని చోట్లనసే యీ ఆర్డర్లు జారీచేయబడినవి 1957 సంవత్సరము డిసెంబరు నెలలో యీ Type writer కొరతను పరిశీలించుటకు Standard key- board గురించి ఒక కమిటీ వేయబడెను త్వరలోనే ఆ కమిటీ రిపోర్టు రాగలదు మనము Type writers తయార

చేసుకొని త్వరలోనే వినియోగంలోనికి తీసుకొనివస్తే ఈ సమస్య సులభమవుతుంది రెండవ విషయమేమంటే మనకు మాటల ప్రయోగములో బాధవస్తుంది తమిళనాడులో అప్పుడే Standard glossary తయారు చేసినారు అనగా యింగ్లీషుకు తమిళ పదాలు తమిళముకు ఇంగ్లీషు మాటలు తయారుచేశారట అటువంటి glossary యింకా మనకు తయారుకాలేదు మీరు చేసినటువంటి కృషి ఫలితముగా అది త్వరలోనే తయారగునని ఆశిస్తున్నాము అదిలేనిదే వ్యవహారం నడువదు ప్రతి దినము శాసనసభలో ప్రశ్నలకు, జవాబులను చెప్పుటలో చాలా బాధపడుచున్నాము నేను కొంచెము సామాన్యమైన జవాబు చెప్పినచో కొందరునవ్వి అపార్థాలు కల్పించుచున్నారు దీనివలన అనేక బాధలు శాసనసభలో యేర్పడుతున్నవి అసలు మీకు భయపడి సాధారణముగా నా జవాబులను క్లుప్తముగా తెలుగులోనే చెప్పుచున్నాను Madras Glossary Committee వారు వ్రాసిన ఉత్తరముకూడ నేను చదివినాను "మీరు తెలుగులో మంచి పుస్తకము తయారుచేస్తే, దాని ప్రకారము మేముకూడ తయారు చేసుకొనుటకు సిద్ధముగా వున్నాము గనుక మీ Telugu Glossary కాపీ ఒకటి పంపుము" వారు కోరారు అంటే తమిళనాడులో కూడ యిప్పటి Glossary కొంచెము అసమగ్రముగా వున్నదని దీని అర్థముగా కనబడుచున్నది అందుచేత సమగ్రమైనటువంటి పదముల పట్టిక కృషిఫలితముగా తయారు కాగలిగినచో దానిని త్వరలోనే ప్రభుత్వము ఆచరణలో పెట్టేటటువంటి అవకాశము కలుగగలదు

మనము ఆంధ్రప్రదేశాన్ని ఏర్పాటు చేసుకున్నాము ఈ నూతన రాష్ట్ర నిర్మాణంతో పాటు కొన్ని బాధ్యతలు కూడ మనకు సంక్రమించాయి చట్టరీత్యా 5 సంవత్సరాల వరకు ఉరుదు భాషను రక్షించవలసి వున్నది ఉరుదు భాషను ఎప్పుడూ రక్షించ వచ్చును 5 సంవత్సరాల వరకేకాదు ఖమ్మంజిల్లా కలెక్టరాఫీసులో 12 మంది గుమస్తాలున్నారు వారిలో ఆరుగురికి ఇంగ్లీషు రాదు ఆరుగురికి ఉరుదూ మాత్రమే వచ్చును ఈ నాడు తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు ఉండవలెనంటే ఆ కలెక్టరాఫీసునుంచి వచ్చే జాబులు ఆగిపోతాయన్న మాట ఇటువంటి ఇబ్బందులు కొన్ని ఉన్నాయి ఆంధ్రప్రదేశ్ యొక్క పరిపాలన నూటికి నూరుపాళ్ళు తెలుగులోనే నిర్వహించవలెనంటే ప్రస్తుతం కొంత ఇబ్బంది వున్నది ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు పరిపాలన భాషగా వుండవలసిన అవసరం న్యాయమే ఆ బాధ్యత ప్రభుత్వం గుర్తించి నప్పటికీ అందుకు పూర్తియైన అవకాశం ప్రస్తుతంలేదని మనవిచేస్తున్నాను తెలుగును ఆంధ్రప్రదేశ్‌లో ఉపయోగించ వలెననేదానిలో బేధాభిప్రాయం లేదు అది అవసరమన్న విషయంలో బేధాభిప్రాయం లేదు త్వరలో తీసుకుని రావడం విషయంలో బేధాభిప్రాయం లేదు దానికి తగిన కృషి జరుగుతున్నది అయితే ఇప్పుడే ఒక శాసనం చేసి తెలుగును అధికార భాషచేయడంలో కొంతయిబ్బంది ఉన్నమాట నిజం ఈ విషయాలన్నింటిని ఆలోచించి నా మిత్రుడు గోపాల కృష్ణయ్యగారు ఈ బిల్లును ఉపసంహరించుకొనవలెనని కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మంత్రిగారి సమాధానం విన్నతరువాత నా అభిప్రాయం తెలుపగలనని అనుకుంటున్నాను

శ్రీ కె వెంకటరావు —ఈ బిల్లు పెట్టకూడదని నేను చెప్పినట్లయితే చర్చకు అవకాశం వుండేది అయితే ఈ బిల్లును ఇప్పుడు ప్రవేశపెట్టినందువల్ల వచ్చే చిక్కులేవో సభ్యులకు నేను తెలియ చేసిన తరువాత ఈ బిల్లుపై గౌరవ సభ్యులు మరల ఉపన్యసించటానికి అవకాశం లేదు,

మిస్టర్ స్పీకర్ —ఇది చాలా స్వల్ప విషయం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు వారు ప్రతిపాదించదలచుకున్న బిల్లు గురించి చెప్పారు దానిపై మంత్రిగారు ప్రభుత్వ అభిప్రాయం తెలియ చేశారు ఈ రెంటిని పురస్కరించుకొని క్లారిఫికేషన్, రిక్లారిఫికేషన్, రి జాయిండరు మొదలగునవి చెప్పడం ప్రారంభిస్తే యీ చర్చకు అంతుండదు అందుచేత దీనిని ఓటుకు పెట్టవలెనో అక్కరలేదో గోపాలకృష్ణయ్యగారిని చెప్పగోరుతాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఓటుకుపెట్టండి

*Mr Speaker* Under Rule 102 of our Assembly Rules, if a motion for leave to introduce a Bill is opposed, the Speaker, after permitting if he thinks fit, a brief explanatory-statement from the member who moves and from the member who opposes the motion, may, without further debate, put the question

The words used are 'if he thinks fit' So I shall put the motion to vote

The questions is :

"That leave be granted to introduce the Andhra Pradesh Official Language Bill, 1958"

The motion was negatived

*Sri Pillalamarri Venkateswarlu (Nandigama)* I demand a division, Sir

[As counting was going on, an hon Member was found occupying a seat not allotted to him, whereupon the Speaker ruled

'It is bad It is indiscipline

Therefore, let not hon Members repeat it'

He also ruled that the vote of the said hon Member should be taken into account]

The House then divided

Ayes . 86 Noes . 85.

The motion was negatived

## Business of the House

శ్రీ కె వెంకటరావు —శ్రీ నరసింహారావుగారు ఇచ్చిన తీర్మానం ఎజెండాపై ఇదివరకే ప్రభుత్వంచర్య తీసుకున్నది, ఏదో ఒక చిన్నవిషయంలో తప్ప ఇప్పుడు ప్రత్యేకంగా చర్య తీసుకోనక్కరలేదు అందువల్ల ఈ తీర్మానాన్ని ఫార్మల్‌గా కొద్దిసేపు డిస్కస్ చేయాలి

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —శ్రీ లక్ష్మణదాసుగారి తీర్మానం ఒకటి మొదట చర్చించి తరువాత ఇది విన తరువాత వారి తీర్మానం తీసుకోవచ్చు

శ్రీ కె వెంకటరావు —లక్ష్మణదాసుగారు ఇచ్చిన తీర్మానం విషయంలో నాకు నాన ఛాలి ఉంది అయితే ఆ సబ్జెక్టుకు సంబంధించిన మంత్రిగారు ఊళ్ళోలేక ఉంటేగాక కలెక్టర్ల సమావేశం జరుగుతున్నది ఒక విధమయిన కార్యక్రమం వేసి ఏర్పాటు చేస్తున్నాము దానిని ఇప్పుడు మార్పు చేయవలెనంటే కొంత ఇబ్బంది కలుగుతుంది కొన్ని గంటలలోనే దీనిని పూర్తిచేయవలెనంటే అది సాధ్యపడే విషయం కాదు అందువల్ల ఎజెండాలో చూపిన విధంగానే కార్యక్రమాన్ని మనం కొనసాగించుకుందాం ఐతే లక్ష్మణదాసుగారి తీర్మానంపై ఒక స్టేటుమెంటు చేసి యునానిమస్‌గా పాస్ చేసుకుందామంటే నాకు అభ్యంతరం లేదు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —మంత్రిగారు చెప్పినదానితో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము ఆవిధంగా పాస్‌చేసి మిగతావి తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం కూడ

శ్రీ కె సుబ్బారావు (హిందుపూరు—జనరల్) —పాయింట్ ఆఫ్ఆర్డర్ సర్, ఏ విషయమైన చర్చకు వచ్చేముందు దానిని ఒక మోషన్‌గా తీసుకువచ్చి, నిరభ్యంతరమైతే, అప్పుడు చర్చ చేయవలసినదేగాని ఎప్పటికప్పుడు ఆర్డరు change చేయుట బాగుండలేదు ఈరోజున అయ్యేది రేపు కావచ్చును పర్లాకిమిడి విషయం ఈరోజున జరుగకపోతే మునిగిపోయేది ఏమీ లేదు

మిస్టర్ స్పీకర్ —అందరూ ఒప్పుకుంటే ఇబ్బందిలేదు ఇప్పుడు కె యల్ నరసింహారావుగారు resolution ప్రతిపాదిస్తారు

## Resolution Re Collection of Taccavi arrears in Telangana

శ్రీ కె యల్ నరసింహారావు (ఎల్లందు జనరల్) —అధ్యక్షా, దీనికి నేను నోటీసు ఇచ్చి 6 మాసాలు అయినది తరువాత ప్రభుత్వం ఈ విషయం గురించి ఆలోచించి ఒక నిర్ణయం చేసింది అందులో కొన్ని నేను ఏకీభవించని విషయాలు ఉంటే ఉండవచ్చును కాని ఒక radical action తీసుకున్న తరువాత, దానిని గురించి ప్రభుత్వం ఏమి చెప్పేనదీ మంత్రిగారు వివరిస్తారనే ఆశతో నేను దీనిని move చేయకుండా ఊరకుంటున్నాను

*(Mr Deputy Speaker in the Chair)*

శ్రీ కె వెంకటరావు —ప్రభుత్వం తీసుకున్న చర్యను గురించి మనవి చేస్తాను శ్రీ కె యల్ నరసింహారావుగారు వారి తీర్మానంలో నాలుగు కోరికలు కోరారు అందులో నాల్గవ ఐటమ్ క్రింద, వారు పది సంవత్సరములని పెట్టారు మేము 6 సంవత్సరాలు ఇచ్చాము

మిస్టర్ డిప్యూటీస్పీకర్ —వారు తీర్మానం move చేయుదని అన్నప్పుడు clarification అవసరము లేదని అను కుంటున్నాను

శ్రీ కె వెంకట్రావు —అంటే వారు ఆ condition మీద అని చెప్పారు అది మీ ఇష్టము లేక పోతే ప్రభుత్వం పాస్ చేసిన జి ఓ ల కాపీలు సభ్యులందరికీ అందజేస్తాను

శ్రీ కె యల్ నరసింహారావు —మినిష్టరుగారికి clarification చేసే అవకాశం యిస్తే నేను move చేయదని చెన్నాను లేక పోతే నేను move చేసి మాట్లాడతాను వారు తరవాత clarify చేస్తారు

మిస్టర్ డిప్యూటీస్పీకరు —మీరు move చేయదలచుకుంటే చేయండి

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు — On a point of infromation, Sir, మంత్రిగారికి ఏదైనా సమస్యమీద statement చేసే హక్కు, అధికారం ఉన్నది దాని ప్రకారం statement చేస్తేనే బాగుంటుంది Move చేయము అని స్పీకరుగారికి చెప్పాము మళ్ళీ move చేయుట బాగుండదనే విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను

శ్రీ కె యల్ నరసింహారావు —దీనిలో ఒకటి రెండు పేరాలు move చేయదలచుకోలేదు 3, 4 పేరాలు మూవ్ చేస్తాను

I beg to move

" This Assembly while expressing its disapproval of the attitude of the Government in respect of the collection of the taccavi arrears in Telangana, urges the Government to adopt the following system in respect of the collection of the said arrears in Telangana

(i) Avoidance under any circumstances of the practice of collecting compound interest for default in payment of the instalments in repayments of taccavi , and

(ii) to make arrangements for collection of all the outstanding taccavi arrears in a period of ten years and twenty equal instalments "

*Mr Deputy Speaker* Motion moved

శ్రీ కె ఎల్ నరసింహారావు —ఈ రిజల్యూషన్ కు నోటీసు యిచ్చి ఆరు మాసములు ఆయినది ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత మన సంసారాన్ని బాగుచేసుకొని సక్రమంగా నడిపించు టానికు డబ్బు సమకూర్చే విధానాన్ని ప్రభుత్వం పరిశీలించటం మొదలు పెట్టితే, తెలంగాణా ప్రాంతంలో తక్కావీలపేరుమీద, తదితర పేర్లమీద పెద్ద ఎత్తున ఉన్న బకాయీలను వసూలు చేసు కొనుట ద్వారా మన లోటు బడ్జెటును కొంతవరకు పూర్తి చేసు కొన గలుగుతామని ప్రభుత్వం

ఆశించింది కాని వాటిని వసూలు చేయటానికి పూనుకునే సందర్భంలో, తెలంగాణా ప్రాంతం ఏ విధమైన యిబ్బందులకు గురి కావలసివచ్చింది, అంతకుముందు యిక్కడవున్న ఆర్థిక స్వరూపము ఏమిటి, అనే దానిని గురించి మొదట పరిశీలన చేసి ఆ ప్రకారం ప్రభుత్వం చేయలేదు అటువంటి ప్రయత్నం చేయకుండా నిర్బంధంగా పిలైనంత తొందరగా బకాయీలు వసూలు చేయమని క్రింది ఉద్యోగస్థులకు ఆర్డర్సు పంపింది దానికారణంగా ప్రత్యేక ఆఫీసర్సునువేసి తెలంగాణా అంతటా బకాయీలు వసూలు చేయటం ప్రభుత్వం మొదలుపెట్టిన తరువాత పెద్ద ఎత్తున ప్రజాందోళన దీని విషయంలో బయలుదేరింది కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీ, పి యస్ పి, సోషలిస్టు పార్టీ యిటువంటి రాజకీయ పక్షాలు, ఆ తర్వాత తెలంగాణాలోపల కిసాన్ సభలాంటి రైతు సంస్థలు పెద్ద ఎత్తున ఆందోళన చేయటం, ప్రభుత్వం మొదట ఎంత మొండిపట్టు పట్టినప్పటికీ, రైతాంగం, మినిష్టరుగారి దగ్గరకు యితర ఆఫీసర్ల వద్దకుపోయి తమ కష్టనిష్ఠూరాలను చెప్పుకొనటం ద్వారా పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా, దీనిమీద ఒక నిర్ణయం తీసుకొన్నది అయినప్పటికీ కాంపౌండు ఇంటరెస్టుతో వసూలు చేయాలనే నిబంధనను సడలించినట్లుగా ఎక్కడా మాకు వార్తలు తెలియ రాలేదు ప్రభుత్వం 1952 కు ముందు ఉన్న తక్కావీలు 100 రూపాయలలోపు శిస్తు కట్టేవాళ్లకు మాఫీచేసినట్లు రు 100 పైవాళ్ళకు వడ్డీ మాఫీచేసినట్లు తెలియవచ్చింది కాని బకాయీలను కాంపౌండ్ ఇంటరెస్టుతో వసూలు చేయాలనేది సడలించినట్లు తెలియరాలేదు ఈ వసూళ్ళ విషయంలో పది సంవత్సరముల టైము యిచ్చి 20 దీర్ఘకాలవాయిదాలలో తీర్చుకొనటకు అవకాశం కల్పించవలెనని రిజల్యూషన్‌లో కోరాను దాని విషయంలో ప్రభుత్వం ఏమీ చర్య తీసుకొన్నట్లు కనబడలేదు 6 సంవత్సరములలోపల సమ వాయిదాలలో తీర్చుకోనేందుకు అవకాశం యిస్తుందని ఉన్నది ఈ విషయంలో తిరిగి ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచిస్తుందని ఆశిస్తున్నాను

ఈ వసూళ్ళ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నప్పటికీ అంతకు పూర్వమే వసూల చేయుట మొదలు పెట్టిన ఫలితంగా, పెద్ద మొత్తాలు రైతాంగంనుంచి వసూలయినవి ఈ రోజున ప్రభుత్వం 6 కిస్తీలు 6 సంవత్సరాలలో యివ్వటానికి అవకాశం కల్పించింది దానిలో సగమో, అంతకు ఎక్కువో యీ ఆర్డరు రాకపూర్వమే వసూలయిన ఘట్టాలున్నవి అట్లాంటప్పుడు యీ కిస్తీలు ముకర్రర్ చేసే సందర్భంలో యిదివరకు జమకట్టిన మొత్తంకూడా కిస్తుల క్రింద లెక్కలోకి తీసుకొని అసలు బాకీ ఉన్న మొత్తానికి కిస్తీలు నిర్ణయించేటప్పుడు, వాళ్ళు యీ ఆర్డరు రాకముందు జమ కట్టినదికూడా భవిష్యత్తులో ఒకటి రెండుసంవత్సరములలోవచ్చే కిస్తుల క్రింద జమకట్టబడేదిగా పరిగణించి, యీ కిస్తుల అవకాశం పూర్తిగా ఉపయోగించుకొనే ఏర్పాటు చేయాలి ఇదివరకు జమకట్టినదే పోను, మిగతా బాకీ మొత్తమునకే కిస్తీలకు అవకాశం యివ్వటం కాకుండా, యీ ఆర్డరు రాకముందు జమకట్టినది కూడా యిప్పటినుంచి కట్టవలసిన కిస్తీల క్రింద లెక్క తీసుకొని క్రమంగా మిగతా కిస్తీలు, నిర్ణయించిన వాయిదాల ప్రకారం వసూలు చేయుటకు పూనుకొనవలెనని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ సందర్భంలోఉన్న లోపాలను, యిబ్బందులను పరిష్కరించుటకు ప్రభుత్వం సరైన విధానం అవలంబిస్తుందని, దీనికి సభ్యులందరూ నాకు అండదండగా నిల్చొని యీ రిజల్యూషన్‌ను ఎన్నుకొనడంలో తోడ్పడతారని ఆశిస్తూ ముగిస్తున్నాను

శ్రీ కె వి రంగారెడ్డి —అధ్యక్షా, తెలంగాణాలో చిరకాలంనుండి ఉన్నటువంటి అప్పులు అలాగే ఎరిగి ఉన్నాయి  తక్కావి బకాయిలు, ఎక్సైజ్ బకాయిలు అన్నీ అలాగే నిలిచిఉన్నాయి  కేవలము తక్కావి బకాయిలను గురించి మాత్రమే యీ తీర్మానము ఉన్నది  ఈ బకాయిల రద్దు గురించి, ప్రజానీకంనుంచి, కాంగ్రెసు సంస్థనుంచి, అన్ని చోట్లనుంచి కోరికలు వచ్చాయి  బకాయిలు వసూళ్ల విషయములో ఉన్న కష్టములను ప్రభుత్వము గుర్తించింది  ఈ అప్పులలో 1942–43 వ సంవత్సరపు అప్పులుకూడ ఉన్నవి  1948–49 వ సంవత్సరంలో, పోలీసు యాక్షన్ టైములో తీసుకొన్న అప్పులు కూడ ఇందులో ఉన్నవి  దరిమిలా పుచ్చుకొన్న అప్పులూ ఇందులో ఉన్నవి  అన్ని అప్పులను ఒకేరకంగా చూడటం వీలైనది కాదని అందరూ గుర్తించాలి  అప్పులు పుచ్చుకొన్నది తీర్చటమునకే  తీసుకొన్న అప్పులు తీర్చవలసిఉంటుంది  అసలు, మొత్తం అప్పులన్నీ రద్దుచేసే విషయము ప్రభుత్వం అంగీకరించటానికి వీలులేదు గనుక, యీ విషయములో ప్రభుత్వదృష్టిలో ఎంతవరకు వెళ్లటానికి వీలు ఉన్నదో, అంతవరకు వెళ్లటానికి ప్రయత్నం చేశాము  నరసింహారావుగారు కోరిన ఒకటి, రెండు క్లాజులలోని విషయములు ప్రభుత్వము ఇదివరకే చేసినది  1–4–52 దాకా ఉన్నటువంటి వడ్డీ అందరికీ రద్దు చేశాము  1–4–52 వరకు, వంద రూపాయలు శిస్తు చెల్లించేవారందరికీ ఉన్నటువంటి బకాయిలను పూర్తిగా కొట్టేశాము  వంద రూపాయలకు పైన శిస్తు చెల్లించేవారు, సాధారణంగా మధ్యరకం భూస్వాములై ఉంటారు, బాగా ఆస్తి కలిగినవారై ఉంటారు  వారిమీద శిస్తు కొట్టేశాముగనుక, మిగిలింది వారు తీర్చుకోగలరనే ఆశ ప్రభుత్వానికి ఉన్నది  దరిమిలా జరిగిన వ్యవహారముల రికార్డు సక్రమముగానే ఉన్నది  వాటి కాలవ్యవధికూడ అట్టే కాలేదు  కాబట్టి, దానిని రద్దు చేయటానికి ప్రభుత్వము అంగీకరించుటలేదు  ఈ రోజుకు సుమారుగా ఒక కోటి 90 లక్షల రూపాయలు తక్కావి బకాయిలు నిలిచిఉన్నాయి  దీనిలో దరిదాపు 78 లక్షల రూపాయలు బకాయి అయినా, రద్దు అవుతుందని అనుకొంటున్నాము  అందుచేత ప్రభుత్వం చేసిన నిర్ణయము ప్రకారం మార్చి 31 దాకా ఉన్నటువంటి మొత్తం బకాయిల లిస్టు తయారు చేయుమని చెప్పాము  మార్చి 31 అని పెట్టటానికి కారణం ఏమిటంటే,—ఇదివరకు పాస్ అయిన జీ ఓ ప్రకారం మార్చి 31 వ తేదీదాకా తెలంగాణాలో వసూలు నిలుపుదల చేశాము  నాటికి 25 రూపాయలు చెల్లించి ఉన్నట్లయితే ఒక ఏడాదిదాకా వారు తిరిగి చెల్లించవలసిన గుజస్థులు అవసరం లేదని ఇదివరకే నిర్ణయించాము  అందువల్ల మార్చి 31 దాకా, ఆ సంగతి తేలేదాకా, ఎవరిమీద పోలీసు యాక్షన్ తీసుకోకుండా చేయటం జరిగింది  ఒకరికి వంద రూపాయలు బాకీ ఉంటే, యీ జీ ఒ ప్రకారం 50 రూపాయలు అవుతుందో, 60 రూపాయలు అవుతుందో లెక్కవేసి, ఇంక మిగిలినది తేల్చవలసిందని కోరాము  తెలంగాణాలో ఇంకో పద్ధతి ఉన్నది  తెలంగాణాలో ఎగ్రికల్చరల్ లోన్స్, ఎగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ డిస్‌పర్స్ చేస్తారు  వారి దగ్గర ఒక పుస్తకము ఉంటుంది  అందులో కళ్ళా వెంకటరావు బాకీ వంద రూపాయలని వ్రాసి దానికెదురుగా, నా సంతకమో, నా వ్రేలి ముద్రో ఉంటుంది  కొన్నిచోట్ల నేను ఆ పుస్తకాలను చూడటం తటస్థించింది  సాధారణంగా యీ వ్రేలుముద్ర స్టాంప్ ఇంక్‌తో వేస్తే, వ్రేలిమీద ఉన్న గీట్లు అన్నీ పడతాయి  అట్లాకాక, ఫౌంటెన్ పెన్‌తో వ్రేలిమీద ఇంక్ రాసి వేలి ముద్ర వేయిస్తే అది వ్రేలి ముద్రలాగా ఉండదు  ఒక బ్లాట్ వలె ఉంటుంది  ఆ విధంగా ఆ పుస్తకాలలో ఉన్నాయి  అటువంటి ముద్రలు ఎవరివో రుజువు చేయటమెట్లాగో ఆ దేవుడికే

తెలియాలి ఇటువంటి బాధలన్నీ దాటుకొని ఉండటంవల్ల చాలా సమస్యలు ఏర్పడుతున్నాయి ఈ ఎగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ ఆ పుస్తకం నకలు తహశీల్‌దార్‌కు పంపిస్తే ఆయన వెళ్ళి అడుగుతాడు ఎవరు అప్పు పుచ్చుకొన్నాడో రుజువుచేయటం చాలా కష్టంగా ఉన్నది తహశీల్‌దార్ వెళ్ళి అడిగితే "లేదు నేను అప్పుపుచ్చుకోలేదు సర్," అని కొంతమంది అంటున్నారు అప్పులు పుచ్చుకొన్నట్లు రుజువు చేయకుండా అప్పులు వసూలు చేయటం అన్యాయం అందువల్ల ఇంకో ఆర్డర్ కూడ కలెక్టర్స్‌కు పంపించాము "ఎవరైతే అప్పులు పుచ్చుకోలేదని చెబుతున్నారో వారి విషయం ప్రత్యేకంగా విచారించవలసింది" అని ఆర్డర్ వేశాము ఆ విధంగా విచారించిన తర్వాత, అతడు అప్పు పుచ్చుకొన్న విషయము తేలిన తర్వాతనే ఇప్పుడు నేను చెప్పిన కండిషన్స్ అమలు జరుపబడతాయి అందువల్ల ప్రభుత్వం ఎంతవరకు చేయవలసి ఉన్నదో, అంత వరకు చేస్తున్నదని చెబుతున్నాను ఈ రెండు జీ. ఓ. ల సంబంధించిన విషయాలు సభ్యులందరికీ అందిస్తాను తరువాత వీటి ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని (నాకు అందగానే) సభ్యులకు తెలియ జేయటానికి నాకు ఏ విధమైన అభ్యంతరం లేదు ఈ విషయములో మామూలుగా ప్రభుత్వం తీసుకొనే చర్య కంటె ఇంకా ఒక అడుగు ముందుకు వేసి చర్యలు తీసుకొంటున్నామని భావిస్తు న్నాము మేము ఆ విధంగా తీసుకొన్న చర్యలు అందరకు నచ్చినవనే మేము భావిస్తున్నాము

నరసింహారావుగారు 3, 4 క్లాజుల గురించి చెప్పారు 3వ క్లాజు కాంపౌండ్ వడ్డీకి సంబంధించి దీని వారికి స్ట్రయిట్‌గానే జవాబు చెప్పేస్తున్నాను కాంపౌండ్ వడ్డీ వసూలు చేయబడదు (హర్షధ్వానాలు) ఇక దానిని గురించి చర్చ అవసరం లేదు ఇక 4వ క్లాజు గురించి వున్నది మేము ఆరు సంవత్సరాలలో వసూలు చేయాలని అన్నాము వారు పది సంవత్సరాలని అన్నారు పది సంవత్సరాలని పెడితే, ఈ ప్రభుత్వము నడవాలి కదా? మేము ఢిల్లీ వెళ్ళి "మాకు 30 కోట్లు కాదు, 40 కోట్ల రూపాయలు ఎలోకేషన్ మీరు ఇవ్వాలి" అని అంటే "మీ పరిస్థితి బాగా లేదు" అని వారు అంటున్నారు ఇప్పుడు పరిస్థితి కొంత బాగు పడింది అనుకోండి దానిని గురించి నా మిత్రులు గోపాలరెడ్డిగారు సభ్యులకు రెండు రోజులలో చెబుతారు మన ప్రభుత్వము 60 లక్షల రూపాయలు రిజర్వ్‌బ్యాంకు దగ్గర నిలవ పెట్టాలి నిల్వలేదు సరికదా, 15 కోట్ల రూపాయలు వారి దగ్గర నుండి మనం ఓవర్‌డ్రాఫ్ట్ చేసుకుంటు న్నాము వారు అక్కడ గడబిడ చేస్తున్నారు గడబిడ చేయటమే కాదు "మీకు బకాయీలు లెక్క చూసుకుంటే ఆంధ్రలో తెలంగాణాలో కలిపి 15 కోట్లు కనుపిస్తున్నది, మా దగ్గర నుండి ఇంకా ఓవర్‌డ్రాఫ్టు పుచ్చుకొంటున్నావు, అంటే అర్థం ఏమిటి?" అని వారు మనలను అడుగు తున్నారు "నీ బకాయీలు నీవు వసూలు చేసే యత్నం చేయకుండా అనవసరంగా గలభా చేస్తు న్నారు" అని వారుఅంటున్నారు వసూలు కావటానికి వీలులేని బకాయిలను, అన్యాయంగా వసూలు చేయటానికి వీలు లేదు అనుకొన్న బకాయీలను కలిపి మొత్తంగా మనం అంకెలు చూపించ టంవల్ల న్యాయం వుండదు మనం ఆరు సంవత్సరముల వరకు ఇచ్చామంటే, యీ పంచవర్ష ప్రణాళిక కూడ దాటేవరకు ఇచ్చామన్నమాట కాబట్టి బకాయిలు వసూలు చేసుకోటానికి 10 సంవత్సరాలు అన్నది చాలా ఎక్కువ పీరియడ్ అవుతుంది

మొదట అప్పు పుచ్చుకున్నవారెవరో నిర్ణయం చేయమన్నాము వ్రేలుముద్రలు అవునో కాదో తేల్చటములో కొంత బకాయి పోతుంది ఇందాక నేను చెప్పిన పద్ధతులవల్ల చాలా

బకాయిలు తగ్గుతాయి ఈనాడు ప్రభుత్వమునకు ఉన్న ఆర్థిక పరిస్థితులను బట్టి ఆరు సంవత్సరాలివ్వటం కూడా చాలా కష్టమైన విషయం వారు 10 ఇయర్స్ × 20 ఇన్‌స్టాల్‌మెంటు అన్నారు అది కన్వీనియంట్ అయితే 6 ఇయర్సు × 12 ఇన్‌స్టాల్‌మెంట్స్ చేయటానికి ప్రభుత్వానికి అభ్యంతరం వుండదు ఆవిధంగా చూస్తే, ఇంకా త్వరగా వసూలు అవుతుంది ఇన్‌స్టాల్‌మెంట్సు డబుల్ చేయాలన్నా నాకు అభ్యంతరం లేదు దానిని గురించి ఆలోచించవచ్చును కాని ఇప్పుడు ఉన్న ఆర్థిక వ్యవస్థలో ఆరు సంవత్సరాలను పది సంవత్సరాలు చేయటానికి ఆస్కారము లేదు ఆరు సంవత్సరాలు అని అంటే, గుజస్తా అయిన సంవత్సరాలు కూడ కలిపి లెక్క వేసుకోవాలిగాని ఇవాళనుండి కాదు ఇవికాక, ఎక్కడైనా పర్టీక్యులర్ ఇండివిడ్యువల్స్ కేసెస్ ఉంటే, వాటిని గురించి ఇండివిడ్యువల్‌గా కన్‌సిడర్ చేయవచ్చును అంతేగాని, భూస్వాములకు, ఉన్న వారికి, లేనివారికి అందరికి జనరల్‌గా అప్లయి చేసినందువల్ల ప్రభుత్వాన్ని కష్టపెట్టటంతప్ప వేరు కాదు అప్పు తీసుకొన్న తర్వాత దానిని తీర్చవలసిన బాధ్యత కూడ ఉన్నది ప్రయివేటు మనీలెండర్సు విషయం వేరు వారు ఒకరికి వంద రూపాయలు అప్పుఇస్తే, అతడు ఎప్పుడు అప్పు తీరుస్తాడా అని చూడరు ఎప్పుడు 3 సంవత్సరాలు లవుతుందా ఎప్పుడు అతని నాలుగు సెంట్లభూమి కొట్టేద్దామా అనే భావంతో ఉంటారు అలా కాకుండా అప్పుపుచ్చుకున్నవాడు తిరిగి తీర్చేయాలి ఎక్సైజు అప్పు మొత్తం 5 కోట్లు ఉంటే, నూటికి 95 వంతులు వసూలు అయినది

మేము ఇంకో విషయంకూడా చేశాము ఇవాళ గుజస్తా చేసేసి, మార్చి 31వ తారీఖు నాటికి ఫలానావారు వంద రూపాయలు బాకీ వున్నారు అనే విషయాన్ని మళ్ళీ వారి దగ్గర నుండి ఎక్నాలెడ్జిమెంట్ వ్రాయించుకొని, దానిని అనుకొన్న ప్రకారం అప్లయిచేసి, ముందు ముందు తగవులు రాకుండా చేస్తున్నాము మొత్తం బకాయిలు చెల్లించినవారి లిస్టు ప్రచురిస్తాము మొత్తం ఎంత వసూలు కావలసివున్నదో, ఆ వివరాలన్నీసభ్యుల ముందు పెడతాను ప్రభుత్వం ఈ విషయములో వెళ్ళగలిగినంతవరకు వెళ్ళింది కాబట్టి, ఈనాటి ప్రభుత్వము యొక్క ఆర్థిక వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని సభ్యులు పది సంవత్సరాలు పెట్టమని వత్తిడి చేయరని తలుస్తాను అసలు ఈ తీర్మానముయొక్క ఉద్దేశాన్ని ప్రభుత్వం అంగీకరించింది గనుక ఈ తీర్మానాన్ని సభ్యులు ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను

శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోల్) —పాయింట్ఆఫ్ఆర్డర్ సర్, ఇంతకుముందు ముధోల్ తాలూకాలోని విషయాలు గురించి దరఖాస్తులు పెట్టుకొన్నాము ఈ తక్కావి బకాయిలు పటేల్ పట్వారీలు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —ఇది ప్రశ్నల టైమ్‌కాదు సభ్యులు ఉపన్యాస రూపంలో యీ విషయాల గురించి చెప్పవచ్చును సభ్యులు చెప్పే విషయాలు మంత్రులు నోట్ చేసుకొని తర్వాత సమాధానం చెబుతారు

శ్రీ గోపిడి గంగారెడ్డి —ముధోలు తాలూకాలో ఇంతకు పూర్వం గ్రామాధికార్లయిన పటేల్ పట్వారీలు రైతులవద్ద బకాయిలు వసూలుచేసి గవర్నమెంటు ఖజానాలో చెల్లించలేదు వారు ఆ డబ్బు అంతా కాజేసినట్లు తెలుస్తున్నది కొంతమంది రైతులకు ప్రభుత్వము యీ

అప్పులు మాఫీచేశారు అప్పుడెప్పుడు బకాయిలు చెల్లించిన రైతులకు కూడ మాఫీదొరికిందో లేదో అనుమానముగా ఉన్నది బకాయి చెల్లించిన రైతులవద్ద రసీదులు ఉన్నవి ఈ సొమ్ము వసూలు చేసినప్పటికి అయిదారు సంవత్సరములు అయినప్పటికినీ, ఆ పటేల్ పట్వారీలు ఖజానాలో చెల్లించలేదు ప్రభుత్వానికి యీ విషయము తెలియజేసినను ఇంతవరకు ఆ పటేల్ పట్వారీల మీద చర్యతీసుకోలేదు వాళ్లు యింకను అదేపదవులలో ఉన్నారు డిప్యూటీ కలెక్టరు, తహశీల్‌దార్లవద్ద యీ విషయము రుజువు అయినను, ఆ గ్రామాధికార్లమీద చర్యతీసుకోలేదు కాబట్టి యిప్పటికైనా ఖజానాలో చెల్లించని గ్రామాధికార్లమీద ప్రభుత్వం వెంటనే దర్యాప్తు జరిపి తగు చర్యతీసుకుంటారని నమ్ముతున్నాను

శ్రీ బసవ మానయ్య (అందోలు) —తెలంగాణాలోని రైతులు యివ్వవలసిన తక్కావి లోన్సు బకాయిలను గురించి నేను తీర్మానమును ఈ నాడు ప్రవేశపెట్టిన తరువాత (Interruption)

శ్రీ కె యల్ నరసింహారావు —On a Point of Order, Sir, నేను యీ తీర్మానమును ప్రవేశపెట్టిన తరువాత, సభ్యులు మాట్లాడకముందే మంత్రిగారు సమాధానము చెప్పారు వారు సమాధానముచెప్పిన తరువాత రూల్సు ప్రకారము యిక ఈ తీర్మానమును గురించి discussion కు scope ఎక్కడ ఉన్నదో నాకు అర్థముగాలేదు సభ్యులు యికమీదట మాట్లాడటానికి అవకాశములేకుండా పోయిందనుకుంటాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అలా రూల్సులో ఎక్కడనూ లేదు

శ్రీ కె యల్ నరసింహారావు —తీర్మానముమీద మంత్రిగారు reply చెప్పిన తరువాత మాట్లాడే హక్కు తీర్మానము ప్రవేశపెట్టిన వాడిని అయినను ఒక్కనికే ఆ హక్కు ఉన్నది ఇతర సభ్యులకు ఉండదు రూల్సులో చూచినంతమట్టుకు (Interruption)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —Resolution move చేసి permission తీసుకునే సమస్యలేదు తీర్మానము move చేసిన తరవాత, దానిమీద discussion start అయిన తరువాత, తీర్మానము move చేసిన సభ్యుడు దానిని మధ్యలో withdraw చేసుకోవాలని అభిప్రాయము కలిగితే, ఆ విధముగా తెలియజేయవచ్చు సమయము వచ్చినప్పుడు resolution ను withdraw చేసుకోటానికి వీలు ఉంటుంది ఇది ఎసెంబ్లీ రూలు 91 ప్రకారము చేసుకోవచ్చు మీరు యిప్పుడు Resolution move చేశారు దీనిని move చేసిన తరువాత దీనిమీద discussion start అవుతుంది

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు —మంత్రిగారు యీ debate కు reply యిచ్చారు Discussion అంతా అయిపోయిన తరువాత మంత్రిగారు సమాధానము చెప్పడము సాంప్రదాయము అలా కాకుండా సభ్యులు ఈ తీర్మానమునుగురించి చర్చించకముందే మంత్రిగారు జవాబు చెప్పారు ఇప్పుడు సభ్యులను మాట్లాడనిస్తే, మరల మంత్రిగారు సమాధానము చెప్పడము అంటే, ఒక్కొక్కరిని రెండు పర్యాయములు మాట్లాడనిచ్చినట్లవుతుంది

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మంత్రిగారు సమాధానము చెప్పేటప్పుడు Finance Minister గారుకూడ దీనిని గురించి మాట్లాడతారని అన్నారు అందువల్ల మరల మంత్రిగారు మాట్లాడుతారనేది లేదు ఒక వేళ resolution move చేసినవారికి తీర్మానాన్ని withdraw చేసుకోవాలని అభిప్రాయము కలిగితే ఇప్పుడు ఆ అవకాశమును ఉపయోగించుకోవచ్చు

* శ్రీ బసవ మానయ్య :—అధ్యక్షా! ఈ తీర్మానము చాల ముఖ్యమైనది 1942వ సంవత్సరములో హైదరాబాదు ప్రభుత్వము తక్కావి లోన్సుల బకాయిలను వసూలు చేయడము ప్రారంభించారు కాని, తరువాత అది ఆపుచేశారు మరల దానివిషయము పూనుకోలేదు ఆ కారణముచేత తక్కావి బకాయిలు రైతులవద్ద అలాగే నిలచిపోయినవి 1948–49 వ సంవత్సరములో పోలీసు యాక్షనువల్ల రాష్ట్రములో అబ్కారీ వ్యవస్థ అంతా చెడిపోయినది Contractors యొక్క పని అంతా నిలిచిపోయినది తాటిచెట్లకు పెట్టిన లొట్టీలు అన్నీ చెడగొట్టారు చెట్లను కొట్టివేశారు దీనివల్ల అబ్కారీ కంట్రాక్టర్లకు అపార నష్టము కలిగింది తక్కావి అప్పులతోపాటు అబ్కారీ బాకీల విషయము కూడ ప్రభుత్వం ఎంతో సానుభూతితో ఆలోచించవలసి ఉంటుంది తక్కావి అప్పులు విషయములో నూరు రూపాయల లోపు శిస్తు కట్టేవారికి ఈ అప్పులు రద్దుచేస్తూ, అంతకుపైగా శిస్తుచెల్లించే వారివద్దనుంచి వసూలు చేయటానికి ప్రభుత్వము ఉత్తరువులు యిచ్చారు అందుమీదట ప్రభుత్వము యిచ్చిన ఉత్తరువుల ప్రకారము రైతులు బకాయి అప్పులలో నాల్గవవంతు కట్టినప్పటికినీ, ఆ వుత్తరువులకు వ్యతిరేకముగ ప్రభుత్వోద్యోగస్థులు తహశీలుదార్లుపోయి బకాయి వసూళ్లు చేయడమునకు వీలుకానిచోట్ల రైతుల యొక్క ఆస్తులు జప్తుచేయ ప్రారంభించారు ఈ ఆస్తులలోగూడ వారి వ్యవసాయ పరికరములు, నీరు తోడుకునేందుకు ఉపయోగించే ఇంజనులు, ఎడ్లు, యిళ్లు, వాకిళ్లు అన్నీకూడ జప్తుచేసి వేలము వేయడము బాహాటముగ చేశారు ఈ విషయములన్నీ ప్రభుత్వము దృష్టికి తీసుకొనిరాగా, రివిన్యూ మంత్రిగారైన కళా వెంకటరావుగారు టెలిగ్రాముల ద్వారా అలాంటి చర్యలను అన్నీ ఆపుచేయించారు ఇప్పుడు ప్రభుత్వము యీ బకాయి వసూళ్లకు ఆరు సంవత్సరములవరకు అవకాశము యిస్తున్నారు కాని, యీ కాలపరిమితి సరిపోదు ఆరు సంవత్సరములకు బదులు మరొక నాలుగు సంవత్సరములు అనగా మొత్తము పది సంవత్సరముల వరకు టైము యిస్తేగాని ఆ రైతులు బకాయిలు అన్నీ కట్టలేరు ఇప్పుడు యీ తీర్మానాన్ని అంగీకరించినట్లుగా మంత్రిగారు కళా వెంకటరావుగారు సెలవిచ్చారు నాలుగు సంవత్సరములు జాస్తికావాలని కోరిన సందర్భములో మంత్రిగారు మాట్లాడుతు వారు ఒక ఉదాహరణ చెప్పారు ప్రైవేటు వ్యక్తి అప్పయిస్తే, అప్పు పుచ్చుకున్నవాని ఆస్తి ఏ విధముగనైనా కాజేయాలని దురాశ ఉంటుందని అన్నారు కాని అలాంటిది కాకుండా దురాశారహితమైన ప్రజా ప్రభుత్వము యిప్పుడు మనము ఏర్పాటు చేసుకున్నాము గనుకనే, రైతులకు మరొక నాలుగు సంవత్సరముల గడువు కావాలని కోరుతున్నాను

శ్రీ కె వెంకటరావు :—మనది ప్రజా ప్రభుత్వం కనుకనే మార్చి 31 వ తేదీదాకా టైము యిచ్చింది ఆరు సంవత్సరముల గడువు యిచ్చినను రైతులు బకాయిలు కట్టకపోతే, ఎంతకాలము ప్రభుత్వము ఊరకుండగలదు? ప్రభుత్వము యొక్క ఆర్థిక స్థితికూడ కొంతవరకు గ్రహించ

వుని వుంటుంది రేపు మార్చి 31 వ తేదీకి నాల్గవవంతు యిస్తే, వచ్చే ఏడాదిలో మూడు నాలుగు వంతులు యివ్వవలసి వస్తుంది ప్రజా ప్రభుత్వము ఔదార్య స్వభావము కలది కనుకనే ఇంతవరకు బకాయిలు కఠినముగ వసూలు చేయడము ఆపివేసి సుళువుగ యిచ్చుకోగల పరిస్థితిని చూపించింది

శ్రీ బసవ మానయ్య —ప్రభుత్వము దయతలచి టైము యిస్తున్నది గనుకనే మరొక రెండు, మూడు సంవత్సరములయినా యివ్వమని కోరుతున్నాను పదీ సంవత్సరములు కాకపోయినను కనీసము 8, 9 సంవత్సరములపాటు అయినా గడువు యిప్పిస్తారని ఆశిస్తున్నాను 1948 వ సంవత్సరమునుంచి 1958 వ సంవత్సరమువరకు అంటే, యిప్పటికి పదీ సంవత్సరములనుంచి రైతుల పైపుకేరాక, బకాయిలు అడగక, ఇప్పుడు ఒక్కసారిగ ఈ అప్పులు అంతా హఠాత్తుగా కట్టమని నిర్భంధముచేస్తే, అదీ ఏమీ న్యాయముగలేదు అక్కడ తహశీలుదార్లు పోయి రైతుల ఆస్తులు, వ్యవసాయ పరికరములు, ఇళ్లు, వాకిళ్లు, ఇతర సామానులు ఎద్దులు, వగైరాలు, ఇంకను జీవితావసర వస్తువులు అనికూడ లెక్కచేయక అన్ని రకములు అయిన సామాగ్రి జప్తుచేసి వేలమువేయజూస్తే, ప్రభుత్వము ఏదో రైతులఎడ దాక్షిణ్యముచూపి ప్రస్తుతము నాల్గవవంతు అయినా కట్టమని కొంతవరకు సౌకర్యము కలుగచేసింది ప్రభుత్వమునకు ఉన్న ఆర్థిక యిబ్బందులు తెలియజేస్తూ ఆరు సంవత్సరముల కాలములోనే ఈ బకాయిలు అనీ వసూలు కావలసిందేనని అంటున్నారు ప్రభుత్వము యొక్క సెంట్రల్ బ్యాంకులో 60 లక్షలు Overdraft ను తీర్చవలసి ఉన్నదని మంత్రిగారు చెబుతున్నారు ఇది నిజమేకావచ్చు ఇలాంటి కష్టము ప్రభుత్వమునకు ఎప్పుడు ఉండనే ఉన్నది దీనిని కాదనడములేదు కాబట్టి ప్రభుత్వము ఆరు సంవత్సరముల గడువు యివ్వదలచుకున్నప్పుడు మరొక రెండు సంవత్సరములైనా పొడిగించినట్లయితే, దైవకృపవల్ల పంటలు బాగా పండించి బకాయిలు కట్టగలరు ఇంతవరకు పంటలు సరిగా లేకపోవడము వల్లనే, రైతులు ఈ బకాయిల కట్టలేక పోయినారు ఈ విషయము అందరికీ తెలిసినదే పదీ సంవత్సరములుగా ఊరుకొని ఈ రోజున ఒక్కసారిగా హఠాత్తుగా అప్పులు కట్టమని అంటే, రైతులు ఏలాంటి ఇబ్బందులు పడవలసివస్తుందో ఆలోచించండి ఏ ప్రైవేటు వ్యక్తి అయినను అప్పు యిస్తే, అతని అప్పు రాకపోతే, ఆయన కోర్టుకు వెళ్ళి డిక్రీ సంపాదించినను, ఆ డిక్రీ అమలు జరిపేటప్పుడుకూడ అప్పు తీర్చవలసిన వ్యక్తికియున్న ఆదాయమునుంచి, అతనికి ఉన్న ఖర్చుకు తగినంత విడిచి, వ్యవసాయపరికరముల జోలికిపోకుండా అప్పును 10 సంవత్సరములలోనో, 20 సంవత్సరములలోనో వసూలు అయ్యేటట్లు చేసేఏర్పాటులు చట్టరీత్యాగానే ఉన్నవి ఇలాంటి సౌకర్యము ప్రభుత్వానికి తెలియకపోలేదు ప్రభుత్వానికి డబ్బు అవసరమని యిలాంటి కఠినపు చర్యల ద్వారా డబ్బు వసూలు చేయుమని ఉత్తరువులయిస్తే, యీ జప్తులు, వేలములు, వగైరాలు యిప్పటికి పది రోజులు గాజరిగినవి ఈ విషయము ఆపుజేయమని మంత్రిగారి దృష్టికి తీసుకొనిరాగా, వారు కొంత దయదలచి ఆపుజేశారు పోలీసు యాక్షనువల్ల ఆబ్కారీ కంట్రాక్టర్లు ఎంతోనష్టపడి యున్నారు పంటలు సరిగా పండక రైతులు నష్టపడియున్నారు కాబట్టి రైతుల కష్టములు, ఆబ్కారీ

కంపార్టిమెంట్ల పడిన నష్టనము, దేశములో ఉన్న కష్టపరిస్థితులు అన్నీ దృష్టిలో పెట్టుకొని రక్షాని - ప్రతి విషయంలో మంత్రిగారు ఎటువంటి సానుభూతిచూపిస్తున్నారో, అదేవిధంగా అబ్కారీ కాయిదా విషయంలో గూడ కొంత సానుభూతి చూపవలసిందిగా మంత్రిగారిని కోరుతూ విరమిస్తున్నాను

श्री माधवराव (जुकल) Sri Madhav Rao (Jukkal) मोहतरम सदर साहब। अभी श्री के अे नरसिम्हाराव ने तेलगाना की तकावी के बकाया के सिलसिले मे जो रेजोल्युशन पेश किया है म समझता हू कि अुसके मुताल्लेक आनरेबल मिनिस्टर श्री कला व्यकटराव ने बहुत ही तशफ्फी बख्श जवाब दिया है। अिस बकाया के सिलसिले मे तकरीबन जिले के सारे अेम अेल अेज ने आनरेबल मिनिस्टर साहब से जब कि वह निजामाबाद के दौरे पर आये थे काफी वक्त तक बहस की। आनरेबल मिनिस्टर साहब ने भी अिस सिलसिले मे नोटिस जारी किये और बहुत सजीदगी से गौर फरमाया। चुनाचे अिस दौर के बाद यहा आकर अुन्होने अिस ममले को केबिनेट मे रखा ओर अिपका तसफिया भी फरमाया। और अब भी अुन्हो ने फरमाया कि सौ रुपये के अन्दर वाले काश्तकार या अैसे पट्टेदार जिन्हो ने ५२ अी के कब्ल तकावी हासिल की है अुनको पूरी तरह माफी ददी गयी है अिसके अलावा जो दरमियानी हैसियत वाले काश्तकार है या बडे काश्तकार है और जिन्हा ने तकावी अुठाअी है अुनके लिये भी छ सालाना अकसात मे अदा करने का हुकुम फरमाया है। मै समझता हू कि जो अहकाम जारी फरमाये है वह वाजिबियत पर मबनी है। हमे भी काश्तकारो को यह तरगीब दिलाना चाहिये कि जिस तरह से यह सरकारी रुकूमात तकावी पर हासिल करते है वह अुसी जिम्मेदारी के साथ अुनको अदा भी करे। हम देखते है कि बकाया जात तकरीबन पदरह माल बारह साल पहले के ह। अिसके बाद छ साल और दिये जाते है। अिस तरह से १८या २० साल की मुद्दत मिलती है। अभी सूरत मे मै कहूगा कि आनरेबल मिनिस्टर साहब ने जो फरमाया है वह वाजिबी है। रिआया मे अैसी बात न पदा की जाये कि वह अपनी जिम्मेदारी को महसूस न करे। और सरकारी रुकूमात को वह जिस तरह से चाहे अिस्तेमाल करले। लेहाजा म अिस बिल से मुखतसर तौर पर अेखतेलाफ करूगा। और श्रीमान के अे नरसिम्हा राव से कहूगा कि वह अपनी तहरीक का वापस लेले। और साथ ही आनरेबल मिनिस्टर साहब से भी अर्ज करूगा कि जो बकायाजात दफातिरे देही से या मुकद्दमाने देही ने दाखिल नही किये है या अगर कुछ लोग असल मे तकावी नही अुठाये है और अुनपर बकाया चला आ रहा है तो अैसी सूरतो मे तहकीकात करके जो निर्दोष है अुनको अिस बार से सुबुकदोश किया जाये और जिनके जिम्मे हकीकी बकाये है अुनसे हासिल कर लिये जाये

अिसके बाद मै अपने ख्यालात को खतम करता हू।

శ్రీ కె వెంకటరావు — అధ్యక్షా, శ్రీ గోపిడి గంగారెడ్డిగారు పట్వారీలు చేసే mis-appropriation గురించి చెప్పినారు వసూలుచేసిన డబ్బును దుర్వినియోగం చేసే పట్వారీలమీద, వటేళ్ల మీద ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని వారికి నేను మాట ఇస్తున్నాను శ్రీ బసవ మానయ్యగారు attachment గురించి కొంత

చెప్పారు Attachment [illegible] ప్రభుత్వ [illegible] మనవి చేస్తున్నాను ఒక G O issue [illegible] Civil Procedure Code లో attachment [illegible] సుమారు 36 వస్తువులున్నాయి ఇటువంటి [illegible] సామానులు attachment [illegible] వాటి నన్నింటిని attachment నుంచి [illegible] Civil Procedure Code లో వున్న list ప్రకారం [illegible] attachment చేయవద్దు అని కూడా ఇంకొక ఉత్తరువు జారీ చేశాం ఈ విషయం [illegible] గవర్నమెంటు ఆఫీసరు ఎవరైనా యింకా [illegible] పని చేస్తే [illegible] చర్యలు తీసుకుంటాము వస్తువులు తిరిగి యిప్పించే [illegible] సభవారికి మనవి చేస్తున్నాను

శ్రీ మాధవరావుగారికి నేను కృతజ్ఞుడను నా [illegible] వారుకూడా మాతో వచ్చినారు, కొన్ని విషయాలను [illegible] తిరిగి అను భవాలనుబట్టి యిప్పుడు [illegible] చర్యలు తీసుకోడానికి [illegible] 6 ఏండ్లా, 10 ఏండ్లా అనేదే ప్రధానమైన విషయం Compound interest [illegible] మనవి చేశాను

మన అసెంబ్లీ జీవితంకూడా 1961 [illegible] 6 సంవత్సరాల అధికారాన్నికూడా చేతిలోనికి [illegible] ఇంకా ఏవైనా కష్టాలుంటే ఆలోచించవలసియున్నది ఇప్పుడు [illegible] తో మనం చాలా ముందుకు వెళ్లడమే తటస్థించింది కనుక ప్రభుత్వ కష్టాన్ని [illegible] చర్యను ఆమోదించి యింకా ఏమైనా [illegible] మనవి చేస్తున్నాను కాబట్టి ఈ తీర్మానాన్ని [illegible] కోరుచున్నాను

శ్రీ కె యస్ నరసింహారావు —అధ్యక్షా! మంత్రిగారి సమాధానమునుబట్టి యిదివరకు చెల్లుకట్టిన దానిని 6 సంవత్సరాల వరకూ వాయిదాయిచ్చి దీంట్లో లెక్కచూచుకోవలసినదిగా కోరబడిన దానిని వారు అంగీకరిస్తారని ఆశిస్తూ యీ తీర్మానాన్ని withdraw చేసుకొంటున్నాను

The motion was, by leave of the House, withdrawn

## Resolution Re Inclusion of Parlakimidi taluk in Andhra Pradesh State

*Sri L Lakshamana Das* (*Pathapatnam–General*) Sir, I beg to move

"This Assembly recommends to the Government immediately to carry on negotiations with the Government of

Orissa and the Government of India and to take all other necessary steps for re inclusion of the Parlakimidi taluk which is now in Orissa State, into the Andhra Pradesh State as early as possible, as that Taluk is predominently a Telugu area from every point of view and is adjacent to the Andhra Pradesh State "

*Mr Deputy Speaker* Motion moved

శ్రీ యస్ లక్ష్మణదాస్ —అధ్యక్షా! ఇంతకుముందు అనేక పర్యాయములు యీ పర్లాకిమిడి తాలూకా విషయంలో చర్చలు జరిగాయి ఆ తాలూకాను గురించి నేను ఒక్క విషయం సభ్యులందరి దృష్టికి తెస్తున్నాను పర్లాకిమిడి తాలూకా ఎక్కువగా ఆంధ్ర భాగంలోనే ఉన్నది అటు ఒరిస్సా ప్రభుత్వం దానిని పరిపాలించడం కష్టమైన విషయం పర్లాకిమిడినుంచి ఒరిస్సా భాగంలోనికి వెళ్ళాలంటే కనీసం 60 మైళ్ళు దూరం ఆంధ్ర ప్రదేశ్‌నుంచి ప్రయాణం చేయవలసిన అవసరం ఉన్నది అంతేకాకుండా, పరిపాలనా విషయంలో చూచినా, పర్లాకిమిడి, పాతపట్నం తాలూకాలు రెండూ పూర్వం ఒక తెలుగు జమీందారీలో ఉండేవి ఇరిగేషన్ సౌకర్యాల విషయంలో చూచినా నీటి వాగులన్నీ ఒరిస్సా భాగంలో వుండడం, ఆయకట్టు భూములన్నీ ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండడంవల్ల ఎప్పటికప్పుడు నీటి తగాదాలు వస్తున్నాయి ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న భాగం అనేకసార్లు నీటి సౌకర్యాలను పొందకుండా పోతున్నది జనాభా విషయంలో చూచినా, నూటికి 65, 70 మంది తెలుగు ప్రజలే ఉంటున్నారు అక్కడి గ్రామాలు నూటికి 80 గ్రామాలు తెలుగు గ్రామాలే ఒకప్పుడు బ్రిటిషు సామ్రాజ్యవాదుల కాలంలో పర్లాకిమిడి మహారాజును తృప్తిపరచడానికిగాను ఆ ప్రాంతాన్ని ఒరిస్సాలో కలిపిన విషయం అందరికి తెలిసినదే

ఈ విషయంలో అక్కడవున్న కష్టాలు యింతకుముందు కమీషను ఎదుట కూడా తెలియజేశాము అక్కడవున్న కష్టాలు ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాలకు తెలుసును మనకు ఉత్తర సరిహద్దు, వారికి దక్షిణ సరిహద్దు అయిన ప్రాంతపు ఎల్లలు సరిదిద్దడానికి శ్రీ పటాస్కరువంటి పెద్ద మనుష్యుని నియమించి వారి నివేదిక ననుసరించాలని యీ మధ్యనే ఒరిస్సా శాసన సభలో ఒక తీర్మానం రాగా ఒరిస్సా ప్రభుత్వం వారు అందుకు ఎలాంటి అభ్యంతరము లేదన్నారు నేడు భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత కేవలం భాషే కాకుండా పరిపాలనా దృష్టితో కూడా వ్యవహారం సాగించుకోవాలని మదరాసు విషయంలో మనకు నష్టం వచ్చినా మదరాసు వారికి నష్టం వచ్చినా ఒక పెద్దమనిషి ద్వారా వ్యవహారం సాగించారు శాశ్వతమైన పరిష్కారం జరగడం ఉభయ రాష్ట్రాలకు శ్రేయస్కరమైనది అందుకు ఉభయ ప్రభుత్వాలకు అభినందనలు తెలియజేయవలసివున్నది అదేవిధంగా ఉత్తర సరిహద్దులో పర్లాకిమిడి ఒక భాగం దాని పరిష్కారం కోసం ఒక పెద్దమనిషిని నియమించడానికి ఆంధ్ర ప్రభుత్వం ఎటువంటి అభ్యంతరం చెప్పదు ఒరిస్సా ప్రభుత్వంవారు కూడా ఎటువంటి అభ్యంతరం చెప్పరని అక్కడ శాసన సభలో ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు ఇది చాలా ముఖ్యమైన సమస్య పాత పట్నం తాలూకాలో ఒక భాగంనుంచి మరొక భాగానికి పోవాలంటే పర్లాకిమిడి మీదుగా వెళ్ళవలసిన అవసరంవుంది ఆహార ధాన్యాల విషయంలో ఆంధ్ర ప్రభుత్వం మాదిరిగాకాక అక్కడి ఒరిస్సా ప్రభుత్వం కఠిన

పైన నిబంధనలు ఏర్పాటుచేసి ఒరిస్సా ధాన్యం ఆంధ్రకు రాకుండా చేయాలని కట్టుదిట్టాలు చేసేటప్పుడు తెలుగు ప్రాంతంవారు అనేక యిబ్బందులను అనుభవిస్తున్నారు ఒరిస్సా రాష్ట్రంతో పర్లాకిమిడి వుండడం పరిపాలన దృష్ట్యా ఒరిస్సా ప్రభుత్వానికి ఉపయోగకరంగా కనిపించడంలేదు ఎందుకంటే—60 మైళ్ల దూరమునుండి పర్లాకిమిడిలో పరిపాలన చేయాలి పర్లాకిమిడిలో యేమి జరిగినా, అక్కడనుంచి ఎక్కడికి వెళ్లాలన్నా రైలుమీదనైనా రోడ్డుమీదనైనా ఆంధ్ర ప్రదేశ్‌లో 60 మైళ్ళవరకూ ప్రయాణంచేయాలి అందుచేత మన ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వం తోనూ ఢిల్లీ ప్రభుత్వంతోనూ సంప్రదించి ఢిల్లీ ప్రభుత్వం శ్రీ పటాస్కర్ వంటి పెద్ద మనుష్యులనువేస్తే, వారి తీర్పులు ఉభయ ప్రభుత్వాలు అంగీకరిస్తే యీ సమస్య పరిష్కారమై ఉభయ ప్రభుత్వాలు కలిసిమెలిసి ఉండడానికి వీలుంటుంది పరిపాలన సౌకర్యంకూడా వుంటుంది ఇప్పటి పరిస్థితులలో అక్కడి బస్సు ప్రయాణీకులకు చాలా యిబ్బందులున్నాయి ఆంధ్రనుంచి ఒరిస్సాకు వెళ్లాలంటే—ఒక మైలు దూరంలోవున్న పర్లాకిమిడి పోవాలంటే—బస్సులలో రెండు పన్నులు కట్టుకోలేక యీ ప్రాంతంవారు ఆ ప్రాంతంలోనే వుండిపోతున్నారు దానికంటె ప్రధానమైన విషయం మరొకటివున్నది వ్యవసాయాభివృద్ధికవసరమైన యిరిగేషను సౌకర్యాలు పాతపట్నం తాలూకాకు కావలసిన వాగులు ఒరిస్సా ప్రాంతంలో వున్నవి పూర్వం పాతపట్నం తాలూకా, పర్లాకిమిడి తాలూకా ఒకే జమీందారు క్రింద ఉండడంవల్ల పెద్దపెద్ద సాగరాలు మొదలు చిన్నచిన్న ప్రాజెక్టులవరకు జమీందారుగారు కట్టించారు కాని పాతపట్నం తెలుగు ప్రాంతంలోవుంది, పర్లాకిమిడి ఒరిస్సా ప్రాంతంలోవుంది ప్రాజెక్టులు, చెరువులు ఒరిస్సాలోవున్నా వాటి క్రింద సాగుబడి కావలసిన భూములు ఆంధ్రప్రాంతంలో వున్నాయి అందువల్ల నీటి సౌకర్యంగురించి ఎప్పటికప్పుడు తగాదాలు వస్తున్నాయి ఈ మధ్యనే అక్కడ నీరు విడిచిపెట్టడంలేదని స్థానికాధికారులు ఒరిస్సా ప్రభుత్వానికి తెలియజేస్తే "మేము ఆ ప్రాజెక్టును కాపాడుతున్నాం, పోషిస్తున్నాం గనుక నీరు తీసుకుపోవడానికి మీకు హక్కు లేదు" అనేధోరణిలో ప్రత్యుత్తరం యిచ్చారు మన ప్రభుత్వం రు 0–3–0 సెస్సువేసినప్పుడు 3, 4 గ్రామాల రైతులు "మేము ఆ 0–3–0 సెస్సు యివ్వడానికి సిద్ధంగావున్నాం మాకేమీ అభ్యంతరంలేదు కాని మాకు నీటి సౌకర్యాలు కలుగజేయండి" అని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు వసంతవాడ, కుసుమాడ అనే గ్రామాలు కూడా "మా నీటి వనరులు ఒరిస్సాలోనుంచి వస్తున్నాయి ఆ నీరు మాకు కాలువలద్వారా వచ్చేటట్లుగాచేస్తే 0–3–0 సెస్సు కట్టడానికి సిద్ధంగా వున్నాము లేనిచో కట్టలేము" అని మన ప్రభుత్వానికి తెలియజేశారు పర్లాకిమిడి తాలూకాలో కొన్నిగ్రామాలలో ఒక వీధి ఒరిస్సా రాష్ట్రంలోనూ మరొక వీధి ఆంధ్ర రాష్ట్రంలోనూ వున్నాయి పోనీ జనాభా ప్రకారం ఒరియాలు ఎక్కువగావున్నారా అంటే పర్లాకిమిడి తాలూకాలో జరిగిన పంచాయతీ ఎన్నికలలోనూ ఆంధ్రుడే అధ్యక్షుడుగా వస్తున్నాడు అక్కడ జరిగిన ఎన్నికలలో ఆంధ్రులే ఎన్నికలలో వస్తున్నారు ఢిల్లీ ప్రభుత్వందగ్గరున్న 1930 వ సంవత్సరపు జనాభా లెక్కలనుబట్టి చూస్తే పర్లాకిమిడి తాలూకాలో 65%, 70%, 75% వరకూ ఆంధ్రజనసంఖ్య వున్నది ఒరిస్సా గ్రామాలు హెచ్చుగావున్నాయా అంటే అవి పర్లాకిమిడితోటి కలిసియున్నాయి జిల్లా **headquarters** అయిన బరంపురం పర్లాకిమిడికి 60 మైళ్ల దూరంలో వుంది ఆ దూరం అంతా ఆంధ్ర ప్రాంతంలో ప్రయాణం చేయవలసివుంది, అటువంటి భాగాన్ని

ఆనాడు బ్రిటిషు సామ్రాజ్యవాదులు కేవలం ఒక మహారాజును సంతృప్తి పరచడానికి ఏర్పాటు చేశారు Map లో పర్లాకిమిడి ఉనికి చూస్తె అది ఆంధ్ర దేశంలోని ఒక island మాదిరిగా వున్నది పరిపాలనా సౌకర్యం దృష్ట్యా, రాకపోకల సౌకర్యం దృష్ట్యా అది ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండడమే శ్రేయస్కరం అది తెలుగు ప్రాంతమని నిరూపించడానికి ప్రత్యేకంగా ఎక్కడనుంచో లెక్కలు సేకరించ నవసరంలేదు 1931 వ సంవత్సరపు జనాభా లెక్కలు చాలును వాటి ప్రకారం ఎన్నో ఆంధ్ర గ్రామాలు రాష్ట్రీ కాంగ్రెసు నిర్ణయం ప్రకారం మన సంజీవయ్య మంత్రిగారు ఆ ప్రాంతం అంతటినీ పర్యటన చేశారు ఆ పర్యటనలో ఏఏ గ్రామంలో ఎంత తెలుగు జనాభావున్నదో, ఎక్కడెక్కడ ఒరియా జనాభా ఎంతవున్నదో లెక్కలు సేకరించి కేంద్ర ప్రభుత్వానికి తమ నివేదిక సమర్పించారు ఇట్టి స్వల్ప సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోవడంవల్ల ఉభయ ప్రభుత్వాలు సక్రమంగా వ్యవహరించడానికి అప్పుడప్పుడు ఆటంకాలు కలుగుతూనే వున్నాయి ఈ సందర్భంలో 1953 లో అక్కడ జరిగిన ఒక ఆందోళనలో అక్కడ తెలుగు ప్రజలు బాధపడవలసి వచ్చింది అక్కడవున్న తెలుగు వారిని జైలులో పెట్టడం, యింక యేదోయేదో చేయడ వల్ల మన ఆంధ్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది మన సైనికులతో మన పోలీసులను ఒరిస్సాచుట్టూ నిలుచోపెట్టవలసిన పరిస్థితికూడా ఆంధ్ర ప్రభుత్వానికి ఏర్పడింది అదృష్టవశాత్తు మన ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదించిన తరువాత యదార్థం తెలుసుకుని ఒరిస్సా ప్రభుత్వం అక్కడున్న case లను ఉపసంహరించుకొన్నది అందుకు ఆ ప్రభుత్వానికి అభినందనలు అర్పిస్తున్నాను కాని లక్షా పదివేలు జనాభా మాత్రమే కలగిన ప్రాంతాన్ని రమారమి 70, 80 గ్రామాలున్న స్వల్ప ప్రాంతాన్ని కేవలం పట్టుదలకోసం వారి చేతులో ఉంచుకోవడం శ్రేయస్కరంకాదు ఒరిస్సాకు మనకు సరిహద్దులోఉన్న భాగాల పరిష్కారానికి ఒక పెద్ద మనుష్యుని ఏర్పాటుచేసి వారిచ్చిన తీర్పును అంగీకరించినట్లయితే శాంతియుతంగా, భేదాభిప్రాయాలు లేకుండా యీ సమస్య పరిష్కారం అవుతుంది శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పినట్లు శ్రీ పటాస్కర్‌ని అక్కడ నియమించినా మనకు అంగీకారమే ఎవరిని నియమించినా అక్కడున్న యదార్థాన్ని మభ్యపరచలేరు అందుచేత పటాస్కర్‌ను కాని యింకెవరినైనాకాని నియమించాలి

డాక్టర్ బి గోపాలరెడ్డి —చాగ్లావంటి వారినో

శ్రీ ఎల్ లక్ష్మణదాస్ —చాగ్లాలాంటి వారుంటే బైటకు రావలసినవారు దేశంలో చాలా మంది వున్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —చాగ్లాను మంత్రులపైననే నియమించాలి

శ్రీ ఎల్ లక్ష్మణదాస్ —మంత్రులకేకాదు, సభ్యులుకూడా తప్పులు చేసినపుడు, వారిపై విచారణ చేయటానికి చాగ్లావంటి పెద్దలు వుండటం అవసరం ఈ పరిస్థితులలో పర్లాకిమిడి ఉత్తర సరిహద్దుకు సంబంధించిన భాగమును, యింకా ఏమైనామిగిలినట్టిభాగాలగురించి, విచారించటానికి ఒక పెద్ద మనిషిని ఏర్పాటుచేయాలి శాశ్వతమైన పరిష్కారానికి రావటానికే

మనం భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేసుకొన్నాము. ఒరిస్సా ఒక స్వతంత్ర రాజ్యంగా, ఆంధ్ర ఒక స్వతంత్ర రాజ్యముగా, మద్రాసు ఒక స్వతంత్ర రాజ్యముగా వ్యవహరించే అవకాశములు లేవు. ఆవిధా వ్యవహరించటానికి మనము అంగీకరించము. మనమందరము కూడా ఢిల్లీ ప్రభుత్వము క్రిందనే ఉన్నాము. కేవలం పరిపాలనా దృష్టిలో, భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడాలని అనుకొన్నాము. ఇంకో 20 సంవత్సరాల తరువాత పరిపాలన దృష్ట్యా నాల్గు భాగములుగా భారతదేశం కావచ్చు.

ప్రస్తుతం, జనాభానుబట్టికాని, పరిపాలనా దృష్ట్యాకాని, ప్రజల ఇబ్బందుల దృష్ట్యాకాని పర్లాకిమిడి ఆంధ్ర ప్రదేశ్‌లో కలవవలసిన అవసరముండింది. ఆంధ్ర ప్రభుత్వము, ఒరిస్సా ప్రభుత్వముతోను, ఢిల్లీ ప్రభుత్వముతోను సంప్రదించి పరిష్కారమార్గానికి రావాలి. అలాచేసుకొంటే ఉభయ ప్రభుత్వాలు కలిసిమెలిసి ఉండటానికి అవకాశం ఉంటుంది. ఈ విషయములో ఒరిస్సా ప్రభుత్వం కూడా పట్టుపట్టదని నేను భావిస్తూ సభ్యులందరు ఈ తీర్మానమును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె వెంకటరావు —అధ్యక్షా! గవర్నమెంటువారు ఈ తీర్మానమును అంగీకరిస్తున్నారు, కనుక ఇక సభ్యులు ప్రసంగించటం అనవసరమని భావిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, నేను ప్రసంగిస్తాను, త్వరగానే ముగిస్తాను.

శ్రీ కె వెంకటరావు —సభ్యులు త్వరగా ముగిస్తారా!

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా! వెంకటరావుగారు చెప్పినమాట నిజమే. నేను త్వరగా ముగించలేను. ఎందుచేతనంటే ఆంధ్రుల ఘోష విషాదగాధ అయినది. పర్లాకిమిడి మనకు దక్కకుండా పోయింది.

శ్రీ కె వెంకటరావు —ఆ ఘోష భరించలేకనే వావిలాల గోపాలకృష్ణయ్యగారు వివాహం కూడా చేసుకోలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా! నాకు వివాహం కాకపోయిన, మంత్రిగారికి వివాహం అయినాకూడా ఒకటిగానేవుంది. అందుచేత నాకు కాకుండాఉంటేనే మంచిదని ఆలోచిస్తున్నాను. (నవ్వు)

సరిహద్దుల విషయంలో ఆంధ్రుల చరిత్ర ఒక విషాదగాధగావుంది. ఇండియాకు స్వతంత్రం రాకుండా ఉండాలని ప్రయత్నించిన పర్లాకిమిడి రాజాగారిని తృప్తిపరచటానికి ఆనాడు ఇంగ్లీషువారు అలాచేయటానికి ఒప్పుకొన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాటం సలిపి, పరిపాలనలో మార్పు వచ్చిన తరువాతకూడా ఆ విషయంలో ముద్రవేయటమే జరిగినదికాని ఏమి మార్పు తీసుకురాలేదు. ఒక్క పర్లాకిమిడి విషయమేకాదు. బరంపురం, దానిచుట్టు ప్రక్కలనున్న ప్రాంతములు

బస్తరు, జైపూర్ ఇవ్వన్నీ పోకుండా ఉండాలని మనం అందరము వాదించిన రోజులు ఇప్పుడు జ్ఞాపకం వస్తున్నవి మూడు నెలలు జైలులో గడిపిన కోరాపుట్టి మనకు లేదే అనిపిస్తున్నది దానిలోవున్న 'మచేరియ' భాగ్యం అవతలవారికి పోయింది అనిపించినా ఆ ప్రాంతం పోయినందుకు చాలా బాధగాఉంది ఉత్తర ప్రాంత సరిహద్దు వివాదం వచ్చినపుడు ఏ కమిటీని వేసినా, అవతలవారికి సుముఖంగా చేయటమే మామూలు అయినది కొందరు మిత్రులు పటాస్కర్‌ను పిలుస్తే బాగాఉంటుందని చెప్పారు దయచేసి పటాస్కర్‌ను పిలువవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను వారు ఇదివరకు చేసిన నిర్ణయము మనకు అనుకూలముగాలేదు మూడు రాష్ట్రాల మధ్య వివాదం వస్తే, ఆ వివాదములో మూడోరాష్ట్రానికి స్థానం లేకపోతే రెండు రాష్ట్రాలమధ్య తగాదా తీర్చక వీటికి సంబంధం లేదని ఉన్నది ఉన్నట్లు ఉంచమని చెప్పటం అన్యాయముగా ఉంది

శ్రీ కె వెంకటరావు —అధ్యక్షా! ఇప్పుడు ఇక్కడ పటాస్కర్ విషయం అనవసరమని అనుకొంటున్నాను ఇవి చెప్పటంవల్ల మనం చేయబోయే పనికి ఏ విధంగానైనా ఉపయోగిస్తుందా లేదా అని ఆలోచించుకోవాలి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —పర్లాకిమిడి తాలూకా అంతా మనకు రావాలి అని మనం కోరుతున్నాము దానికి ఆనుకొనివున్న గుణపూరు గురించి కూడా చాల చర్చ జరిగింది పర్లాకిమిడివిషయం మనకు చాలా అన్యాయము జరిగింది అచ్చట ఆంధ్రులు అభిమానంతో అన్యాయంగా, కోర్టులతో శిక్షలకు లోనైయ్యారు ఒకసారి ఈ సందర్భములోనే ఆంధ్ర రాష్ట్ర శాసన సభలో ఒక వాయిదా తీర్మానం ద్వారా పర్లాకిమిడిలో జరిగిన అన్యాయాలు ఖండించబడినవి వెంటనే ఆ ప్రాంతమును మాకు కలుపమని ప్రభుత్వం కోరింది మన రాష్ట్రమునకు సంబంధించిన వంశధార సమస్యకూడా మరొకటిఉంది ఈ ప్రాజెక్టును గొట్టావద్ద నిర్మించాలా? సింగం వద్ద నిర్మించాలా లేక పర్లాకిమిడి ప్రాంతములో నిర్మించాలా అని ఆలోచిస్తున్నాము S R C భాషా రాష్ట్రాలను నిర్ణయిస్తూ, ప్రాంతీయ విభజనతోపాటు పరిపాలనా అవకాశము ఉండాలని చెప్పారు ఈనాడు ఆ విధంగా ఆలోచించినా పర్లాకిమిడి మనకే దక్కిఉండేది భాషా విషయంగానూ, పరిపాలనా విషయంగానూ కూడా మనకు చిక్కులు కల్గుతున్నాయి కేంద్ర ప్రభుత్వము వారు ఈ రెండు ప్రభుత్వములను సమన్వయపరచి, ఆంధ్ర ప్రాంతములో పర్లాకిమిడిని చేర్చటానికి ప్రయత్నించాలని కోరుతూ నేను ఈ తీర్మానమును బలపరుస్తున్నాను

నేను ప్రస్తుతం ఉత్తర సరిహద్దు విషయమే ప్రస్తావిస్తున్నాను పర్లాకిమిడికి తూర్పుగా వున్న బరంపురం, పడమరగావున్న గుణుపురం, తెలుగు ప్రాంతముగా నిర్ణయమైన జయపూర్ రాజ్యం, బస్తరు, ఇటు శిరివంచనుండి అటు ఆదిలాబాద్ జిల్లా ఆఖరువరకు ఏక ప్రాంతంగా మనకు రావటానికి వీలు అవుతుంది దానిని కాంక్షతో అడుగుతున్నదికాదు అక్కడ తెలుగు వారే ఎక్కువగా వున్నారు ఫాదర్ ఇర్విన్ "అక్కడ ఉన్నది ముండాభాష అది తెలుగు వ్యాకరణానికి సంబంధించిన భాషకాని ఉత్తర ప్రాంతానికి సంబంధించిన హిందీకి చెందిన భాష కాదు. అది మధ్య ప్రాంతానికి పోవటం న్యాయంకాదు" అని విశదంచేశారు అందువల్ల ఈ విషయాలన్నిటిని సమన్వయపరచి, ఆ ప్రాంతములు మనకు రావలసియున్నవి కనుక మన ప్రభు

త్వము గట్టిగా కృషిచేయాలని కోరుతూ సభ్యులందరు ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదిస్తారని ఆశిస్తూ నేను ఈ తీర్మానమును హృదయపూర్వకముగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —గవర్నమెంటు వారికి ఏ అభిప్రాయం ఉందో మంత్రిగారు చెప్పుతున్నారు చాలామందిగు మెంబర్స్ ప్రసంగించాలని కోరుతున్నారు దీని విషయంలో ఇంకా ఎవ్వరు మాట్లాడతారా? లేదా అని సభ్యులను అడుగుతున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —ఒక్కొక్క పార్టీ తరఫున ఒక్కొక్క మెంబర్ మాట్లాడ నిచ్చి ముగిస్తే బాగుంటుంది

శ్రీ బి శ్రీరామమూర్తి (విజయనగరం) —అధ్యక్షా! దీనిగురించి హెచ్చుగా మాట్లాడ వలసినది ఏమీ లేదు అందరికీ అంగీకారము, ఏకాభిప్రాయము ఉన్న విషయం ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలుగు మాట్లాడే వారందరినీ, ఒకే రాష్ట్రంలో చేర్చాలని, ఇరుగు పొరుగు ప్రాంతాల్లో ఉన్న తెలుగు వారిని, తెలుగు ప్రాంతాలను మనం కోరడం సహజమే! ఇప్పుడు ప్రవేశ పెట్టబడిన తీర్మానంలో పర్లాకిమిడి సంగతి ఒక్కటే ఉంది ఇందులో వున్న విషయాన్ని అంగీకరించడానికి ఏమీ అభ్యంతరం లేదు కాని ఇతర ప్రాంతాలగురించి కూడా, ఒస్తరు సంగతే కానీయండి, గుణుపూర్ కానీయండి ప్రభుత్వం వెంటనే ఒక సంయమైన నిర్ణయానికి రావడము అవసరం ఈ విషయంలో ప్రత్యేక బౌండరీ కమీషన్ కావాలని కోరడంకాని, లేక ఒకరిద్దరు మధ్యవర్తులచేత పరిష్కరింపచేయడం గురించి కాని, ఒత్తిడి చేయవలసిన పరిస్థితి ఉంది మన ప్రభుత్వం ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి చేయాలి ఈ తీర్మానాన్ని మాపార్టీ తరఫున బలపరుస్తున్నాను

శ్రీ పి గోపాలురెడ్డి (తిరుత్తని—జనరల్) —అధ్యక్షా! ఈనాడు మన మిత్రులు శ్రీ లక్ష్మణ దాసుగారు తెచ్చినటువంటి తీర్మానము చాలా ఉత్తమమైనది ప్రభుత్వం కూడా ఈ తీర్మానంపై వెంటనే చర్య తీసుకోవలసిన అవసరం కూడా వుంది అయితే ఈ తీర్మానం ఆచరణ స్వరూపం దాల్చే టప్పటికి, ప్రభుత్వం కొంత అనమానం ప్రదర్శించినట్లయితే, ఇప్పుడు ఉండే బాధల కన్న మరింత బాధ తప్పని సరిగా మన ప్రజలకు కలుగుతుంది అది మాకు దక్షిణ సరిహద్దులో కల్గిన అనుభవము ఆంధ్ర, విశాలాంధ్ర ఏర్పడిన తరువాత ఇతర రాష్ట్రాలలో ఉండిన ఆంధ్రుల విషయం అందరికీ తెలుసు దక్షిణ సరిహద్దున, పశ్చిమపైపున, ఉత్తర పైపున మన ఆంధ్రులు, ఆంధ్ర భాగాలు ఉన్నవని మన ప్రభుత్వానికీ, ప్రజానీకానికీ తెలుసు మొన్న మొన్న దక్షిణ సరిహద్దు పరిష్కారం అయ్యే సందర్భములో కలిగినటువంటి వాగ్వివాదాలు, నిరాకరణలు, అన్నీ మన దృష్టిలో ఉంచుకోవలసి ఉంది దక్షిణ సరిహద్దులో జరిగినటువంటి అన్యాయాన్ని సరిదిద్దాలి ప్రతి చోట అట్లే జరిగినట్లయితే ఈ తీర్మానంయొక్క ఫలితము శూన్యమనే చెప్పవలసి వుంటుంది ఇప్పుడు నేను హెచ్చరించేదేమంటే, ఇటీవల ఈ వివాద పరిష్కారానికి గాను తయారు చేయించిన సెన్సెస్ ఉన్నాయి 1951 లో వాళ్ళు చేసిన ఆల్ ఇండియా సెన్సెస్ ఉంది దానికి దీనికి చాలా వ్యత్యాసాలున్నాయి ఇవన్నీ ప్రభుత్వం గమనించాలి 1951 లో వాళ్ళు వ్రాసిన సంఖ్య న్యాయము కాదని, వ్రాసిన వ్యక్తే ఒప్పుకొన్నాడు మన తరఫున అంటే ఆంధ్రప్రదేశ్ తరఫున ఒక ఉద్యోగిని నియమించి ఇటీవల లెక్కలు తయారు చేసేటప్పుడు సూపర్ వైజ్ చేయమని

చెప్పినారు కూడ, ఆ ఆఫీసరు, వాళ్ళు చేసినటువంటి అవకతవకలు, తప్పులు కారణంగా మన ఆంధ్రులు, తిరుత్తని తాలూకాలో, దక్షిణ సరిహద్దున, సుమారు ఒక లక్షమంది అరవ దేశంలో ఉండిపోవలసి వచ్చింది తరువాత నాల్గు సూత్రాలు ఒప్పుకొన్నారు ఆ నాల్గు సూత్రాలలో ఏ ఒక్క సూత్రాన్ని పాటించి పని చేయలేదు శ్రీ పటాస్కరుగారు నేను ఆయనను ఖండించటలేదు ఆయన మేధావులే!

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —పటాస్కరుగారికి ఈ చర్చకు సంబంధం ఏమీ లేదు

శ్రీ పి గోపాలురెడ్డి —పటాస్కరుగారి పొరపాటు గురించి చెప్పటంలేదు ప్రధానమైన లోపాలను గురించి చెప్తున్నాను ఈ లోపాలను గుర్తించి, మరల ఉత్తర సరిహద్దులో గాని పడమర సరిహద్దులో గాని ఇటువంటివి రాకుండా జాగ్రత్తగా వర్తించి నట్లయితే మన ఆంధ్రులు ఆంధ్ర ప్రదేశ్‌లోకి రాగలగుటకు అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను వారు నాలుగు సూత్రాలను పాటించక, మధ్యవర్తిగా, రెండు ప్రభుత్వాల మధ్య ఒక విధమైన సామరస్యము సమన్యాయముగా ఉండే తీర్మానాన్ని వారు ఇవ్వడం, ఆ తీర్మానాన్ని మన రెండు ప్రభుత్వాలు అంగీకరించడం సబబుగా ఉన్నప్పటికి, అందులో ఆంధ్రులకు తీరని అన్యాయం జరిగినది ఇతర ప్రాంతాల విషయంలో ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతాలను, ఆంధ్రప్రదేశ్‌లో చేర్చుటకు బౌండరీ కమీషన్‌ను ఏర్పాటు చేయవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరవలసి ఉంది ఒక్క పర్లాకిమిడినే కాదు, కోలారు మొదలైన వాటి విషయమై కూడ శ్రద్ధ వహించాలి ఈ తీర్మానాన్ని మనమందరం బలపరచడంవల్ల బౌండరీ కమీషన్ ఏర్పాటుకు అవసరం ఏర్పడుతుంది ఈ కమీషన్ వేసే ముందు మన ఆంధ్రులు ఎక్కడెక్కడ ఎంతమంది ఉన్నదీ ఉత్తర భాగంలో కాని, పశ్చిమ భాగంలోకాని ఎక్కడైనా సరే, కమిటీలు వేసి, కమిటీల ద్వారా జనాభా లెక్కల సేకరణ వగైరాలు చేయించాలి Maps వగైరా అన్నిటిని క్రమ పద్ధతిలో వేయిస్తే న్యాయం కలుగుతుందని మనవి చేస్తూ ఈ తీర్మానాన్ని మరొకసారి బలపరుస్తున్నాను

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు —అధ్యక్షా! లక్ష్మణదాసుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను ఇది ఒరిస్సాకు మనకు ఉన్నటువంటి సరిహద్దు సమస్య ఎప్పటికైనా పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది ఈనాడు పర్లాకిమిడి తాలూకాకు సంబంధించినది మాత్రం లక్ష్మణదాసుగారు, ఈ తీర్మానంలో ప్రవేశపెట్టారు దీనితోపాటు, మిగిలిన జిల్లాకు సంబంధించిన యితర గ్రామాల సమస్యనుకూడ మనం పరిష్కారం చేయవలసి యున్నది దీనిలో ప్రధానమైనది గ్రామాల కంటిగ్యుటీని ప్రాతిపదికగా తీసుకొని, దానిమీద మనం పరిష్కారం చేసినట్లయితే మనకు ఒరిస్సా ప్రజానీకానికి ఏ విధమైన తగాదాలులేకుండా సోదరులవలె పరిష్కారం చేసుకొనటానికి అవకాశం ఉంటుంది దానితోపాటు యితర సరిహద్దు సమస్యలను కూడ మనం పరిష్కరించుకోవలసియున్నది ఇప్పుడు దీనిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవాలి అన్నటువంటిది మనముందు ఉన్న సమస్య ఇదివరలో మన ప్రభుత్వం కేంద్రానికి తెలియజేస్తే తెలియజేసి యుండవచ్చు కేంద్రంకూడ వారి అభిప్రాయం తెలియజేసి యుండవచ్చు, కాని కేంద్రం మాత్రం ఇంతవరకు ఈ సమస్య మీద, ఏ విధముగాను కదలిరాలేదు కేంద్రం సర్వసాధారణంగా ఏ విధమైన ఉద్యమము ప్రజాందోళన లేకుండా, ఏ సమస్యను చేపట్టరు ఉదాహరణకు

తీసుకొన్నట్లయితే మనకు తమిళనాడుకు మధ్య ఉన్నటువంటి సమస్యా పరిష్కారానికి తమిళ సోదరులు పెద్ద ఆందోళనచేస్తేనే, పటాస్కర్ నియామకము జరిగింది ఈ ఒరిస్సా విషయంలో వారికి బాధదాయకంగా ఉండడంవల్లనే, వారు పట్టించుకొనే పరిస్థితిలోలేరు మనం మాత్రం ఆ విషయంలో ఎంత శ్రద్ధచూపాలో, అంత ఎక్కువ శ్రద్ధ చూపలేపోతున్నాము మనం అంతా తీర్మానాలను ఇదివరలో చేసినమాట వాస్తవమే! కాని ఈ తీర్మానాలను చేసినంత మాత్రాన కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కారం చేస్తుందనే ఆశమాత్రంలేదు గత చరిత్ర తీసికొంటే శ్రీ పొట్టి శ్రీరాములు చనిపోతేగాని ఆంధ్ర రాష్ట్రం రాలేదు విశాలాంధ్రకు ఎంతో బ్రహ్మాండమైన ఉద్యమము సాగిస్తేనేకాని, విశాలాంధ్రరాలేదు అదే విధముగా తమిళ రాష్ట్రానికి, మనకు ఉన్నటువంటి **Border** సమస్యా పరిష్కారానికికూడ పెద్ద ఆందోళన జరిగింది ఈ సమస్యమీదకూడ తప్పనిసరిగా యావత్తు ప్రజానీకం, ప్రభుత్వంకూడ, ఆందోళన చేస్తేనే గాని, కేంద్ర ప్రభుత్వం దానిని పరిష్కారం చేయడానికి ఒక కమీషన్‌ను నియమిస్తుందనే ఆశలేదు కాని మనరాష్ట్ర ప్రభుత్వం మాత్రం దీనికి సుముఖంగా ఉన్నందుకు సంతోషము మన ఆంధ్రజాతి అందరి యొక్క వాంఛితాన్ని ఈ సమస్యమీద, ప్రభుత్వం ప్రతిబింబిస్తోంది అందుకుగాను, తప్పనిసరిగా, మన ప్రభుత్వం అవసరమైన చర్యలన్నీ తీసుకొంటారని, వారి వారి పార్టీలద్వారాకూడ, ఆంధ్ర మంత్రులు ఆలిండియా కాంగ్రెస్ కమిటీలోకూడ ఆందోళనచేసి, ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి, తప్పనిసరిగా ఈ సరిహద్దు సమస్యను శాశ్వతముగా పరిష్కారం చేస్తారని ఆశిస్తూ లక్ష్మణదాసుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ పి గున్నయ్య (పాతపట్నం—రిజర్వుడు) —అధ్యక్షా! శ్రీ లక్ష్మణదాసుగారు ఈ సభ ముందు పెట్టిన తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగాబలపరుస్తూ, పర్లాకిమిడి, పాతపట్నం ప్రాంత ప్రజల తరఫున తమద్వారా ఆంధ్ర ప్రభుత్వానికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు సమర్పిస్తున్నాను రెండు సంవత్సరాలక్రితం పర్లాకిమిడిలో ఆంధ్రులకు, ఒరియావారికి వచ్చిన పోట్లాట సందర్భంలో మన మిత్రులు లక్ష్మణదాసుగారు, సుమారు ఆరుమాసాలు ఆంధ్ర ప్రభుత్వంతోవారి కష్టాలను మనవి చేసి, రెండువందల మందిని జైళ్ళనుంచి విడుదల చేయించారు అటువంటి సమస్యను ఈనాడు మన ప్రభుత్వం ఈ శాసన సభద్వారా పర్లాకిమిడి తాలూకా నంతా ఆంధ్రలో కలపడానికి తీర్మానాన్ని అంగీకరించారు కాని నాకు అనుమానంగానే వున్నది ఎందుకంటే ప్రభుత్వం ఒక్క తాలూకాను అడుగుతున్నారు ఒక్క తాలూకా నడిగితే ఏవో 2, 3 గ్రామాలు కలిపి మిగిలింది అంతా తమదే అంటారేమోనని నాకు భయంగా వున్నది అందుచేత ఉత్తర సరిహద్దులో బరంపురం, ఛత్రపురం, ఇంకా గునుపురం రాయగఢ, జయపూర్, గంజాం, కోరాపుట్టి ప్రాంతాలను మన ప్రభుత్వం కోరితే కనీసం పర్లాకిమిడి తాలూకానయినా ఈ ఉత్తర సరిహద్దు ప్రాంతంలో కుపుతారని ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను గంజాం జిల్లాలోని భాగంలో నూటికి 65, 70 మంది తెనుగువారు వున్నారనే విషయం తమకు తెలుసును అదేవిధంగా కోరాపుట్టి జిల్లాలో కూడా నూటికి 50–60 మంది తెలుగువారు ఉన్నారు మనం అడగడం కూడా సబబుగా ఉంటుంది కాబట్టి ఈ రెండు జిల్లాలు కూడా మా ఆంధ్ర దేశంలో వుండాలని ప్రభుత్వం తగిన చర్య తీసికోవాలని మనవి చేస్తున్నాను ఇప్పుడు ప్రస్తుతం రాయగఢలో ఒక **Sugar factory** ఉంది

పార్వతీపురం తాలూకాలోని సుమారు 20–30 వేల టన్నుల చెఱకు ఆ factory వారు తీసుకొంటున్నారు రాయగఢ ఫ్యాక్టరీ Orissa లో ఉన్నందువల్ల పార్వతీపురం చెఱకు మాకు ఇష్టమైతే తీసుకుంటాం లేకపోతే తీసుకోమని సమాధానం చెబుతున్నారు అందువల్ల మేం కొలది రైతులు ఈ సంవత్సరం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు Rate విషయంలో కూడా Sitapuram Factory వారు రూ 39–2–0 ఇస్తే వీరు రూ 32 లు యిస్తున్నారు ఇదేమీ న్యాయమని అడిగితే, అది మా ఇష్టమంటున్నారు ఇలాంటి ఇబ్బందులన్నీ వున్నాయి కాబట్టి కనీసం ఈ రెండు జిల్లాలపైనా ప్రభుత్వం కోరుతూ పర్లాకిమిడి తాలూకాను ఉత్తర సరిహద్దులోనికి తేవడానికి అన్ని విధాల కృషి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను నాకు యీ అవకాశం యిచ్చిన అధ్యక్షులవారికి వందనాలు సమర్పిస్తున్నాను

శ్రీ యమ్ సత్యనారాయణరాజు (చీపురుపల్లి—జనరల్) ఉపాధ్యక్షా! ఈనాడు మన లక్ష్మణదాసుగారు తెచ్చిన అర్థాన్ని బలపరుస్తూ కొన్ని సూచనలు చేయ దలచుకున్నాను 1936వ సంవత్సరంలో ఒరిస్సారాష్ట్రాన్ని వేరు పర్చడంలో పర్లాకిమిడి రాజావారు చేసిన కృషి ఫలితంగా మన ఆంధ్రులందరు కష్టాలను భరింపవలసి వచ్చింది అప్పుడు వారు జమీందార్లుగా వుండి, ఆ సామ్రాజ్యవాదులతో యిష్టంగా ఉండటంచేత ఒరిస్సా రాష్ట్రం separate గా తయారవడంతో పర్లాకిమిడి తాలూకాను ఒరిస్సాకు కలపడం జరిగింది అత్ఫలితంగా రమారమి నూటికి 70 మంది ఆంధ్రులు పర్లాకిమిడి తాలూకాలో వుండటం వల్ల, వారు ఎన్ని కష్టాలను అనుభవిస్తున్నదీ మన లక్ష్మణదాసుగారు చెప్పి వున్నారు అది అంతా యదార్థం మేముకూడా ఆ పర్లాకిమిడి ఒక సారి వెళ్ళి ఆ ఇబ్బందులన్నీ చూసి వచ్చాము ఇది కాకుండా దీనితోపాటు గునుపురం రాయగఢ, కోరాపుట్టి జిల్లాలో రెండు తాలూకాలలో కూడా నూటికి 70 మంది ఆంధ్రులున్నారు ఇంచు మించుగా నాగావళి ఏఱుకు దక్షిణాన్నంతా కూడా మన ఆంధ్రులు హెచ్చుగా వున్నారు కాబట్టి యీ విషయంలో మన ఆంధ్ర ప్రభుత్వం సరిహద్దుల కమీషన్‌ను వేసినప్పుడు అన్ని విషయాలను సమగ్రంగా చెప్పవలసి వుంటుంది మన దక్షిణ సరిహద్దులో కొన్ని విషయాల్లో మన ప్రభుత్వం కొన్ని ప్లానులు, తగిన సమాచారం పూర్తిగా యివ్వక పోయినందువల్ల

శ్రీ కె వెంకటరావు —ఆ విషయమై ప్రతి ప్లాను గురించి వివరాలు యిచ్చాను, నేను argue చేశాను, అన్ని కాగితాలు వారిదగ్గర వున్నాయి వారు ఇచ్చినటువంటి ప్లాను మనం ఒప్పుకొన్నటువంటిది మళ్ళీ contradict చెయ్యలేదని వారన్నారు కాని అంతకుమేమి పేరేమీ కాదు ఈ విషయాన్ని గురించి ఊరికే అనవసరమైన ఆరోపణలు చెయ్యడం న్యాయమైన విషయం కాదు

శ్రీ యమ్ సత్యనారాయణరాజు —పటాస్కర్ రిపోర్టులో ఆంధ్ర ప్రభుత్వం ప్లానులేమీ యివ్వలేదన్నది కాబట్టి, ఆ report లోని విషయాన్ని నేను ఉదహరించా మనవి చేస్తున్నాను

శ్రీ కె వెంకటరావు —ఏ ప్లానును గురించి చెప్పారు? దానినిగురించి యివ్వబడిన ప్లానుకు ఇద్దరం సంతకం పెట్టాము గనుక, అది మీరు ఎడిగా యివ్వలేదని చెప్పారు కాని, అసలే ప్లానులు యివ్వలేదన్నది సరికాదు

శ్రీ కె సత్యనారాయణరాజు - ఉత్తర దిశయందు లతాంటపేమీ జరుగకుండా ముందుగానే తగిన భోగట్టా అంతా ప్లానులతో సహా సిద్ధంగా వుండాలి ఈ ఉత్తరం సరిహద్దు విషయాన్ని మధ్యవర్తి పరిష్కారానికి పంపడానికి ఒరిస్సా ప్రభుత్వం ఒప్పుకోవడం ముదావహం వారిని మనం అభినందించవలసివున్నది దానికి తగినట్లుగా మనంకూడా మధ్యవర్తి పరిష్కారానికి ఒప్పుకొంటామని చెబుతూ దానికి తగిన సామగ్రిని త్వరితంగా యిచ్చి, పర్లాకిమిడి తాలూకాతోపాటు, గునుపురం, రాయిగడ, బస్తరు, యివన్నీ కూడా ఉత్తర, పడమటి దిశలందు సమగ్రంచేసి మన ఆంధ్ర సోదరులందరినీ కూడా మనతో కలుపుకొని వారు ప్రస్తుతం పడుతున్న ఇక్కట్లను మన ప్రభుత్వం నివారించగలదని, మీద్వారా మనవి చేస్తూ విరమిస్తున్నాను

శ్రీ యన్ రాములు (బ్రాహ్మణతర్ల) —అధ్యక్షా, పర్లాకిమిడి ప్రాంతాన్ని మన ఆంధ్ర ప్రాంతంలో వెంటనే చేర్పించడానికి తగు ప్రయత్నాలు చెయాలని గౌరవ సభ్యులు మన లక్ష్మణదాసుగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను ఈ పర్లాకిమిడి ప్రాంతం ఇటు టెక్కలి, పాతపట్నం తాలూకాలకు దగ్గరగా వున్నది ఈ ప్రాంతంలో అధిక సంఖ్యాకులు తెలుగువారున్నారు భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడాలనే నినాదం వచ్చినప్పటి నుంచి పర్లాకిమిడిలో వుండే ఆంధ్రులు ఆంధ్రరాష్ట్రంలో చేరాలనే ఆందోళన చేస్తున్నారు, కాని ఇంతవరకు ఆ ఆందోళన ఒక రూపం దాల్చలేదు కాని మరో తీవ్రమైన సమస్యను వారు ఎదుర్కోవలసివచ్చింది అక్కడవుండే ఒరియావారు మైనారటీ కాబట్టి ఆంధ్రలో పర్లాకిమిడి ప్రాంతం చేరితే తమకు నష్టం వస్తుందనే భావనతో, దీనిని వ్యతిరేకించడం జరుగుతోంది మెజారిటీగా ఆంధ్రులు వున్నారు కాబట్టి ఆంధ్రలో చేరడానికి కుతూహల పడటం, అక్కడ వుండే మైనారటీ దానికి వ్యతిరేకించడం మొదలైనవి జరుగుతుండడం వలన ఆ ప్రాంతంలో ఆంధ్రులకు ఒరియాలకు తీవ్రమైన సంఘర్షణలు ఏర్పడడానికి అవకాశాలు కలిగెను, అవి 1953 సంవత్సరంలో తీవ్ర రూపం దాల్చడం జరిగింది దానికి మన ఆంధ్ర ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వంతో ఒకసారి సంప్రదించడం జరిగింది ఇది ప్రభుత్వానికి తెలియనిది కాదు ఈ నాడు ఆంధ్రులు అక్కడ వున్నారంటే ఒరిస్సారాష్ట్రంలో ఈ మైనారటీకి ఏదో అన్యాయం జరిగి పోతున్నది కాబట్టి మేము ఆంధ్రలో చేరతామనే కుతూహలం కాదది స్వభాషలో పరిపాలన జరగాలనే విధానాన్ని అనుసరించే, ఆంధ్రలో చేరాలనే కుతూహలంతోనే యీనాడుఅచ్చటి ఆంధ్రులు ఆందోళన చేస్తున్నారనే విషయం మన మంత్రివర్గానికి పూర్తిగా తెలుసును అందు గురించి యిప్పుడే సమస్య వచ్చినా, ఏ ఎన్నికలు వచ్చినా ఆంధ్ర, ఒరియా తత్వాలతో జరుగుతున్నాయి ఈ విధంగా జరగడం అటు ఒరిస్సాకు కాని, యిటు ఆంధ్ర ప్రదేశ్‌కు కాని సమంజసంగా వుండదు కాబట్టి ఈనాడు మన మిత్రుడు ప్రవేశ పెట్టిన తీర్మానం ఒక రూపం దాల్చేటట్లు చేయడానికి మనగౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు తీవ్రమైన కృషి జరిపి పర్లాకిమిడి ఆంధ్రులకు, శ్రీకాకుళం జిల్లాలో వుండే ఆంధ్రులకు మంచి భవిష్యత్తును అందజేయాలని కోరుతున్నాను మా శ్రీకాకుళం

జిల్లాలోని ఆంధ్రులకు ఈనాడు వంశధార ప్రాజెక్టు ఒక భవిష్యత్తును కలుగజేయవలసి వుంది అటువంటి వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినప్పటికీ ఒరిస్సా ప్రభుత్వంతో సమాధానం కుదరక, ఏమీ చేయలేక పోతోంది అందుచేత ఇప్పుడు ఈ పర్లాకిమిడి ప్రాంతమును ఆంధ్రలో చేర్చి పర్లాకిమిడిలో వుండే ఆంధ్రుల భవిష్యత్తునే కాకుండా శ్రీకాకుళంలో వుండే ఆంధ్రుల భవిష్యత్తును కూడా రూపు దిద్దే పద్ధతిలో చర్య తీసుకోనాలి భాషా ప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతాలను అనుసరించి, పరిపాలనా సౌలభ్యాన్ని అనుసరించి పర్లాకిమిడి ప్రాంతాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో చేర్పించడానికి తగిన ప్రయత్నం చెయ్యాలని కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ఉపాధ్యక్షులవారికి నా కృతజ్ఞతాభి వందనాలు తెలియచేస్తున్నాను

శ్రీ కె వెంకటరావు —అధ్యక్షా! ఏకగ్రీవమైనటువంటి తీర్మానంమీదనే చాలావరకు మనం చర్చించాము దీనిలో ఒక్క సంగతి మాత్రం అంగీకరించాలి Parlakimidi అని నా మిత్రుడు దాసుగారు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినా దీనిలో ఇతర సరిహద్దుల యొక్క వ్యవహారం ఇమిడివుందని వేరే చెప్పవలసిన అవసరంలేదు ఇప్పుడు ఉత్తర, దక్షిణ, పశ్చిమ సరిహద్దులను గురించి ఒక విధమైనటువంటి తేడావచ్చింది దానికి, కొన్ని కారణాలున్నవి "దక్షిణ సరిహద్దు విషయంలో రెండు ప్రభుత్వాలమధ్య అంగీకారం కుదిరింది అందుచేత దానిని వారికే వదలి పెట్టుతున్నాము," అని చెప్పడం జరిగింది గా దానియొక్క పర్యవసానం ఇప్పుడు ఒక రూపంలో ప్రభుత్వం అంగీకరించింది ఇంకా చిన్నచిన్న మార్పులగురించి ఆలోచన జరుగుతుంది నాలుగు ఊళ్ళు అటు వెళ్ళడమా ఇటు రావడమా అనే విషయాన్ని గురించి మద్రాసు ప్రభుత్వంవారు మాతో ఆలోచించడానికి అంగీకరించారు ఆ ప్రకారం కొద్ది రోజుల లోనే మా కోర్కెలు వారికి తెలియపరచి వారు, మేము అంగీకరించిన విషయాలను Government of India వారికి తెలియపరచి, ప్రవేశపెట్టబోయే Bill లో మార్పులు తీసుకొచ్చేయత్నం కూడ జరుగుతుంది ఈ విషయాలన్నింటిలోనూ మాతో అంగీకరించి నటువంటి మద్రాసు, మంత్రి వర్గానికి ముఖ్యంగా కామరాజు నాడార్‌గారికి మనమెంతో కృతజ్ఞులము ఇంకా ఇతర సరిహద్దులగురించి అనేక వాదోపవాదాలు జరిగాయి 1936 వ సంవత్సరంలో Orissa విడిపోయ్యేటప్పుడే దీనిని గురించి చాల వాదోపవాదాలు England లో జరిగాయి అప్పుడు పర్లాకిమిడి రాజాగారు వారి పక్షంగా, బొబ్బిలి రాజాగారు మన పక్షంగా వెళ్ళారు వారి మాట చెల్లింది, మనమాట చెల్లలేదు అంతే తేడా ప్రజలలో కూడ ఆందోళన జరిగింది జోగయ్య పంతులుగారు, రామదాస్ పంతులుగారు, అంతా కూడ మన case బాగానే వాదించారు కాని Judge మనకు వ్యతిరేకంగా తీర్పు చెప్పాడు దానిని గురించి మొన్న S R C వచ్చినప్పుడు అన్ని వివరాలతో ఒక demand పెట్టినాము

పర్లాకిమిడి తాలూకాలో రెండు భాగాలున్నవి అవి పర్లాకిమిడి కొండలు, పర్లాకిమిడి పల్లం పల్లంలో ఉన్నటువంటి గ్రామాలలో నూటికి 70 మొదలు 80 వరకు తెలుగవారు ఉన్నారు కొండలలో అంతమంది ఉండకపోవచ్చు అందువల్ల రెండు కలిపినప్పుడు కొంత Percentage తగ్గుతుంది.

అందువల్ల ఆ పర్లపు ప్రాంతాలన్నీ మా రాష్ట్రంలో చేర్చవలసిందని ఆంధ్ర ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ సంఘం తరఫున చేసినటువంటి నివేదికలో నేను వారిని కోరడం జరిగింది దీనిని వద్దు అనేవారు ఎవరూలేరు పర్లాకిమిడిమీద ఉన్నటువంటి వాదం చాల ఘనమైనది, సాధించడానికి ఎప్పుడో ఒకప్పుడు వీలైనటువంటి విషయం గనుకనే కేంద్ర ప్రభుత్వం దీనిని గురించి అంగీకరిస్తుంది ఈ సరిహద్దు విషయమై వివాదాలు మన ఇరుగు పొరుగు రాష్ట్రాలకేగాక ఇతర రాష్ట్రాలకుకూడ ఉన్నాయి వీటినిగురించి విచారిస్తామని కేంద్ర ప్రభుత్వం వారు ఇదివరకే ప్రకటించి యున్నారు ఈ విషయాలన్నీ మళ్ళీ వారిదగ్గర పెట్టుతాము సోదరు లందరూ సహాయంచేస్తే, మనకున్నటువంటి, మద్దతు, ప్రజాభిప్రాయంతోటి మన ఒలాన్ని నిరూపించుకొని, మళ్ళీ సరిహద్దు విచారణలో పాల్గొనడానికి, వీలుంటుంది Berhampur లో కొంతకాలం ఈ Constitution వచ్చేవరకూ single non transferable vote system మీద 16, 17 సంవత్సరాలవరకూ ఆ రకమైన ఎన్నికలలో తెలుగు వారు తప్పకుండా నెగ్గుతుండే వారు ఈ విషయాలనుబట్టి చూస్తే మనతో చేరేందుకు వాళ్ళందరూ సహృదయంతో ఒప్పుకుంటారని అనుకుంటాను వారితో దెబ్బలాడకూడదు కావున ప్రభుత్వం, సమయాన్నిబట్టి ఎప్పుడు ఇవ్వవలసిన మద్దతు అప్పుడు తప్పకుండా ఇస్తుంది

గనుక, ఈ తీర్మానాన్నేగాక, ఈ తీర్మానం ద్వారా మనం ఊహించినటువంటి ఇతర సరిహద్దుల విషయంలోకూడ తగినటువంటి బందోబస్తు, కృషి ప్రభుత్వం చేస్తుందని తమకు మనవి చేస్తూ, ఈ తీర్మానాన్ని ప్రభుత్వం అంగీకరిస్తారని ఆశిస్తున్నాను

*Mr Deputy Speaker* The question is

"This Assembly recommends to the Government immediately to carry on negotiations with the Government of Orissa and the Government of India and to take all other necessary steps for reinclusion of the Parlakimidi Taluk which is now in Orissa State, into the Andhra Pradesh State as early as possible, as that Taluk is predominantly a Telugu area from every point of view and is adjacent to the Andhra Pradesh State"

The motion was adopted

## Resolution re Restrictions imposed on the Elementary School Teachers to become members of Teachers' Union

*Sri Pillalamarri Venkateswarlu* I beg to move

"This Assembly hereby resolves to scrap the G O No 2130, dated 12th September, 1956 (Education and Endowments Department) which lays that the teachers in the

Elementary Schools under District Boards should obtain the previous permission of the Special Officer, District Board to become members of the Teachers' Union "

*Mr Deputy Speaker* Motion moved

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —అధ్యక్షా! దీనిమీద నేను చివరకు మాట్లాడుతాను

శ్రీ జి యల్లమందారెడ్డి (కనిగిరి) —అధ్యక్షా! ఈ తీర్మానం చాల ముఖ్యమైనది దీనిని గురించి ఇంతవరకు ప్రశ్నల రూపంలో చెప్పడం జరిగింది ఇది ప్రశ్నకు సంబంధించిన భాగం కాబట్టి దీని వివరాలు అన్నీ చర్చించడానికి ఆనాడు అవకాశం లేకపోయింది దీనికి సంబంధించి రెండు విషయాలున్నవి ఒకటి రాజ్యాంగ చట్టానికి సంబంధించిన విషయం, రెండవది ఆచరణకు సంబంధించినది ఉపాధ్యాయుల సంఘాలకు అనుమతి, వీటన్నిటిని వాదించడం సరైనవి కావని అంటాను

రాజ్యాంగానికి సంబంధించిన చట్టంమీద comment చెయ్యడం, సాహస విషయమైనప్పటికీ, ఇంతకుముందు పెద్దలుచెప్పిన విషయం ఇక్కడ చెప్పడం చాల సమంజసంగా ఉంటుంది ఈ విషయంలో ప్రభుత్వం రాజ్యాంగ చట్టమును ఏమాత్రం ఖాతరు చెయ్యకుండ, తమ ఇష్టంవచ్చినట్లు అమలుజరిపే విధానం ప్రభుత్వయంత్రాంగంలో ప్రవేశించిదంటే అది చాల విచారకరమైనటువంటి విషయం ఇది భవిష్యత్తులో చాల ప్రమాదాలకు దారి తీసేదిగా అవుతుందని, వేరే చెప్పవలసిన అవసరంలేదు

అందువల్ల ప్రభుత్వం వారు ఇచ్చేటటువంటి Order సరైనదా కాదాఅని, Legal Department వారితో విచారించారో లేదో, ఆ విషయాలు ప్రశ్న సంగర్భంలో మంత్రిగారు నెలవియ్యలేదు మరి ఈ నాడైనా, తీర్మానంవచ్చిన సందర్భంగా, Legal Department వారిని సంప్రదించి వచ్చారోలేదో, తెలియదు కాని ఏ విధంగా చూచినప్పటికినీ, ఇది ఏ మాత్రం సమంజసంగాలేదని మనవి చేస్తున్నాను

అసలు 1952 వ సంవత్సరంలో ప్రభుత్వంవారు ఒక జీ ఓ ను ప్యాసు చేశారు ఆ జీ ఓ ప్రకారం ఉపాధ్యాయులందరు తమకు ఇష్టమైన సంఘంలో చేరవచ్చును ఆ ఉపాధ్యాయులను ఫలానా సంఘంలోనే చేరవలయును, ఫలానా సంఘంలో చేరకూడదని నిర్బంధించే అధికారం ప్రభుత్వ ఉద్యోగస్తులకుగాని, ప్రభుత్వానికిగాని లేదని మద్రాసు హైకోర్టు జడ్జిమెంటు యిచ్చిన ఫలితంగా దానిని ప్రభుత్వంవారు 1952లో ఆచరణలో పెట్టి ఆ జీ ఓ ను పంపించారు అంతకు ముందు 1942 వ సంవత్సరంలో District Board వారు తయారు చేసిన జీ ఓ ప్రకారం ఉపాధ్యాయుల సంఘములలో చేరదలచినప్పుడు ప్రభుత్వ ఉద్యోగస్తులయొక్క లేక ప్రభుత్వంయొక్క అనుమతి పొంది మాత్రమే చేరాలి అది ప్రాథమిక హక్కులనే భంగ పరుస్తున్నది కాబట్టి ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్‌వారు మద్రాసు హైకోర్టులో

"రిట్" దాఖలు చేసినారు హైకోర్టువారు అటొంటి జీ ఓ ను అమలు జరుపడానికి వీలు లేదని కొట్టివేయడం జరిగింది తదనుగుణంగా ప్రభుత్వం 1952వ సంవత్సరములో ఆ జీ ఓ ను సవరించడం జరిగింది మరల ఆ విధంగా హైకోర్టుచే కొట్టివేయబడిన జీ ఒ ను 1956లో పునరుద్ధరించి ంఘాలలో చేర దలచినవారు అధికారుల యొక్క అనుమతిని పొంది మాత్రమే చేరవలయునని G O ను పంపించడం జరిగింది అప్పుడు మేము అసెంబ్లీలో మంత్రిగారిని అడగడంకూడా జరిగింది 1952 వ సంవత్సరంలో ప్రభుత్వంవారు తయారుచేసిన G O ను దృష్టిలో పెట్టుకొని కోర్టువారు అది ఎంత మాత్రమూ సరియైనది కాదని చెప్పి కొట్టివేయడం జరిగింది కాని మంత్రిగారు "Constitutional గా reasonable restrictions పెట్టడానికి అవకాశం వున్నందున దానిని వినియోగించు కుంటున్నాము" అంటున్నారు ఆ విధంగా రీజనబుల్ రెస్ట్రిక్షన్ పెట్టడానికి వీలుందని మద్రాసు హైకోర్టువారికి జడ్జిమెంటు యిచ్చు సందర్భంలో తెలియదా ఈనాడు క్రొత్తగా Education Department వారు ఈ విషయాన్ని కనిపెట్టినట్లు, దానికి వీరంతా ఇటువంటి భాష్యం చెప్పడం, ఆ భాష్యం ప్రకారం వారివారి ఇష్టప్రకారం ఎవ్వరూ సంఘాలలో చేర కూడదని చెప్పడం హాస్యాస్పదంగా యున్నది రాజ్యాంగాన్ని గురించి, హైకోర్టు జడ్జిమెంటుల గురించి interpretations ఇవ్వవలసినవారు హైకోర్టువారే ఈ విధంగా ఒక ప్రభుత్వ డిపార్టుమెంటు చేసిన దానికి legal సందర్భాలు ఏమిటో clarify చేయువలసిన బాధ్యత ప్రభుత్వం మీద, ప్రభుత్వానికి సంబంధించిన లీగల్ డిపార్టుమెంటు మీద ఉన్నది దానికి సంబంధించి ఇంతవరకు ఏచర్య తీసుకోలేదు, అందువల్ల ఇప్పుడు నేను తమకు రెండు G O లు చదివి వినిపిస్తాను

No 411/1, 3/50, 23 Education, dated 19th June 1952

"There is therefore no need to recognise any Teachers' Union and there is no objection to their continuance without any departmental recognition"

ఇది హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చిన తరువాత ప్రభుత్వం జారీ చేసిన G O ఇప్పుడు మరల 1956 లో జారీచేసిన G O ను అప్పుడు హైకోర్టువారు కొట్టివేసినG Oను చదివి వినిపిస్తాను

"In G O 1175, Local Administration, dated 3rd April 1941, as amended, the Government have issued rules regulating the personal conduct of officers and servants of the local bodies and under Rule 21 regulate the right of different members to the service associations Government have examined the scope of these rules *vis a-vis* the provisions of the Constitution and they consider that rules which impose reasonable restrictions are not inconsistent with the provisions of the Constitution relating to the Fundamental Rights"

1942వ సంవత్సరపు G O ను హైకోర్టువారు కొట్టివేసినందువల్ల దానిని సమర్థించు కొనుటకు ప్రభుత్వం ఒక కుంటిసాకు చూపుతున్నదని నేను మనవి చేస్తున్నాను రాజ్యాంగ రీత్యా ఇప్పుడు మర పెద్దలు చెప్పుతున్న భాష్యం సరియైనది కాదని మనవి చేస్తున్నాను ఇక్కడ

మాకు బలం ఉన్నది కాబట్టి దీనిని ప్యాసుచేసి తీరుతామని అంటే దాని సంగతి ప్రభుత్వం హైకోర్టుముందు సమాధానం చెప్పకోవలసి యుంటుంది అందువల్ల ఈ విషయానికి కూడా మంత్రిగారు సమాధానం చెప్పుతారని ఆశిస్తున్నాను ఈ సందర్భంలో నేను మరొక విషయం గూడ చెప్పదలచు కొన్నాను ఈ మధ్యనే హైకోర్టు ఆ విధంగా సంఘాలలో చేరదలచుకున్న వారిని నిర్బంధించడానికి వీలులేదని, జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది కృష్ణాజిల్లా గన్నవరం తాలూకాలోని తె ప్రా టలలో ప్రభుత్వంచే స్థాపించబడిన ఉపాధ్యాయ సంఘంలో కొందరు చేర నిరాకరించినందున తాలూకా సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు వారిని సంజాయిషీ అడిగినందున వారు హైకోర్టుకు వెళ్ళవలసివచ్చింది హైకోర్టువారు ఆ విధంగా నిర్బంధించుటకు ఎవ్వరికీ అధికారం లేదని జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది హైకోర్టువారు ఒకటి, రెండుసార్లు ఆ G O కు వ్యతిరేకంగా జడ్జిమెంటు ఇచ్చినప్పటికి ఆ విధంగా మేము సవరించమని చెప్పడం ఏమాత్రమూ సమంజసంగా లేదు ప్రొద్దుననుండి సాయంకాలంవరకూ రాజ్యాంగం గురించి వల్లించేవారు ఇటువంటి నిర్బంధాలు విధించడం ఏమాత్రం సమంజసం కాదు

తూర్పుగోదావరి జిల్లా సీనియరు ఇన్‌స్పెక్టరు "మీ ఇష్టంవచ్చిన సంఘాలలో చేరకూడదు నేను చెప్పిన సంఘంలనే చేరాలి" ని రెండు సర్క్యులర్లను జారీ చేశారు అవి గూడ నేను మీకు చదివి వినిపిస్తాను 15–7–1957 తేదీన ఈ సర్క్యులర్ ఇవ్వబడింది

"A Krishnaswamy, I A S 15–7–1957 The Secretary Central Class, Kadiam, Rajahmundry taluk, is informed that there is no necessity for the Board Elementary School Teachers to join in the Andhra Rashtra Teachers' Federation in view of the existence of a Teachers' Union in this district for the Board Elementary School teachers"

ఈ సర్క్యులరు ఏ చట్టం ప్రకారం issue చేశారో అర్థంకాకుండా వున్నది అదే విధంగా వారు ఇంకొక సర్క్యులరును ఇంకొక సెంటరుకు పంపడం జరిగింది దానినీ గూడ చదువుతున్నాను

"Board Elementary School Teachers of Lakkavaram Centre are hereby informed that there is no need for them to join as members of the Andhra Teachers' Federation as there is East Godavari District Board Elementary School Teachers' Union to which teachers are already permitted to join as members of the Union"

హైకోర్టులు, జిల్లా మున్సిఫ్‌కోర్టులు జడ్జిమెంట్సు ఇచ్చిన తరువాత గూడ ప్రభుత్వం వారు, వారి ఉద్యోగస్థులు ఈ విధంగా సర్క్యులర్లు జారీ చేయడం ఏమాత్రమూ సమంజసం కాదని, చట్టరీత్యా సరికాదని చెప్పదలచుకున్నాను కాబట్టి ప్రభుత్వమే ముందుకు వచ్చి

ఇటువంటివన్నీ cancel చేసుకోవలయునని మీకు మనవి చేస్తున్నాను సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగస్థుల క్రింద పనిచేసే చిన్న ఉద్యోగస్థులు, లేక ఉపాధ్యాయులు వారు పై అధికారులయొక్క లేక ప్రభుత్వంయొక్క అనుమతి పొంది వాంకిష్మమైన సంఘాలలో చేరడం ఆచరణసాధ్యమేమో ఆలోచించవలయును ఇప్పుడు ఉపాధ్యాయులకు చాలా సమస్యలున్నవి ఇప్పుడు ప్రభుత్వంవారు ఏర్పరచిన సంఘాలు ఆ సమస్యలను పరిష్కరించగలవా అంటె అలాంటి ఆశ ఏమీ లేదు పై అధికారులు ఏమి చేసినా సంతోషం చెప్పి దె త్వ అన్నట్లుగా యున్నది ఆ సంఘం వారికిష్టమైన సంఘం పెట్టుకుంటె వారి కోర్కెల కొరకు నిలబడ గట్టిగా ప్రయత్నించ గలదు ఉదాహరణకు East Godavari జిల్లా రాజమండ్రీల Senior Deputy Inspector of Schools వారు 20–15 మంది Teachers ను సరిగా attendance ఉన్నను లేక పోయినను వారికిష్టమైన సంఘంలో ఉన్నారు కాబట్టి allow చేస్తున్నారు అదే విధముగా వారికి ఇష్టమైనటువంటి సంఘములో ఉపాధ్యాయులు చేర నిరాకరిస్తే, ఉపాధ్యాయులు సరిగా పని చేయలేదనో లేక విద్యార్థుల హాజరు లేదనో జులుము చేయడానికి పూనుకొనుచున్నారు District Educational Officer కూడ పరీక్షలు జరిపి ఉపాధ్యాయులు తప్పు చేసినారని గ్రాంట్సు తగ్గించి వేయడము కూడా ఒకజూపైన విషయము అంతేగాక డా ఎ ప్రైవేటు పాఠశాలలను గవర్నమెంటు వారు తీసుకుంటున్నారు కర్నూలులో ఆంధ్ర రాష్ట్ర శాసనసభ వారు పాఠశాలలను ప్రభుత్వము నడుపుటకు చట్టము చేసినారు ఇది చాలా సంతోషించదగ్గ విషయము అయితే యీ G O ను ఉపయోగించినట్లయితే ఏ ఉపాధ్యాయుడు అయినా సరే, మరి యే ఇతర సంఘములో చేరడానికి అవకాశము లేకుండా ప్రభుత్వము వారు recognise చేసిన సలహా సంఘములోనే చేరాలనే నియమము పాటించవలసి వస్తున్నది అందుచేత అనేకమైనటువంటి సమస్యలు ఉత్పన్నమగుచున్నవి ఈ చట్టము ప్రకారము ప్రభుత్వమునకు సంపూర్ణ అధికారమున్నప్పటికి, కొందరు Management వారు తమ స్కూల్సును ప్రభుత్వ పరము చేయుటకు నిరాకరించుచున్నారు ఈ విషయాన్ని ప్రభుత్వము గమనించినట్లుగాలేదు సరికదా Management వారు ఉపాధ్యాయులకు చాలా అన్యాయాలు చేస్తున్నారు దాని విషయములో కూడ ప్రభుత్వము పట్టించుకొనడానికి ఏమాత్రము ముందుకు రాలేదు ఈ విషయంలో Director గారికి నేను రెండు D O letters వ్రాసి యుంటిని ప్రభుత్వముతరఫున మన మంత్రిగారు ఎసెంబ్లీలో మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వము పైన High Court లో రిట్ వేశామన్నారు వాస్తవమే కాని వారు ఇంతవరకు ఈ చట్టాన్ని అమలు జరుప కూడదని Stay Order యివ్వలేదు అందువల్ల యీ Managements ను ప్రభుత్వము తీసుకొనడానికి సంపూర్ణ అధికారము ఉన్నది గాని Management వారి నిర్లక్ష్యముచేత నైతేనేమి ప్రభుత్వమువారు ఆ పాఠశాల recognition రద్దు చేయ నుద్దేశించుటవల్ల నైతేనేమి ఉపాధ్యాయులకు ఉద్యోగములు లేకుండా పోవడమును, పిల్లలకు చదువు లేకుండా పోవడమూ జరుగుతున్నది ఈ సందర్భములో ఉదాహరణకు నేను ఒక glaring instance

నెల్లూరు జిల్లాలో జరిగినది చెప్పుతున్నాను నెల్లూరులో శ్రీ పొట్టి శ్రీరాములుగారి స్కూలు 400 మంది విద్యార్థులలో, 16 మంది Teachers తోను సక్రమంగా పని చేస్తూ ఉండెను కాని ప్రభుత్వము ఆ స్కూలును handover చేసుకొనదలచినప్పుడు అక్కడ management తిరస్కరించి ప్రభుత్వము చేసిన చట్టానికి వ్యతిరేకముగా ప్రవర్తించడము వల్ల అక్కడ వారి స్కూలు recognition ఎందుకు రద్దు చేయకూడదని ఒక notice జారీ చేసినారు recognition రద్దు చేసుకొనవలసినదిగా Management వారు జవాబు ఇవ్వడము కూడ జరిగింది దీనివల్ల వచ్చే ఫలితమేమంటే స్కూలు recognition ఒకవేళ రద్దు చేస్తే అక్కడవున్న 16 మంది ఉపాధ్యాయులు నిరుద్యోగులగుట 400 మంది విద్యార్థులకు విద్యలేకుండపోవుట జరుగుతుంది అయినప్పటికినీ ప్రభుత్వము ముందు చూపు లేకుండా వ్యవహరించడమువల్ల ఆ పాఠశాల recognition రద్దయింది గనుక ఈ విషయాలను సంఘాలద్వారా ప్రభుత్వానికి represent చేసుకొనే అవకాశము ఉంటే నిజము బయట పడగలదు అదే రకముగా ఇప్పుడు ప్రభుత్వపరముగా ఉన్న Schools విషయములో చాలా ఎంప్లాయిమెంటువంటి సమస్యలను ప్రభుత్వము ఎదుర్కొంటున్నది అదియును గాక Secondary Grade Teachers ఎంతోమంది ఉన్నారు జిల్లా బోర్డు ఆక్టు ప్రకారము 5 గురు Secondary Grade Teachers ఒక పాఠశాలలో పని చేస్తుంటే అందులో ఒకరిని మాత్రమే recognise చేసి Secondary Trained Pay ఇస్తున్నారు ఉదాహరణకు కనిగిరి జిల్లాలో 5గురు Secondary Grade Teachers ఉండవలసినప్పటికి ముగ్గురు మాత్రమే ఇప్పుడున్నారు అందులో ఒక్కరిని మాత్రమే recognise చేసి తక్కిన వారికి Secondary Grade Scale ఇవ్వలేదు ఈ స్కూలును ప్రభుత్వము తీసుకున్నప్పుడు ఈ privilege ను తక్కిన ఉపాధ్యాయులకు కూడా ఇస్తామని D E O గారు చెప్పినారు రాష్ట్రములో Higher Grade Training రద్దు చేయుటచే రాష్ట్రమును పెద్ద problem ఒకటి ఎదుర్కొంటున్నది ఇప్పుడు ఒకేఒక Training Section ఉంది అదే Secondary Grade Training పాఠశాల దాని ప్రకారము Secondary Grade training అయిన ప్రతి ఐదుగురు Teachers లోను ఒక్కరికిమాత్రమే Recognition ఇస్తామని ప్రభుత్వం ఉద్దేశించుచున్నదా? Secondary Grade పేరు చెప్పి S S L C ప్యాసు ఐన తరువాత రెండు సంవత్సరములు training ఇస్తున్నారు వారికి ఆ స్కేలు ఇవ్వని పక్షములో ఈ Secondary Grade పాఠశాలలో వారికి 2 సంవత్సరములు పాటు training ఇవ్వడము అనవసరము ఇదంతా ఇప్పుడు ఒక పెద్ద problem గా తయారైనది ఈ సమస్యను ప్రభుత్వము సక్రమంగా సకాలములో పరిష్కారము చేయకపోతే, ఇంతకు ముందే చాలీ చాలని జీతాలలో నిరుత్సాహ పడినవున్న teachers భవిష్యత్తు మరీదారుణమవుతుంది. యీ విషయంలో నెల్లూరు జిల్లా D.E O. గారికి Director గారికి

correspondence ఒరు చున్నది అనేకమంది ఉపాధ్యాయులు దానివలన బాధ పడుతున్నారు ఈ విషయముకూడ ప్రభుత్వము తప్పకుండా ఆలోచిస్తుందని విశ్వసిస్తున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —Subject దాటిపోతున్నారు

శ్రీ జి ఎల్లమందారెడ్డి —లేదండి అందుచేత అసలు practical గా చూసినప్పుడు ఉద్యోగుల దయాదాక్షిణ్యాలు పైన ఆధారపడే సంఘాలు యీసమస్యలను ఏమాత్రము కూడ పరిష్కరింపజాలవనీ నేను మనవి చేస్తున్నాను అందుచేత యీ విషయాలను తమదృష్టికి తీసుకొని రావడానికి మాత్రము నేను ప్రయత్నముచేస్తున్నాను ఇక పోతే Teachers appointments విషయములో కూడ చాలా అవకతవకలు జరుగుతున్నాయనే ప్రస్తావన చాలాసార్లు యీ అసెంబ్లీ యిందుకు వచ్చింది ఈ appointments ఒక regulation ప్రకారంగాని లేక Seniority ప్రకారంగాని జరగడము లేదు అదేరకముగా transfers కూడ జరుగుట లేదు అనేక సందర్భాలలో transfers అనుచితము అని మనకందరకు తెలిసిన విషయమే అధికారులకు ఇష్టము లేకపోతేగాని, లధికారులపై ఏదైన ఒక సమస్థ నో వత్తిడి వచ్చినప్పుడు గాని యి transfers జరుగడము కూడ చూస్తూనే వున్నాను ఈ విధముగా transfers చేయడము వల్ల ప్రభుత్వానికి డబ్బు దండగవుతుంది అక్కడ వుండే విద్యార్థులకు చదువుకూడ సరిగా లేకుండా పోతుంది ఉపాధ్యాయులకు కూడా తేనిపోని బాధలు కలుగుచున్నవి అనేక సందర్భాలలో ఈ విషయములు ప్రభుత్వోద్యోగులయొక్క దృష్టికి తీసికొని రాబడినవి Mutual transfers విషయములో, punishment of teachers విషయములో ఇదేరకముగా జరుగుచున్నది One sided information ఆధారముగా చేసుకొని Transfers చేయడము జరుగుచున్నవి అందుచే ఉపాధ్యాయులు న్యాయమైన హక్కుల గురించి పోరాడుటకొరకు ఈ సంఘాలు పని చేయుడానికి వీలులేకుండా యీ G O తీసికొని రావడము చాలా అన్యాయము ఇదే రకముగా Provident Fund, increments మరియు salaries విషయములో అనేక G O లు ఉన్నాయి ఇవి సక్రమంగా అమలు జరుగకుండా వుండే అనేక ప్రాంతాలలోని instances ప్రభుత్వ దృష్టికి తీసుకొని రాబడినఘట్టాలు చాలా వున్నవి అదే రకంగా యింక్రిమెంట్సు రాని సందర్భాలలో DEO వారు ఏ సెల్యూర లోనో కనిగిరిలోనోలో వుంటే

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — Subject దాటిపోతున్నారు You please come to the point

శ్రీ జి ఎల్లమందారెడ్డి —అందుచేత మనము తప్పకుండా యీ teachers హక్కుల కోసము పోరాడాలి కలకత్తాలో ఈనాడు ఉపాధ్యాయుల మహాసభ బ్రహ్మాండముగా జరిగింది దానికి అనేక మంది విద్యావేత్తలు వచ్చి దానిని ఆశీర్వదించారు దానికి అనుబంధంగా ఈ ఉపాధ్యాయుల సంస్థలన్ని పనిచేస్తున్నాయి మన రాష్ట్రములో కూడ ఇటువంటి సంస్థ

ఒకటి పని చేస్తుంటే దానిని ఉపాధ్యాయుల Federation చెప్పగా, మంత్రిగారు యిది కమ్యూనిస్టుల ఆధ్వర్యమున నడుపబడే సంస్థ అని, వారు సమావేశం పెట్టినప్పుడు దానిని కేరళకు పంపుతామని అంటూ వుంటారు కాని ఒక ఉపాధ్యాయుడు వ్రాసిన వ్యాసం చదివితే యింతమంది కేరళకుపంపితే 'అక్కడ చోటులేదు కాబట్టి వారంతా యిక్కడను తీసుక నిరావలసి వుంటుందని తెలిసింది ఒక్క Kerala లోనే కాదు ఈ సంఘాలు కొన్ని కాంగ్రెసు ఆధ్వర్యాన, కొన్ని కమ్యూనిస్టుల ఆధ్వర్యమున మరికొన్ని సోషలిస్టుల ఆధ్వర్యమున వున్నవి ఈ సంస్థలు ఎవరి ఆధ్వర్యములోవున్నా ప్రజాసంస్థలని అనుకున్నప్పుడు దానికి కొన్ని reasonable restrictions అని పెట్టడం సమంజసముగా లేదు కాని ఈ రోజున మన ఆంధ్ర రాష్ట్రములో ఆ ఘట్టం దాటిపోయింది ఎందువల నంటె మన ఆంధ్ర రాష్ట్రములో వివిధ ఉపాధ్యాయుల యూనియన్లు అంటే Hyderabad Teachers Federation, Hyderabad Teachers, Guild మొదలైన ఉపాధ్యాయుల యూనియన్లన్నీ కలిసి, అవి యే సంఘాలకు చెందినప్పటికి ఒకే ఉపాధ్యాయ Federation గా రూపొందించుకున్నారు ఈ federation మొత్తము ఉపాధ్యాయలోకానికే ప్రాతినిధ్యవం వహిస్తున్నది ఈ ఐక్య సంస్థలో భాగాలుగా వున్న కొన్ని సంఘాలకు reasonable restrictions పెట్టడము సమంజసము కాదు ఇదికేవలం అల్లరిచేసె సంఘాలనో లేక ఏ ముఖ్యవస్థలునడిపే సంఘమనో యీ restrictions పెట్టుతున్నారు సంఘాలు అనేవి మన జాతియాభివృద్ధికి, మన జాతీయ విద్యావిధానానికి తోడ్పడుతూవున్నవి పెన్న అఖిల భారత ఉపాధ్యాయ మహాసభకూడ కేవలం ఉపాధ్యాయుల జీతభత్యాలను గురించే కాకుండా మన జాతీయ విద్యావిధానాన్ని యే రకముగా పెంపొందించాలనే విషయాలను చర్చించినారు అంతే కాకుండా పెద్ద విద్యాధినేతలగు Dr V R K Rao గారుకూడ ఈ సంస్థలు కేవలము హక్కులు కోసము పోరాడే సంస్థలు గాకుండా research సాగించే సంస్థగా మొత్తము దేశానికి కావలసిన విద్యా సంస్థగా అభివృద్ధి కావాలని చెప్పి ఆశీర్వదించినారు అందుచేత యీ సంస్థకు అనుబంధ సంస్థలు లయినటువంటి ఈ ఉప సంఘాలను స్వేచ్ఛగా పనిచేయనివ్వాలి ఒకవేళ రాజ్యాంగానికి వ్యతిరేకమైన పనులు యీ సంఘాలు చేసినప్పుడు దానిపై చర్యలు తీసుకొనవచ్చును దానిని ఎవరూ కాదనలేరు అప్పుడు దానిని అదుపులో పెట్టడానికి ప్రభుత్వము తక్షణ చర్యలు తీసుకొనడానికి అభ్యంతర ముండదు.

రాజ్యాంగ చట్టరీత్యా దేశపౌరులకు దాఖలుచేయబడిన హక్కులను వినియోగించుకొనుటలో ఆటంకములు కలుగచేయడం మంచిదికాదు ఆ హక్కులను సంరక్షించే బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది కాబట్టి ప్రభుత్వమువారే తమకుతామై ఆ జి వో ను రద్దుచేయడం మంచిది హైకోర్టువారు కృష్ణా జిల్లా బోర్డువారు ఇచ్చిన జడ్జిమెంట్లను మన్నించి ఆ జి వో ను క్యాన్సిలు చేస్తారని ఆశిస్తున్నాను తద్వారా ఉపాధ్యాయులు తమ ఇష్టమువచ్చిన సంఘముతో చేరడానికి అవకాశం కలుగజేస్తారని విశ్వసిస్తున్నాను.

శ్రీ పి సత్యనారాయణ (సామర్లకోట) —1956 వ సం లో యీ జీవో పాస్ చేయ్యబడింది ఇదీ ఆంధ్ర ప్రాంతానికి వర్తిస్తుంది అయితే వెనుకటి హైదరాబాదు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి ఏమిటి? తెలంగాణాలోని వారికి యీ జీవో వర్తిస్తుందా, లేదా?

విద్యాశాఖా మంత్రి (శ్రీ యస్ బి పి పట్టాభి రామారావు) —తెలంగాణా ప్రాంతంలో చాలవరకు ప్రభుత్వ పాఠశాలలే ఉన్నవి జిల్లాబోర్డు స్కూళ్ళు తక్కువ అని అనుకుంటున్నాను

శ్రీ బి శ్రీరామమూర్తి —అధ్యక్షా, మిత్రులు యెల్లమందారెడ్డి గారు చాలా తీవ్రంగా మాట్లాడారు ఉపాధ్యాయులు సంఘములు పెట్టుకునే విషయంలో ప్రభుత్వం అనుసరించిన విధానం సరిగాలేదు ఏదో ఒక ప్రత్యేకమయిన సంఘంలోనే ఉపాధ్యాయులు చేరవలెనని చెప్పడం వారికి ఉన్నటువంటి ఫ్రీడం ఆఫ్ ఎసోసియేషనును సంకుచితపరచడం మాత్రమే అవుతుంది రాజ్యాంగ చట్టంరీత్యా ప్రజలకు దఖలుచేయబడిన హక్కులను సంరక్షించవలసిన ప్రభుత్వం వాటిని హరించడానికి చేస్తున్నటువంటి ప్రయత్నాన్ని సభలో ఉన్న ప్రతి ఒక్కరూ గూడ ప్రతిఘటించారు ఒక రకమయిన తరహా ఉద్యోగస్థులు వారి ఇష్టంవచ్చినట్లు సంఘాలను పెట్టుకొనడానికి అవకాశమున్నదా? లేదా అనే ఒక విషయాన్ని మాత్రమే ప్రభుత్వం నిర్ణయించవలసి ఉన్నది అంతేకాని ఒక ప్రత్యేకమయి సంఘంలోనే వారు చేరాలని ప్రభుత్వం నిర్బంధించరాదు ఉపాధ్యాయులకు సంబంధించినంతవరకు వారు సంఘము పెట్టుకోవచ్చు కాని ఫలానారకమయిన సంఘంలో మాత్రమే చేరాలని నిర్దేశించడం వారి స్వాతంత్ర్యాన్ని సంకుచితపరచడం మాత్రమే అవుతుంది ఒకప్పుడు దేశంలోని ప్రతి ఒకనికి వాక్స్వాతంత్ర్యం ఉండాలని సభాస్వాతంత్ర్యం కావాలని, భావస్వాతంత్ర్యం కావాలని చెప్పిన పెద్దలే యీ అభివృద్ధినిరోధక విధానాన్ని అవలంభించడం ఆశ్చర్యం కలుగజేస్తోంది అధికారంలో ఉన్న ఈ నాయకులు పౌరులకున్న హక్కులను సంకుచిత పరచడం సరయినదికాదు కాన్స్టిట్యూషనులోని 19–1–ఇ ఆర్టికలుకు వ్యతిరేకంగా ఉన్నది ఈ పద్దతి దీనిని ప్రభుత్వం పునరాలోచించవలెనని కోరుతున్నాను హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా జరిగిందని కొందరు మిత్రులు చెప్పారు అటువంటి దుస్థితి ఈ నాడు ఎందుకు ఏర్పడవలసి వచ్చింది? ఇది నిజంగా విచారపడవలసిన పరిస్థితి ప్రజలకు ఏ విధమయిన ఉపేక్ష ఇవ్వవలెనని మనం మొదటినుంచి కోరుతున్నామో అటువంటి స్వేచ్ఛను అరికట్టడానికి ఎందువలన ప్రభుత్వమీ ప్రయత్నంచేస్తున్నదో తెలియడంలేదు కోర్టుకపోయి తీర్పుతెచ్చుకొని దానిని ప్రభుత్వానికి చూపి అమలుచేయండి అనిచెపితే తప్ప ఇంకోమార్గంలేని పరిస్థితి ఏర్పడినట్లయితే, ఎన్నో సంవత్సరాలు తపస్సుచేసి అద్వితీయమయిన త్యాగంచేసి సంపాదించుకున్న స్వాతంత్ర్యం నిష్ప్రయోజనం అని విచారిస్తున్నాను అధికారం ఉపయోగించి ప్రజలకున్నటువంటి ఫ్రీడం ఆఫ్ ఎసోసియేషనును ఎబ్రిడ్జి చేయడానికి ఏ రకమయిన చట్టమును తీసుకునివచ్చినా, ఏ రకమయిన ఉత్తర్వులు జారీచేసినా అవి చెల్లవు ఉపాధ్యాయులనేవారు ఏదయినా సంఘంలో చేరినట్లయితే వచ్చే ఉపద్రవం ఏమిటి? అది అర్థంగాకుండా ఉన్నది ఉపాధ్యాయులు ఏ సంఘం పెట్టుకున్నప్పటికీ, ఎన్ని సంఘాలలో చేరినప్పటికీ వారి హక్కులను కాపాడ్డం కోసం వారి అవసరాలను తీర్చుకొనడంకోసం వారికి కావలసిన సౌకర్యాలు, సదుపాయాలు సమకూర్చడంకోసం, వారి ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అభ్యుదయంకోసం చేస్తున్న ప్రయత్నమది

అటువంటి ప్రయత్నాన్ని అరికట్టడానికి ప్రభుత్వం జారీచేస్తున్న ఉత్తరువుల ఉద్దేశ్యమేమిటి? ఈనాడు ఉపాధ్యాయులకు చాలా అన్యాయాలు జరుగుతున్నది వారిలో చాలా ఆందోళన ఉన్నది జీతాలు తక్కువ, పనిచేసే పరిస్థితులు బాగాలేవు విద్యార్థుల సంఖ్య పెంచినందువల్ల కొందరు ఉపాధ్యాయులు వారి వృత్తి ఉపాధులను కోల్పోవటము జరిగినది ఇటువంటి ఇబ్బందులను వారు ఎదుర్కొంటున్నప్పటికి వాటికితోడుగా వారి సభా స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి మీదు మిక్కిలి యీ ప్రయత్నము జరుగుతున్నది కొన్నిచోట్ల ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యమున్నప్పటికీ రాజకీయమైనటువంటి స్వాతంత్ర్యములేదనీ, భావస్వాతంత్ర్యం లేదనీ, ఫ్రీడమ్ ఆఫ్ ఎసోసియేషన్ లేదనీ విమర్శిస్తున్నటువంటి వారే ఇలా చేస్తున్నారు అయితే ఉపాధ్యాయులకు సంబంధించినంతవరకు వారికి ఆర్థిక స్వాతంత్ర్యము ఎలాగూలేదు ఫ్రీడమ్ ఆఫ్ ఎసోసియేషన్ కూడ వారికి యీయనటువంటి పరిస్థితి కల్పించడము న్యాయమైనకాదు ఉపాధ్యాయులు వారి హక్కులకొరకు పోరాడే అవకాశము లేకుండా, వారి అభివృద్ధికోసము వారి ఆర్థిక వైజ్ఞానిక వికాసముకోసము పనిచేసే అవకాశము లేకుండా, ఫలానా సంఘములలోనే చేరాలని చెప్పడము సరైనదికాదు ఫలానా పార్టీలో చేరినట్లయితేనే ఈ దేశంలో ఉండటానికి అవకాశముంటుందని చెప్పడం అవుతుంది ఈ విధముగా చేసినట్లయితే దేశంలో స్వాతంత్ర్యమనేది లేదనే విషయము మనము స్పష్టముగా తెలుసుకోగలుగుతాము టీచర్స్ ఉపాధ్యాయులకు ఒకవంక సంఘములను ఏర్పాటు చేసుకొనే హక్కు కలుగచేస్తూ మరొకవంక మీరు ఒక ప్రత్యేక సంఘములోనే చేరవలెనని నిర్బంధము చేసినట్లయితే వారు సంఘము ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను పూర్తిగా రద్దుచేసినట్లవుతుంది ఉపాధ్యాయులు వారి ఇష్టమువచ్చిన సంఘములో చేరటానికి అవకాశము లేకుండా చేయడమువల్ల ప్రభుత్వము నిర్దేశించిన విధానాన్నే అనుసరించవలెనని ఆదేశించినట్లవుతుంది దీని వెనకాల ఒక రాజకీయమనే కారణమున్నదా, లేక ఒక సంకుచితమైనటువంటి అభిప్రాయమున్నదా, లేకపోతే పౌర స్వాతంత్ర్యమంటే ఏమో అర్థము చేసుకొనకుండా ముందుకు పోతున్న పరిస్థితి ఉందా అనే విషయమును గురించి నేను స్పష్టముగా చెప్పలేకుండా ఉన్నాను ఒక వేళ ఈ మూడు కారణములు ఉండవచ్చు ఉపాధ్యాయులకు ఫ్రీడమ్ ఆఫ్ ఎసోసియేషన్ అనేది యివ్వడమా అనే ప్రశ్నలేదు సంఘాలను ఏర్పాటు చేసుకొనే హక్కు వారికి ఉన్నది అటువంటప్పుడు ఎన్ని సంఘములున్నప్పటికి ప్రభుత్వం ఏ ఏ సంఘాన్ని రికగ్నైజు చేయాలి అనే అధికారమును వారు తీసుకొన్నట్లయితే అర్థము ఉండవచ్చు, సబబు ఉండవచ్చు కాని ఫలానా సంఘములో మాత్రమే చేరాలని ఇంకొక సంఘములో చేరడానికి వీలులేదని చెప్పినట్లయితే అది సక్రమ విధానముకాదు కాన్స్టిట్యూషన్ లో మనకు ఇచ్చినటువంటి స్వాతంత్ర్యమును అపహరించడానికి చేస్తున్న ఒక ప్రత్యక్ష చర్యక్రింద దానిని మనము భావించవలసివస్తుంది కాబట్టి ప్రభుత్వ ఉత్తర్వులను పునఃపరిశీలన చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను రాజకీయ స్వేచ్ఛ కావాలని కోరుతున్నప్పటికీ, మన యిష్టము వచ్చిన పార్టీలు పెట్టుకొన్నప్పటికి కూడా ఆ పార్టీలు చాలకుండా వాటిలో గ్రూపులు వాటిలో ముఠాలు పెట్టుకొని తగాదాలు పడుతున్నటువంటి మనము, "తమ సంఘాన్నికి తాము ఏర్పాటుచేసుకొని తమ అభివృద్ధికోసము పాటుపడతాము" అని చెబుతున్నా ఉపాధ్యాయుల స్వేచ్ఛను అరికట్టడానికి ప్రయత్నము చేయడము ఎంతవరకు న్యాయముగాఉన్నదని అడుగుతున్నాను ప్రభు

త్వములో ఉన్న పెద్దలు దీనిని ఆలోచనచేయాలి ఈనాడు ప్రభుత్వము అవలంబిస్తున్నటువంటి విధానము ఎటువంటిది? ఏదైనా ఒక ఫ్యాక్టరీ ఉన్నట్లయితే ఆ ఫ్యాక్టరీ మేనేజిమెంటు కార్మికుల స్వేచ్ఛను అరికట్టడానికి, వారి పోరాడగలిగే శక్తిని [illegible] కార్మికులు ఫలానా సంఘములో చేరాలని నిర్బంధించి, పోటీ సంఘాల ఏర్పాటు చేం[illegible] [illegible] ప్రభుత్వమే కూడా ఆ విధముగానే యున్నది ప్రభుత్వమనే కర్మాగారం [illegible] మేనేజిమెంటువారు వారి క్రింద పనిచేస్తున్నటువంటి ఎంప్లాయీస్ [illegible] ఒక సంఘాన్ని రుద్ది దానిలోనే చేరవలెనని చెప్పినట్లయితే ఇది దేశాన్ని వెనుకకు తీసుకొని పోవడమే అవుతుందికాని పురోగమనము కాదు ఆ విధంగా అభివృద్ధిని ఆటంకపరుస్తున్నారు వెలుగును చూడలేక పోతున్నారు స్వాతంత్ర్యమును ఇవ్వలేక పోతున్నారు స్వాతంత్ర్యమును సంపాదించిన యోధులమని చెప్పుకొనేటటువంటి మంత్రులు దేశంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల స్వేచ్ఛను అరికట్టడానికి చేస్తున్నటువంటి ప్రయత్నమే అని వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను ఒకవంక కాన్స్టిట్యూషన్ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సభా స్వాతంత్ర్యమును రైట్ ఆఫ్ అసోసియేషన్‌ను గ్యారంటీ చేస్తున్నప్పటికీ కూడా దానిని ఉల్లంఘించి ఒక ఆర్డరును ప్రవేశపెట్టి ఉపాధ్యాయులను బాధపెట్టడం మంచి పద్ధతి కాదు ఇప్పటికే అనేకరకములైన ఫిర్యాదులు వస్తున్నాయి తూర్పు గోదావరి జిల్లాలో, పశ్చిమ గోదావరి జిల్లాలో, కృష్ణా జిల్లాలో ఫలానా సంఘములో చేరినవారికి మాత్రమే ప్రమోషన్లు ఉంటాయి, లేకపోతే లేవు అని చెప్తున్నట్లు వింటున్నాము దీనిని గురించి ప్రభుత్వము సరైన విధానము అవలంబించాలి రాజకీయమైనటువంటి నిజాయితీను తీసికొని ఉన్నట్లయితే ఏ సిద్ధాంతము పునాదిగా నిలబడినామో దానిపైన మనకు విశ్వాసమున్నట్లయితే దానిని స్ఫురణకు తెచ్చుకొనినట్లయితే ఉపాధ్యాయుల స్వాతంత్ర్యాన్ని గుర్తించి వారికిష్టమైన సంఘములను వారు ఏర్పాటుచేసుకొని వారి హక్కులను వారు కాపాడుకోవడానికి అనువైన పరిస్థితులను ప్రభుత్వము కల్పించాలి కళాశాలలో, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఒక విధమైన క్రమ శిక్షణను ఏర్పాటు చేయవచ్చు ఆ నిబంధనలకు అనుగుణమైన ఆశయాలుగల సంఘములను రికగ్నైజు చేస్తామని చెప్పవచ్చు కాని ఫలానా సంఘాలలో మాత్రమే చేరాలని నిర్ణయము చేయడానికి వీలులేదు ఆ రకమైన నిర్ణయం చేయుట, సంఘాలు పెట్టుకొనకూడదని ప్రభుత్వం నిర్ణయం చేసి [illegible] లేదా ప్రభుత్వం తాలూకు జేబుసంస్థలను తయారు చేయటం అవుతుంది ఇటువంటి సంఘాలను నిర్మించటానికి ప్రభుత్వం ప్రయత్నంచేస్తే దేశంలో స్వాతంత్ర్యం నిరర్థకమై పోతుంది స్వేచ్ఛ పేరుతో, స్వాతంత్ర్యం పేరుతో, సమానత్వం పేరుతో, దానికి వ్యతిరేక పరిస్థితులు కల్పించినవారమవుతాము అని మనవిచేస్తూ తిరిగి దీనిని గురించి ప్రభుత్వం ఆలోచించవలెనని కోరుతున్నాను లేకపోతే ఉపాధ్యాయులలో అసంతృప్తి పెరుగుతుంది ఈ వాతావరణం దేశంలో పెరిగితే యిది ప్రతి ఒక్కరికీ వ్యాపించి, అందరికీ యిటువంటి స్వాతంత్ర్యాన్ని అరికట్టే ప్రయత్నం ప్రభుత్వంచేస్తున్నదనే అనుమానం ప్రబలుతుంది అటువంటి పరిస్థితివలన దేశంలో ఆందోళన, అలజడ బయలుదేరడానికి అవకాశం కలుగుతుంది కాబట్టి ప్రభుత్వం దీనిని గురించి ఆలోచించి తక్షణమే ఈ జి ఓ ను ఉపసంహరించమని తమ ద్వారా ప్రభుత్వమునకు విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ బసవమానయ్య: అధ్యక్షా, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సంఘములు స్థాపించుకొనుటకు జీ. ఓ. నెం. 2130 తేదీ 12–9–56 ప్రకారము విధింపబడిన ప్రతిబంధకమును తొలగించుటకు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు తెచ్చిన తీర్మానమును గురించి శ్రీ రత్నసభాపతిగారు, శ్రీ రామమూర్తిగారు తెలిపిన విషయాలను బట్టి, ఇది ముఖ్యమైన తీర్మానమని సభ్యులకు గోచరిస్తున్నది. ఉపాధ్యాయులు, తమ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక యిబ్బందులు, పాఠశాలలకు సంబంధించినటువంటి ఇబ్బందులు దూరము చేసుకొనుటకు భారత రాజ్యాంగ విధానం ప్రకారం ప్రాథమిక హక్కు వున్నది. అటువంటి ఫండమెంటల్ రైటుకు అభ్యంతరం ఎందుకు పెట్టాలి? ఈ జీ. ఓ. ననుసరించి ఫలానా సంస్థలలో చేరకూడదని, ఫలానా వాటిలో చేరవచ్చునని ప్రభుత్వ అధికార్లు ఇచ్చిన ఆర్డర్లు గౌ. సభ్యులు వినిపించారు. ప్రభుత్వం ఇచ్చిన జీ. ఓ. కాన్‌స్టిట్యూషన్‌కు విరుద్ధమని హైకోర్టువారు తీర్మానించిన తరువాత, ఇంక ఏమాత్రం సందేహం వుండదు. హైదరాబాదులో నిజాం ప్రభుత్వం ఉన్నప్పుడు ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌లో ఉన్న టీచర్సును ఏమీ అనలేదు. వారు ఏవైనా సంఘాలు, సంస్థలు పెట్టుకుంటే పోలీసువారు రిపోర్టు ఇచ్చి వారిని కష్టపెట్టేవారు. కాని అప్పటికీ ఇప్పటికీ భేదం ఏమంటే, ఈ ప్రజా ప్రభుత్వములో పెట్టే బాధలు కనపడవు. అప్పటి కాలంలో వారు పెట్టే బాధలు సూటిగా తెలిసేవి. కాని వారికి చేసేది ఏమీ లేదని తెలుసు. మన మంత్రులు తమ విజ్ఞానాన్ని చూపెట్టి, ఏవో కారణాలు చెబుతూ పరోక్షంగా పెట్టే బాధలు చాలా వున్నవి. ఇప్పుడు మనవద్ద ఉన్న సమస్యపై కోర్టులు కూడా తీర్మానించాయి. కాన్‌స్టిట్యూషన్‌లో స్పష్టంగా హక్కు నిర్వచింపబడి యున్నది. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వంవారు తప్పక ఒప్పుకొని ఆ జీ. ఓ. ను రద్దు చేయాలి. ఉపాధ్యాయుల సంఘాలు ఏవిధమైన రాజకీయ సంస్థలు కావు. వారి జీతాల విషయం వారి అవసరాల విషయాల విషయం, సంఘాలు పెట్టి కాని తెలుపుకొనుటకు అభ్యంతరం ఏమిటి? ప్రభుత్వంయొక్క చెప్పు చేతల్లో వున్న సంస్థలకే అనుమతి యివ్వటం, మెంటల్ రిజర్వేషన్ అని అనుమానం వేస్తుంది. ఈ అనుమానానికి ఎందుకు తావు ఇవ్వాలి? ఈ విషయం దీర్ఘంగా ఆలోచించి కాన్‌స్టిట్యూషన్ ఇచ్చిన హక్కును ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కలుగ చేయాలని, వారియొక్క సాంఘిక, ఆర్థిక ఇబ్బందులు దూరము చేసుకొనుటకు సంఘాలు పెట్టుకొనేందుకు అవకాశం ఇవ్వాలని, దీనిని గురించి గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ ఆలోచించి సహృదయంతో ఇంతకుముందు తీర్మానం ఒప్పుకొన్న ప్రకారం దీనిని కూడా ఒప్పుకుంటారని భావిస్తున్నాను. ఇందులో పైసలు తక్కువ వస్తాయని గోపాలరెడ్డిగారు భయపడ నక్కరలేదు. ఇది భుమ్యాక పట్టు, మకరపట్టు, ఏ పట్టుకూ సంబంధించినదికాదు. చిన్నవిషయం. కాబట్టి ఆలోచించి దీనిని ఒప్పుకోవలెనని హృదయపూర్వకంగా ప్రార్థిస్తూ బలపరుస్తున్నాను.

* శ్రీ టి. జాలయ్య (గుంటూరు) —అధ్యక్షా, ఈ ఉపాధ్యాయుల విషయం మాట్లాడుతానని కోరినంతనే నాకు అవకాశం యిచ్చినారు. శ్రీ ఎల్లం[illegible] దారెడ్డిగారు, బసవమానయ్యగారు, శ్రీ రామమూర్తిగారు చెప్పిన విషయాలు చూస్తే ఏమి పుట్టి మునిగిపోయిందో అనిపిస్తుంది. ఉపాధ్యాయులు మానవులు కాదా అని, ఆకాశమంతా విరిగి క్రింద పడినట్లు మాట్లాడారు. న్యాయంగా చూస్తే ఆ జీ. ఓ. లో ఏమి ఉన్నది? టీచర్సు యూనియన్‌లో చేరాలంటే గవర్నమెంటు పర్మిషన్ తీసుకొని చేరాలని ఉన్నది. అంటే వారి యిష్ట ప్రకారం చేయకూడదని దాని

ఉద్దేశం నేను మునిసిపల్ ఛైర్మన్‌గా చేశాను కనుక ఉపాధ్యాయుల సంగతి నా అనుభవంలో తెలుసు పిల్లలకందరికి మస్తరు వేశేస్తారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —మీ ఫ్యాక్టరీలో కార్మికులు సంఘాల్లో చేరదలచుకుంటే మీ పర్మిషన్ తీసుకొని చేరమంటున్నారా ?

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) —ఫ్యాక్టరీ, ప్రభుత్వం ఒకటే నంటారా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —అంతకంటే అధ్వాన్నంగా ప్రవర్తిస్తున్నది

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —ఆర్డర్, ఆర్డర్

శ్రీ టి జాలయ్య —ప్రభుత్వమునకు, ఫ్యాక్టరీకి తేడా ఉన్నది ఫ్యాక్టరీ వ్యక్తి పరము ఏదైనా దుర్మార్గము జరిగితే ఒక్కనికే నష్టము ప్రభుత్వమయితే వ్యక్తికంటే ఎక్కువ జాగ్రత తీసుకొనవలసి యున్నదని నా అభిప్రాయం దుర్మార్గులను చేరనిస్తే అందరికీ నష్టం కాబట్టి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించాలి పాఠశాలల్లో మస్టర్లు ఎక్కువ వేయించి ఉపాధ్యాయులను పెంచుకుంటారు హెడ్‌మాస్టర్ ఉంటాడు మేనేజమెంట్‌కు డబ్బు తీసుకుంటారు టీచర్లకిచ్చే జీతాల విషయంలో వాళ్లల్లో వాళ్లకు ఎన్నో తగాదాలు ఉంటాయి ఇప్పుడు కొత్త జి ఓ ప్రకారం పిల్లల సంఖ్య పెంచారని, ఎక్కువ మందికి చదువు చెప్పవలసి వస్తుందని, ఉపాధ్యాయులు సంఘాలు పెట్టుకొని ఆందోళన చేయాలని చూస్తున్నారు తమకిచ్చిన జీతం తీసుకొని విద్య బోధించాలనే ఉద్దేశంతో యీ సంఘాలు పెట్టుకొన్నవి కావు దురుద్దేశంతో యీ సంఘాలు పెట్టుకుంటున్నారు కనుక అటువంటి సంఘాలను అరికట్టకపోతే ప్రభుత్వం తప్పు చేసినట్లవుతుంది అందువల్ల ప్రభుత్వం తగిన చర్య తీసుకొన్నది ఒక దుర్మార్గం నడుస్తూంటే దానిని వెంటనే అరికట్టుట ప్రభుత్వ ధర్మం ఇది ప్రజా ప్రభుత్వం కనుక వెంటనే చర్య తీసుకొని ఈ దుర్మార్గాన్ని అరికట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందించ వలసియున్నది

మన గౌ సభ్యులు ఎల్లమందారెడ్డిగారు ఎన్నో జి ఓ లు చూపించారు వాస్తవమే హైకోర్టు తీర్పు కూడా ఉండవచ్చును ఆ తీర్పు ఎట్లా వచ్చింది ? మన వాదనను బట్టి, అవతల గవర్నమెంటు ప్లీడరు లేకపోతేనూ, ఆ విధంగా వచ్చియుండవచ్చును మున్సిఫ్ కోర్టులో ఒక కేసు ఉండి దానికి వకీలు హాజరుకాక వాదన లేకపోతే, మున్సిఫ్ డిక్రీ యిస్తాడు అది న్యాయమా ? హైకోర్టుకు అప్పీలు ఉంటుంది హైకోర్టుమీద సుప్రీం కోర్టు ఉంది కాబట్టి జి ఓ లో ఏదైనా పదభేదము ఉంటే మార్చుకోవచ్చును పద భేదము మీద హైకోర్టులో తీర్పు యివ్వవచ్చునుగాక దానిని సవరించుకొంటాము మానవులముగనుక లోపాలు ఉండవచ్చును వాటిని సరిదిద్దుకొని సక్రమంగా చేసుకొందాము ఇప్పుడు ఈ జి ఓ ను ప్రభుత్వం సక్రమంగా చేసిందని, దీనిని ఉపసంహరించ నవసరం లేదని నేను మనవి చేస్తున్నాను నాకు ఈ అవకాశము యిచ్చినందుకు అధ్యక్షులవారిని అభినందిస్తూ విరమిస్తున్నాను

శ్రీ బి ధర్మభిక్షం (నక్రేకల్) —అధ్యక్షా, ఉపాధ్యాయుల సమస్యమీద ఇవాళ ఒక తీర్మానము ప్రవేశ పెట్టబడింది నాకు 1940-41 సంవత్సరపు రోజులలో తాపీ ధర్మారావుగారు

"కాగడా" అన్న పత్రికలో వ్రాసిన ఒక వ్యాసము జ్ఞాపకము వస్తున్నది "బ్రతుకుతెరువు లేనివాడికి బడిపంతులు" అన్న వ్యాసం వారు వ్రాశారు మనకు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కూడా మన ఉపాధ్యాయుల పరిస్థితి అదేవిధముగా ఉన్నది మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, యీ ప్రభుత్వం ఉపాధ్యాయుల కష్టసుఖాలు గురించి ఆలోచించిందా అంటే లేదు ఉపాధ్యాయులు ఒక సంఘంగా ఏర్పడి తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తుంటే వారు ఏదో దురుద్దేశంతో ప్రవర్తిస్తున్నారని అంటున్నారు వారు తమ కష్టాలను చెప్పుకొంటుంటే, వారు చెడుమార్గంలో నడుస్తున్నారంటున్నారు ప్రభుత్వం ఈవిధంగా వారిని గురించి ఆలోచిస్తున్నది ఇది అధ్యాపకుల ఎడల ప్రభుత్వ పాలసీగా కనుపిస్తున్నది ఆనాడు తాపీ ధర్మారావుగారు చెప్పిన ఉపాధ్యాయులయొక్క పరిస్థితులు, యీనాడూ అలాగే వున్నవి మొత్తం భారత దేశములో అధ్యాపకుల పరిస్థితులు ఎట్లా వున్నప్పటికీ, ఆంధ్రప్రాంతంలో మాత్రం వారి పరిస్థితులు ధర్మారావుగారు చెప్పిన విధంగానే ఉన్నవని చెప్పక తప్పదు మన అధ్యాపకులకు జీతాలు ఎగ్రికల్చరల్ లేబరర్సుకు ఇచ్చే జీతాలు కన్నా తక్కువగా వున్నవి వ్యవసాయ కూలీలకు ఇచ్చే జీతాలకన్నా తక్కువగా వున్నవి వ్యవసాయ కూలీలకు ఇచ్చే జీతాలకన్నా కూడా వారి జీతాలు తక్కువగా వున్నవి కాబట్టి అధ్యాపకులు, దొరల పిల్లలకు, పటేల్ పట్వారీల పిల్లలకు చదువు చెప్పటానికి అదనంగా పని చేయవలసి వస్తున్నది వాళ్ళజీతాల సమస్యలు ఉన్నాయి వాళ్ళ ఇళ్ళ సమస్యలు ఉన్నాయి అధ్యాపకుల యొక్క ఆర్థిక, సాంఘిక పరిస్థితులను అభివృద్ధిచేసే విషయం మరచిపోయి, వారిపైన చర్యలు తీసుకోవటమే ప్రధానాశయంగా ప్రభుత్వం పెట్టుకొన్నది అనే విషయము ఋజువు అవుతున్నది సామాన్యంగా అధ్యాపకుల సంఘాలు చాలా బలంగా వున్నాయని అందరికీ తెలుసు ముఖ్యంగా ఆంధ్రలో "టీచర్స్ ఫెడరేషన్" చాలా బలంగా వున్నది టీచర్సు తమ కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావటానికి ఆ సంఘం గట్టిగా ప్రయత్నిస్తున్నది అదే ప్రభుత్వానికి వచ్చిన చిక్కు ఎన్ని ఇబ్బందులు వచ్చినా, సహిస్తూనే అధ్యాపకులు ఉద్యోగాలు చేస్తున్నారు పాఠశాలలలో పిల్లలసంఖ్య తక్కువైతే టీచర్సును తొలగించటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది అసలు అధ్యాపకులు మన దేశానికి ఎంతో అవసరమని యీ ప్రభుత్వం ఎంతవరకు ఆలోచిస్తున్నది అన్నదానిమీద నాకు ఒక రకమైన అనుమానము వున్నది ఎందుకంటే రెండవ పంచవర్ష ప్రణాళిక జయప్రదం కావాలన్నా, మన దేశానికి కావలసిన టెక్నికల్ హేండ్స్ తయారు కావాలన్నా మనకు విజ్ఞాన వేత్తలు దొరకాలన్నా, మనం ఎడ్యుకేషన్ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకోవలసి యుంటుంది కాబట్టి అన్ని డిపార్టుమెంట్లు కన్నా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు చాలా అవసరమైన డిపార్టుమెంటు అని, దానికి అవసరమైన డబ్బు మనంబడ్జెటులో ఎంత కేటాయించినా నష్టము లేదని, నేను గట్టిగా ఈప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను ఇటువంటి విద్యనునేర్పుతున్నటువంటి అధ్యాపకుల యొక్క సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ఆలోచించకుండా, వారిపైన చర్యలు తీసుకోవటానికి ప్రయత్నించటం చాలావిచార కరము హైకోర్టు చేసిన నిర్ణయమును ధిక్కరించుటకు మన ప్రభుత్వము పూనుకుంటున్నది హైకోర్టు తీర్పుల ధిక్కారణకు యీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నన్నది ఒక గౌరవ సభ్యుడు "హైకోర్టులో మా ప్రభుత్వ న్యాయవాది లేకపోవటంవల్ల అట్లా జరిగింది" అని చెప్పటం జరిగేది హైకోర్టులో ఒక రూలింగ్

పార్టీకి వున్న గౌరవం ఇది "టీచర్సు ఫెడరేషన్ వారు దేశానికి నష్టదాయకంగా ఉన్నారు, దురుద్దేశంతో వారు మూవ్‌మెంటు నడుపుతున్నారు," అని ఈ ప్రభుత్వం నిరూపణ చేయగలిగి వున్నట్లయితే, హైకోర్టువారు "ఇటువంటి సంస్థ వుండవలసింది కాదని, ఇది దేశానికి ద్రోహం కలిగించేదని" తీర్పు ఇచ్చేవారు ఆ విధంగా హైకోర్టు తీర్పు ఇవ్వలేకపోయింది చట్టరీత్యా కాన్‌స్టిట్యూషనల్‌గా టీచర్సు సంఘం ఏర్పాటు చేసుకోటానికి హైకోర్టు అంగీకరించింది కాని ఈ ప్రభుత్వం కోర్టు తీర్పుల ధిక్కారణకు పూనుకుంది ప్రభుత్వమే కోర్టు నిర్ణయముల ధిక్కారణకు పూనుకుంటే, దేశంలో చట్టములంటే, కాన్‌స్టిట్యూషన్ అంటే గౌరవం సన్నగిల్లుతుందని చెప్పదలచుకున్నాను కోర్టు తీర్పులను అంగీకరించటం, చట్టాలను, కాన్‌స్టిట్యూషన్‌ను గౌరవించటం, వాటిని ధిక్కరించినవారిని శిక్షించటం ప్రభుత్వ ధర్మము అటువంటి ప్రభుత్వమే కోర్టు తీర్పుల ధిక్కారణకు పూనుకోవటం చాలా విచారకరమైన విషయము సామాన్యంగా గ్రామాలలో దేశముఖ్‌లు, హైకోర్టు లాండ్ పొజిషన్ విషయంలో ఏమి నిర్ణయాలు చేసినా "హైకోర్టు నిర్ణయంతో మాకు సంబంధం లేదు, ఆ భూమిని సాగు చేసుకుందాము" అని చెప్పి హైకోర్టు చేసిన నిర్ణయాలను ధిక్కరించటం జరుగుతూ వుంటుంది ఇదే విధముగా యీ ప్రభుత్వమే చేస్తుంటే, ప్రజా సంస్థలకు, ప్రజలు తమ కష్టాలు చెప్పుకొనే అవకాశము ఎక్కడ వున్నది? ఇటువంటి అక్రమాలు జరుగుతున్నప్పుడు, ఇందుకు తీర్పు చెప్పేవారు ఎవరు అన్న సమస్య ఒక పెద్ద తీవ్రమైన సమస్యగా మా ముందుకు వస్తున్నది కాబట్టి తిరిగి ఈ సమస్యను హైకోర్టుకు తీసుకువచ్చే బదులు, యీ ప్రభుత్వం సగౌరవంతో, సక్రమముగా తమ "జి ఓ" ను విత్‌డ్రా చేసుకోవడము చాలా అవసరమని చెబుతున్నాను ప్రభుత్వం జారీ చేసిన జి ఓ చాలా ప్రమాదకరమైనది అదే టీచర్సుయొక్క ప్రాథమిక హక్కులను నిర్లక్ష్యము చేస్తున్నది ప్రభుత్వముయొక్క యీ విధానము ఒక్క టీచర్సు ఫెడరేషన్‌కు మాత్రమే పరిమితమై ఉండదు N G O's యొక్క టీచర్సు యొక్క, క్లర్కులయొక్క, చప్రాసీల యొక్క హక్కులను కూడా ప్రభుత్వము నిర్లక్ష్యం చేయటానికి పూనుకొంటుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ జి ఓ ను విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను

ఇప్పుడు తెలంగాణాకు కూడా extend చేస్తున్నారు ఆంధ్రలో ఉన్న చట్టాలన్నీ తెలంగాణాలో extend అవుతాయని ఒక అమెండుమెంటు తేబోతున్నారు గవర్నమెంటు G O లన్నీ రేపు తెలంగాణాకు కూడా extend ఔతాయి అన్నది స్పష్టము అవుతున్నది ఇప్పుడిప్పుడే తెలంగాణాలో టీచర్సు సంఘాలు పెట్టుకొంటున్నారు వారి కష్టనష్టాలు తెలుపుకొనుటకు సంఘాలను ఏర్పాటు చేసుకుంటున్నారు వారి కాన్ఫరెన్సులన్నీ ఈనాడు మంత్రిగారి అధ్వర్యముక్రిందనే నడుస్తున్నవి రేపు ఆ G O యీ ప్రాంతానికి కూడా వర్తింపచేస్తే ప్రమాదము వున్నది "మీరు, మాకు వ్యతిరేకంగా నడుస్తున్నారు" అని చెప్పి వారు సంఘాలు పెట్టుకోకుండా చేయటానికి ఆ G O ద్వారా ప్రయత్నింపవచ్చును కాబట్టి అటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ఉండేటట్లు చూడవలసి వున్నది

నేను విద్యాశాఖ మంత్రిగారిని ఒకటే కోరుతున్నాను దేశమునకు అధ్యాపకులయొక్క అవసరము ఎంత వున్నదో గుర్తించి, వాళ్ళ జీతాలను పెంచటానికి, వాళ్ళ సమస్యలను పరిష్కరించ

టానికి వాళ్ళ ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్నటువంటి G O లను విత్‌డ్రా చేసుకోవటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను కాబట్టి మన విద్యాశాఖ మంత్రిగారు ఈ తీర్మానము గురించి చాలా జాగ్రత్తగా ఆలోచించి, వారు విడుదల చేసిన G O ను విత్‌డ్రా చేసుకొంటారని ఆశిస్తూ, నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను

శ్రీ యత్ లక్ష్మణదాసు —అధ్యక్షా, శ్రీ వెంకటేశ్వర్లుగారు ఇవాళ ఈ తీర్మానము ఎందుకు తీసుకువచ్చారో నాకు అర్థం కావటం లేదు ఇప్పుడు సభ్యులు చెప్పిన విషయములు ప్రభుత్వము విడుదలచేసిన G O లో ఎక్కడ వున్నవి ? టీచర్సుఏ ఎసోసిఏషన్‌లోను చేరకూడదనే విషయం, ఆ G O లో ఎక్కడా లేదు " డిస్ట్రిక్ట్‌బోర్డు టీచర్సు వాళ్ళ స్పెషల్ ఆఫీసర్సు యొక్కగాని లేక డిస్ట్రిక్టుబోర్డ్ ప్రసిడెంటుయొక్క గాని అనుమతితీసుకొని, యూనియన్‌లో చేర వచ్చును " అన్న దానిని ఇక్కడ పెద్ద సమస్యగా తీసుకొనివచ్చి, ' డెమాక్రసీకి భంగం కలుగ జేస్తున్నారు " అని అనటం చాల పొరపాటు అని చెబుతున్నాను విద్యా సంస్థలలో లేబర్ యూనియన్సు మాదిరిగా టీచర్‌యూనియన్స్ పెట్టటం చాలా పొరపాటు "విద్య ఏ విధంగా అభివృద్ధి పొందించాలి, విద్యను ఏ విధంగా విద్యార్థులకు నేర్పాలి" అనే విషయాల పైన చర్చించు కొనుటకు ఏదైనా ఎసోసియేషన్ ఏర్పాటు చేసుకుంటే, దానిలో మెంబర్సుగా చేరకూడదని ఏ స్పెషల్ ఆఫీసరూ ఆటంక పెట్టడు కాబట్టి ప్రభుత్వం చేసిన యీ G O వల్ల ఏదో పెద్ద ప్రమాదం ఏర్పడిందని, టీచర్సుయొక్క హక్కులకు భంగం కలుగ చేస్తున్నామని అనుకోవటం చాలా పొరపాటు అని నా మిత్రులకు మనవి చేస్తున్నాను ప్రజాస్వామ్యాన్ని అక్షరాలా ఆచరణలో పెడుతున్న దేశం భారతదేశంతప్ప, ప్రపంచంలో మరొకటి లేదనే విషయానికి ప్రతి భారతీయుడు గర్వించాలి కాబట్టి డెమాక్రసీకి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పటం సరైనది కాదు ఇప్పుడు ప్రభుత్వం చేసిన G O లో వున్నది పెద్ద రిస్ట్రిక్షన్ కూడ కాదు ముందుగ పర్మిషన్ తీసుకొని, టీచర్సు ఎసోసిఏషన్సులో చేరాలి అని ప్రభుత్వము అన్నది డిస్ట్రిక్ట్సుబోర్డుసు టీచర్సుకు కొన్ని కాండక్ట్ రూల్సు ఉన్నాయి ఆ రూల్సుకు వ్యతిరేకంగా టీచర్సు పని చేయకూడదు—టీచర్సు ఎసోసిఏషన్, లేబర్ ఆర్గనైజేషన్ కాదు ఏ రాజకీయ పార్టీ కూడ, టీచర్సు ఎసోసిఏషన్స్ పెట్టి తద్వారా తన రాజకీయ వాతావరణమును బలం చేసుకోవాలని అనుకోవటం, దేశానికి చాలా ముప్పుతెచ్చినట్లు అవుతుందని చెబుతున్నాను విద్యా విషయంలో వెనుకబడి వున్న ఈ దేశములో విద్యను అభివృద్ధి చేయటానికి ఎక్కువ విద్యావ్యాప్తి కలిగించటానికి, తగిన ఏర్పాట్లు కలుగ జేయాలి విద్యా వ్యాప్తి కలిగించటానికి టీచర్సుకు మనమంతా తోడ్పడాలి

అంతేగాని "హైకోర్టు తీర్పులకు ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా నడుస్తోంది " అనుకోవటం చాలా పొరపాటు మనము అనేక బిల్లులు pass చేస్తున్నాము ఇనాములకు సంబంధించిన అనేక బిల్లులు మనం pass చేశాము మనము బిల్లులలో వాడిన మాటలను బట్టి హైకోర్టులో వ్యతిరేకమైన తీర్పులు వచ్చాయి ఆ విధంగా తీర్పులు వచ్చినంత మాత్రాన వాటికి abide అయి ఉండాలనటము సరైనది కాదు వారు చేసిన తీర్పులను బట్టి మనం

మార్చుకోవటానికి అవకాశము వున్నది శాసనములు చేసినటువంటి ఈ శాసనసభ యొక్క ఉద్దేశములను గుర్తించి, తీర్పులు రావటవం అవసరము

ఈ విషయము మన వెంకటేశ్వర్లుగారికి కూడ తెలిసే యున్నది మన రాష్ట్రములో ఈనాముల సమస్య వచ్చినప్పుడు కోర్టులు ఏవిధమైన తీర్పులు ఇచ్చాయో, వాటివల్ల ఈనాము రైతులకు జరిగిన అన్యాయములు ఏమిటో కూడ మనకందరకు, ప్రభుత్వానికి కూడ తెలుసు వారి ఇబ్బందులు, అగచాట్లు యీ తీర్పులవల్ల వచ్చినవన్నీ ప్రభుత్వము గుర్తించిమరల Inam Act ను రైతులకు సహాయముగ మార్చక పోయిఉండినట్లయితే, వారంతా ఏ ఇబ్బందులకు గురిఅయ్యేవారో? వారు తిండికి కూడ దిక్కు లేకుండా పోయేవారు ఈనామ్ శాసనమును draft చేయడములో వెంటనే కొన్ని అభిప్రాయ భేదములు వచ్చినందువల్ల కోర్టు వారి తీర్పులు ఆవిధమైన వ్యతిరేక తీర్పులు వచ్చి వుండవచ్చు ఈనాము బిల్లు ఏ విధముగ మార్చటానికైనను ఈ శాసనసభకు సంపూర్ణమైన అధికారము ఉన్నది అందువల్లనే ఆ బిల్లును మరల మార్చటమైనది తద్వారా ఈనాముల సమస్య పూర్తిగ పరిష్కారము అయినది అదే విధముగ యిప్పుడు Teachers Association గా form కావటానికి, అందులో వారు మెంబర్లుగ చేరటానికి పర్మిషను అడగాలని జి ఓ ప్యాసు అయినది అందువల్ల ఆ జి ఓ ద్వారా టీచర్ల హక్కులకు ఏదో ప్రమాదము వున్నట్లు గాని, ప్రభుత్వం వారి హక్కులకు భంగము కలుగ చేయటానికి యీ జి ఓ ను ప్యాసు చేసినట్లుగాని ప్రచారానికి మనము తావు ఇవ్వడము చాలా తప్పు ప్రభుత్వ ఉద్దేశ్యము లో అలాంటిది ఏమీ లేదు ఈ టీచర్లు విజ్ఞానవంతులు మన రాష్ట్రములో ఉన్న విద్యార్థులకు విజ్ఞానము పెంపొందింప జేయ వలసిన ప్రజా సామాన్యములో చేరినవారు వారు Association ఏర్పాటు చేసుకుని, అందులో మెంబర్లుగ చేరటానికి పర్మిషను కోరితే, పర్మిషను ఇవ్వడములో ప్రభుత్వానికి ఎలాంటి వ్యతిరేక అభిప్రాయము కూడ లేదు వారందరి శ్రేయస్సు కోరే Special Officers వారికి తగిన రక్షణ ఇవ్వడానికి ఏర్పాటు చేయబడి యున్నారు Special Officers కు వారు చెప్పుకోవచ్చు, పర్మిషను కోరవచ్చు "ఇదిగో మేము ఈ Association ను form చేసుకొని యున్నాము మేము ఇందులో మెంబర్లుగాచేరటానికి పర్మిషను ఇవ్వండి" అని అడుగ వచ్చు అందులో తప్పేమీ లేదు ఈనాడు టీచర్లకు జీతాలు పెంచడము అనేది ఒక పెద్ద సమస్యగా ఏర్పడి యున్నది వారి జీతాలకును యీ పర్మిషనుకును ఎలాంటి సంబంధములేదు ఈ నాడు మన రాష్ట్ర ప్రభుత్వమే కాదు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడ టీచర్లను ఉన్నత స్థాయిలోకి తేవాలనే ఉద్దేశ్యము కలిగి యున్నవి కాని, వారి నందరినీ ఎందుకు పనికిరాని వాళ్ళను చేయాలని ప్రభుత్వము తలంచడము లేదు ఎంతో కాలముగ టీచర్లు తమ జీతాలను పెంచ వలసిందిగా ఆందోళన చేస్తున్న సంగతి ప్రభుత్వానికి తెలియక పోలేదు ప్రభుత్వము యొక్క ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందువల్లనే వారి జీతాలను పెంచలేక పోయింది ఆర్థిక పరిస్థితి బాగుపడగానే, జీతాలు పెంచవలెననే ఉద్దేశ్యముతోనే ప్రభుత్వము వున్నది విద్యార్థులను విజ్ఞాన వంతులుగా చేయటానికి వ్యాఖ్యాకారకులంటీచర్లే నని ప్రభుత్వానికి తెలియక పోలేదు ఆర్థిక పరిస్థితి బాగు పడగానే టీచర్లను ఉన్నత స్థాయిలోనికి తేవటానికి వెనుకాడదు మనము ప్రజాస్వామ్య ప్రభుత్వము ఏర్పాటు చేసుకుని నడుపు

...నుచున్నాము ప్రజాస్వామ్య విధానమున కనుగుణముగా రాష్ట్రములోని అన్నిరకముల ప్రజల అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నదీ మన కాంగ్రెసు ప్రభుత్వము వారికి అన్ని విధముల హక్కులను India Constitution ఇస్తున్నది మన కాంగ్రెసు ప్రభుత్వము టీచర్లయొక్క హక్కులకు భంగము కలుగ జేస్తున్నదని అనుకోటానికి వీలు లేదు కాబట్టి టీచర్ల జీతముల విషయములో గాని వారియొక్క జీవిత స్థాయిని ఉన్నత స్థితిలోకి తీసుకురావడములో గాని, వారికి పర్మిషను విషయములోగాని ప్రభుత్వానికి ఎలాంటి వ్యతిరేక అభిప్రాయము లేదు గనుక వెంకటేశ్వర్లుగారికి ఇన్నాళ్లు వారు ప్రతిపాదించిన తీర్మానమును ఉపసంహరించుకొనవలసినదిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను ఈ పర్మిషను విషయములో ప్రభుత్వము pass చేసిన జి. ఓ. ను scrap చేసినంత మాత్రాన వారికి లేనిపోని హక్కులు రావు అది ఉన్నంత మాత్రాన వారికి వున్న హక్కులు ఎక్కడికి పోవు కాబట్టి వెంకటేశ్వర్లుగారికి, వారి పార్టీవారికి నేను చేయదలచిన విజ్ఞప్తి ఏమిటంటే ప్రజాస్వామ్యముపట్ల మనకాంగ్రెసు ప్రభుత్వము చేస్తున్నటువంటి నిర్ణయములు ఎలాంటివో గమనించ వలసిందిగా కోరుచున్నాను ప్రపంచములో యీనాడు ఉంటున్న దేశ చరిత్రలు ఒక్కసారి సింహావలోకనము చేసుకుని చూస్తే మన కాంగ్రెసు ప్రభుత్వము ప్రజల క్షేమము ఏ విధముగా కాపాడుతూ వస్తున్నదో తెలుసు కోగలరు ఈవిషయములో మనము గర్వించ దగుదుము మనకు స్వరాజ్యము వచ్చినప్పటినుంచి, కాంగ్రెసు ప్రభుత్వము ప్రజాస్వామ్య విధానము ఏవిధముగ నిర్వహిస్తున్నదో, ప్రజల క్షేమము ఆనాటికానాటిక ఏ విధముగ వృద్ధి చెందుతున్నదో కూడ గమనించ గోరుతాను ఏనాడైనా ప్రజల హక్కులకు యీ ప్రభుత్వము భంగము కలుగ చేసినదా? జిల్లా బోర్డుల పరిపాలన Special Officers ద్వారా ప్రభుత్వము ఏర్పాటు చేసింది వారికి సర్వ హక్కులు ప్రభుత్వము ఇచ్చింది టీచర్లు వారికి ఉన్న కష్ట నిష్ఠూరములను వారితో విన్నవించుకుని పరిష్కరింప చేసుకోవచ్చును Special Officers, టీచర్లను ఏ విషయములో నైన ఆదేశిస్తే, అది టీచర్లు వినే పరిస్థితిలో లేకపోతే, ఇక విద్యా విధానములో పనులు ఏ విధముగ సాగ గలవు? Elementary School Teachers కు జీతాలు చాలడము లేదని అందరు ఆమోదిస్తున్న విషయమే ప్రభుత్వముయొక్క ఆర్థిక పరిస్థితి బాగా లేకపోతే, ప్రభుత్వము మాత్రము ఏవిధముగ టీచర్ల జీతాలు పెంచ సాధ్యమగును? ప్రభుత్వము కూడ చేయవలసిన కృషి అంతా చేస్తూనే వున్నది ఈ నాడు పల్లెలలో ఉన్న Schools యొక్క పరిస్థితులను, ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక దుస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా టీచర్లను రెచ్చకొట్టి, వారిని ఈ విధముగా encourage చేయడమువల్ల టీచర్లను ఇతర రంగముల లోనికి దింపినందున, వారియొక్క జీవితములకు భంగము కలుగటమేగాక Elementary Schools లో విద్యాబోధన కుంటుపడేటట్లు చేయడమే అవుతుంది అంతే కాని వారికి కలిగే ప్రయోజనము ఏమీ ఉండదు ఈనాడు Elementary Schools లో విద్యాబోధన క్రమముగ నడవడము లేదని మన కందరికీ తెలుసు టీచర్లు తమ తమ prospects వృద్ధి చేసుకొనుటకు Associations form చేసుకోకూడదని చెప్పడము లేదు కాని అది ఏరూపములో ఉండాలి అనేదే ప్రశ్న మనలో ప్రతి ఒక్కరికిని పిల్లలు లేక పోలేదు అందరికీ విద్యాబోధన కలగవలసిందే గదా! టీచర్లను రెచ్చగొట్టినట్లయితే పిల్లల విద్యాభివృద్ధి ఏవిధముగ జరుగ గలదో ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను Association

ఏర్పాటు చేసుకోవడము అనేది విద్యావిధానమును వృద్ధి చేయటానికి తగు సలహాలను అందరి టీచర్ల వద్దనుంచి సేకరించుకొని అవి అమలు జరుపుకోటానికి ఇలాంటి Association ఉండాలి కాని, కేవలము జీతము కొరకు Association అవసరము లేదు టీచర్లకు జీతాలు హెచ్చు చేయాలని అంటే, ఇక్కడ ఎసెంబ్లీ వున్నది వారి జీతాలను పెంచే మార్గము ఎసెంబ్లీ చేతులలో ఉన్నది కాని Association ద్వారా వారి యొక్క ఆశయములు నెరవేరవని నమ్మాలి టీచర్లకు జీతాలు పెంచటానికి కాంగ్రెసు ప్రభుత్వము కూడా కోరుతూనే వున్నది ప్రభుత్వముయొక్క ఆర్థిక పరిస్థితి బాగు పడగానే టీచర్లకు జీతాలు హెచ్చు చేయటానికి ప్రభుత్వము సిద్ధముగానే ఉన్నది కాబట్టి యీ తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన వెంకటేశ్వర్లుగారు దీనిని ఉపసంహరించుకుంటారని ఆశిస్తూ విరమిస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, మిత్రులు మాట్లాడుతూ యీ జీ ఓ ఏమంత ప్రమాదకరమైనదీ కాదని అన్నారు మిన్ను విరిగి మీదపడలేదని అన్నారు అసలు అదీ విరిగి మీదపడినట్లయితే, ఆ రోజుననే దీనిని గురించి మనము ఆలోచించవలసిన అవసరమే ఉండేదీ కాదు ఎందుకంటే, మిన్ను విరిగి మీదపడినట్లయితే, దానికింద అందరు హతమైపోయి యుండే వాళ్ళము అప్పుడు చెప్పేవారు ఉండరు వినేవారు అంతకంటే వుండరు మిన్ను విరగలేదు కనుకనే బ్రతికిఉన్న వాళ్ళ సంగతి ఆలోచించుతున్నాము అసలు యిదీ మన India Constitution ఇచ్చిన అధికారము మనకు వాక్ స్వాతంత్ర్యము కావాలని ఎన్నో సంవత్సరాలుగా మన భారత దేశము అంతా పోరాడింది ఆ అధికారము వచ్చింది అందులో వాక్ స్వాతంత్ర్యమునకు అవకాశమున్నదని, సభా స్వాతంత్ర్యము, సంఘ స్వాతంత్ర్యము కూడా ఉన్నదని Constitution చెబుతున్నది Constitution ఇచ్చిన అధికారమును పురస్కరించుకుని సంఘము ఏర్పరుచుకున్న వివిధ వృత్తులవారు ఏ విధముగ వారివారి prospects పెంపొందింప జేసుకొనుచున్నారో, అదే విధముగ ఈ టీచర్లు కూడ ఒక సంఘము ఏర్పరచుకోడానికి వారికి హక్కు ఉన్నది వారు సంఘము ఏర్పరుచుకుంటామని అంటే, దానిమీద ప్రశ్న వచ్చింది ఏ వృత్తుల వారికైనా హక్కులు నిర్ణయించే అధికారము కోర్టుకు ఉన్నది అదీ చివరకు హైకోర్టుదాకా వెళ్ళింది హైకోర్టు టీచర్లకుకూడ హక్కు ఉన్నదని నిర్ధారణ చేసింది ఆ హక్కును అమలు పరచటానికి నిరోధంగా ప్రభుత్వము ఒక Executive Order ఇచ్చింది ఇందాక మిత్రులు కొంతమందీ మాట్లాడుతూ Executive Order ఇచ్చిందని దిగులు పడడము ఎందుకు, అవసరమైతే, ఎప్పుడుపడితే అప్పుడు మార్చుకోవచ్చునని అన్నారు హైకోర్టువారి తీర్పుమీద ప్రభుత్వము యిచ్చిన Executive Order యొక్క అపభ్రంశం ఎవరికి ఆపాదిస్తుందంటే, అదీ ప్రభుత్వానికే ఉంటుంది గాని, హైకోర్టుకు ఉండదు హైకోర్టు మన చేతులలోనే ఉన్నదిగదా అని కొందరికి అభిప్రాయము ఉన్నది ఎందుకంటే కింది కోర్టులో కాకపోతే పైన High Court కు అప్పీలు చేసుకోవచ్చు అనుకుంటున్నారు హైకోర్టుకు అదీ ఒక అప్పీలా, దానికి పైని సుప్రీం కోర్టు ఉన్నదికదా అన్నారు అదీ సుప్రీం కోర్టుకు వెళ్ళినప్పుడు, అదీ యిచ్చిన తీర్పును న్యాయముగ ఒప్పుకోవలసిందేకదా హైకోర్టు ఆర్డరుమీద సుప్రీం కోర్టుకు ఎవ్వరు వెళ్ళలేదు సుప్రీం కోర్టుకు వెళ్ళకుండానే, సంఘము ఏర్పాటు Executive Order

రూపములో ఉండటానికి అవకాశము లేదని ఒక G O ను ప్యాసుచేశారు ఆ జి ఓ ప్యాసుచేసేటప్పుడు అసలు సంఘములు ఉండకూడదు అని చెప్పినట్లయితే అది ఒక విధముగ ఉండేది అది వుండేటట్లయితే permission తీసుకుంటేచాలు అని అన్నారు Permission తీసుకోవాలని అన్నప్పుడు East Godavari District Board యొక్క Special Officer, District Board President ఆయనే, Executive Authority ఆయనే సర్వము ఆయనే నిర్వహిస్తున్నాడు ఆయన వ్రాసింది ఏమిటంటే "మా అనుమతి లేనిదే సంఘములో ఎవ్వరిని మెంబర్లుగా చేర్చుకోకూడదు" అని వ్రాశారు ఆ బోర్డు ప్రజలచేత ఎన్నుకోబడిన సంస్థకాదు, కనుక జిల్లా బోర్డు కార్యక్రమములు నిర్వహించటానికి Special Officer ను ఒకాయనను Executive Authority గా ప్రభుత్వము appoint చేసింది Special Officer క్రింద P A అని ఇంకొక ఆయన ఉన్నాడు జిల్లా బోర్డు కార్య నిర్వహణలో P A గారే సర్వాధికారి అని అందరు అనుకోవడము జరుగుతున్నది ఈ ఇద్దరిలో యీ కార్యక్రమము నిర్వహించేవారు ఎవరు? గుంటూరు జిల్లాలో అప్పుడప్పుడు Teachers సమావేశములు జరుగుతూ ఉంటాయి ఈ సమావేశాలకు జిల్లాలో ఉన్న టీచర్సు లందరు హాజరవుతూనే ఉన్నారు ఒక్కొక్కచోట ఒక్కొక్క గ్రూపు హాజరవుతూ ఉంటారు ఈ సమావేశాలకు ఒక్కొక్క మంత్రిగారు రావడంకూడ ఉంటున్నది మంత్రిగారు రాకపోతే మరొకరు రావడం జరుగుతున్నది టీచర్లు దేనిలో చేరాలన్నా, ఆయన అనుమతి యివ్వాలి Written గా అనుమతి యిస్తే ఆయన ఉద్యోగము పోతుంది లేదా అందరికి అనుమతి యిస్తే ప్రమాదము వస్తుంది కనుక, యీ అనుమతి ఎవరికి యివ్వాలి, ఎవరికి యివ్వకూడదు అని ఆలోచిస్తే, దానికి గాను ఆయనమీద వత్తిడి వస్తున్నది వత్తిడి వస్తున్నప్పుడు ఎవరైతే క్యాంపులపెంట అంటి పెట్టుకుని తిరుగుతూ ఉంటారో వారినందరిని పెట్టుకొని మీటింగులు జరుపుతున్నారు మీటింగులకు మాత్రము రావద్దు అని చెప్పడంలేదు వారందరు మెంబర్లుగానే ఉన్నారు వారిలో ఎవ్వరినీకూడ వద్దు అని చెప్పడములేదు P A దగ్గరకు పెళ్ళి అడిగితే, " Special Officer చెప్పినదానికి మాత్రము నేను ఒప్పుకోటానికి అభ్యంతరములేదు కాని తక్కిన వాటికి నేను ఎట్లా ఒప్పుకుంటాను" అని ఆ P A అంటాడు అనంతపురం జిల్లాలో ఆ విధముగ జరిగింది తూర్పు గోదావరి జిల్లాలోకూడ అట్లానే జరిగింది కాని ఈ విషయము నిర్ణయించేది ఎవరు? దీనికి పర్మిషనుయిస్తే అభ్యంతరము లేదని అన్నారు పర్మిషను యివ్వవలసిన అవసరము ఏమిటి? ఈ రోజులలో కార్మిక సంఘ సంస్థలు ఎన్నో ఉంటున్నవి కార్మికులు, టీచర్లు, ఈ రెండు తరగతులు ఒకటేనన్నారు కాని వారికి ఉండే హక్కులు విషయము ఆలోచిస్తే, ఇద్దరివి సమానమేకాని కార్మికుల వ్యవహారములు పరిష్కారము చేసేటప్పుడు ఉండే పరిణామములు వేరు వారు factories లో కూలీలుగ ఉన్నారు టీచర్లు ఆ విధముగ కాకుండా విద్యా సంస్థలలో ఉద్యోగములు చేస్తున్నారు వీరి యిద్దరి సమస్యలు ఒకటిగా లేకపోయినప్పటికినీ, character లో మాత్రము దాదాపు రెండూ ఒకటిగానే ఉంటుంది, సంఘాలుగా ఏర్పడటానికి ముందుగా

permission తీసుకోవాలంటారు Permission యివ్వమని ఎవరిని అడగాలి ? చిన్నచిన్న సంఘాలు లంటే Centre Classes ఉన్నాయి అసలు ఎవరూ కూడ సంఘాలు పెట్టుకో కూడదు అనలేదు కాబట్టి Centre Classes సంఘాలు పెట్టుకున్నారు ఉయితే ఏ సంఘాలను ఆమోదించ లేదా ? కొన్ని సంఘాలుగా చేరడానికి permission కోరితే permission యివ్వని సందర్భాలున్నాయి ఈ విషయం నాకు బాగా తెలుసును ఎవరైనా యిష్టంలేని వారుంటే వారిని నిర్బంధంచేసేది ఎట్లాగా లని ఆలోచిస్తారు గుంటూరు జిల్లాలో "మంత్రికి మహాసభ" యని అప్పుడప్పుడు జరుగుచూ ఉంటాయి విద్యా మంత్రిగారువస్తే Education Institutions కు సంబంధించిన సభ జరుగ తుంది ఇదివరకు Co operation Minister గారు వచ్చేవారు మంత్రిగారు మారినప్పుడల్లా ఒక్కొక్క మహాసభ జరుగుతూ ఉంటుంది ఈ Co operators అంతా కూడా ఆ మంత్రిగారి వెంట వెళ్ళేవ రు ఆ మంత్రిగారు మాంపాగానే గుంటూరునుంచి తెనాలికి తెనాలినుంచి గుంటూరుకూ మారుతుంది ఇదివరకు గోపాలరెడ్డిగారువస్తే ఒక Avenue ఉండేది ఇప్పుడు పట్టాభిరామారావుగారు వచ్చేసరికి ఆ Group యింకొక మీటింగు ఏర్పాటుచేస్తుంది ఇక Federation అనేది ఉన్నది దానిలోని వారు రెండు మీటింగ లకుకూడా వెడతారు వారు సంఘంగా ఉంటారు మంత్రిగారి వెంట ఢంకా బజాయించ లేదని యిప్పుడు federation మీరు (కన్నెర్ర) కోసం వస్తున్నది అయితే, యిది బజాయింపు కోసమా, ప్రభుత్వాన్ని wheels త్రిప్పనట్లు త్రిప్పడం కోసమా లేక వారి హక్కులకోసమా ? హక్కులకోసం ఉంటే సంఘాన్ని వారి యిష్టంవచ్చినట్లుగా ఉండమనండి, అంటే అట్లా ఉండడానికి అనుమతి కావాలంటారు అనుమతిఎవరిస్తారు ? అనుమతి కోరితే అనుమతించరు 'సంఘ వ్యవస్థలను ఏర్పరచ కొంద' ని Constitution లో ఉన్నది

దానిప్రకారము సంఘం ఏర్పర చుకున్నాంంటే "కాదు కాదు దానికి ఒక G O ఉన్నది మా అనుమతి కావాలి" అంటున్నారు పోనీ 'ఒక్ లక్' ఉయిన ఇవ్వండి, లంటే అదీ ఇవ్వం అంటారు మన Constitution లో అదృష్టవశాత్తో, దురదృష్టవశాత్తో కొన్ని మంచి పనులే జరిగినాయి Constitution లో ఉన్న పరిస్థితికి మనం గర్వించ వలసిందే కాని దానిని అమలు చేయడంలో అభ్యంతరాలు వస్తున్నాయి నేను నిన్నటి బిల్లుపై మాట్లాడేటప్పుడు యిదే సమస్యను ఎదర్కోవలసి వచ్చింది "Writ వేసుకొనే అధికారం వుంది" అనుకుందామంటే సామాన్యంగా పోవడానికి వీలుకాకుండా రూ 100 పెట్టి ఆ door ను close చేసేశారు Teachers ఎవరైనా దాంట్లో వుంటే P A కు యిష్టం లేకపోవడం మూలంగా అక్కడకు వెళ్ళినప్పుడల్లా "మొన్నను రాలేదు కనుక నిన్నటి attendence వేశావు" అని నిర్ణయిస్తాడు ఇది ఏమి పద్ధతో నాకు తెలియదు ఈ విషయం చెప్పుకుందామని ఆఫీసరుగారి దగ్గరకు పోతే 'నేను వినడానికి వీలు లేదు', అంటాడు ఆయన ప్రజాస్వామ్య బద్ధమైన శిక్షాబోర్డులు లేవు అందుకని, ప్రజాస్వామ్య ప్రభుత్వానికే చెబుదామంటే 'చిన్న విషయాలన్నీ

ఏమి చెబుతారు అంటారు ఇదీ మనకు చిన్న సమస్య లాగే కనిపిస్తుంది అవతలవాడి ప్రాణానికి అది అటో, ఇటో తేల్చ వలసిన సమస్య అవుతుంది సంఘంద్వారా పెడితే "నీవు సంఘంద్వారా వచ్చావు, ఆ సంఘానికి మా అనుమతి లేదు, ప్రభుత్వంయొక్క ఆజ్ఞను ధిక్కరించావు కాబట్టి ముందుగా అసలు సమస్యను ఆట్టేపెట్టి సంఘంలో ఎందుకు చేరావో అందుకు Explanation చెప్పుకో, నీమీద చర్య తీసుకుంటున్నాము అంటారు ఇప్పుడు ఒతని గతి ఏమి కాబోతున్నది? ఇట్లా ఆలోచిస్తే పని జరుగదు Writ వేద్దామూఅంటే సరిగా చేతికి జీతము రాదు, వచ్చిన జీతం చాలదు Writ కు 100 రూ లు కావాలి అందువల్ల writ వేయడానికి పోలేడు "తనతోపాటు ఏడిచేవారికి తనకష్టం చెప్పుకుంటే కొంత బాధ తగ్గుతుంది" అన్న విధంగా సంఘంలోని నలుగురితో చెప్పుకోవాలి తప్ప మరేమీ లేదు అది execution లో వున్న లోపం పోనీ తోటివాళ్ళదగ్గరకు పోయి మన బాధలు ఇట్లా ఉన్నాయి ఏమి చేద్దాము అని ఆలోచిస్తే "నీవు వాంట్లో చేరినావు explanation చెప్పుకో, నిన్ను suspend చేస్తున్నాము", అంటారు ప్రభుత్వంవారు,

ఈ మధ్య చాలామంది Teachers ను తీసేసిన సందర్భంలో వారిమీద 'ఈ activities ఆ activities అని పెద్ద లెక్క వ్రాశారు' ఏ activity కూడా లేకుండా వారు ఎట్లాఉంటారు? పోనీ బడిలో activities కల్పిస్తే బాగానే వుండేది అట్లా కల్పిస్తే జీతం చాలదు చాలదని అడిగితే తప్పు ఒక్కొక్క Teacher కు 25 మంది విద్యార్థులు వుండాలని నిర్ణయించారు దీనివల్ల కొన్ని ఇబ్బందులున్నాయి దీనిని మార్పు చేయండి అని అడిగితే—ఒక్కడే అడగాలి ఒక్కడే అడిగితే individual case కాబట్టి త్రోసిపారేశా మంటారు సంఘంగా కలసి అడిగితే సంఘం—గా ఏర్పడడానికి వీలు లేదు సంఘం ద్వారా అడగడానికి వీలులేదు, individual గా అడగడానికి వీలులేదు కోర్టుకు పోదామూఅంటే అక్కడా ఇబ్బందులు ఉన్నాయి ఏ విధంగా చూచినా పౌర హక్కులన్నీ కూడ executive ద్వారా స్వీకరింపబడి, దానిమీద encroachment జరుగుతున్నదని స్పష్టంగా కనిపిస్తున్నదీ అసలు ఇప్పుడున్నటువంటి పరిస్థితి ఏమిటి? ఈ G O ను వుంచినా ఫరవాలేదు రద్దు చేసినా ఫరవాలేదు అని మిత్రులు చెప్పారు "అన్నమైతేనేమిరా మరి సున్నమైతే నేమిరా, అందుచేత ఈ పాడు పొట్టకు అన్నమే పేదమురా' అని యుగంధరుడు చెప్పిన రీతిగా యున్నది ఇంతకూ ఉంచినా తీసేసినా ఒకటే అన్నారు కనుక తీసేయరాదూ! ఎవరికి అభ్యంతరం లేకుండా పోతుంది అట్లాకాదు 'ఉండాలి' అంటారు అంటే దాంట్లో purpose ఉన్నదన్నమాట Teachers ను restrict చేయడమే దీని purpose ఈ విధంగా అధికారాలు, హక్కులు అన్నీ స్వీకరింపబడుతున్నాయి ప్రజాస్వామ్య సంస్థలన్నీ పోతున్నాయి జిల్లా బోర్డులు లేవు జిల్లాబోర్డు మెంబరు ద్వారా చెప్పుకోడానికి వీలులేదు జిల్లా బోర్డు కలెక్టర్ కు చెప్పుకుందామంటే "నేనెక్కడ చూడనయ్యా యివన్నీ వినలేక పోతున్నాను, It has become a nuisance for me" అంటున్నాడు P A లను appoint చేశాము వారికి పోయి చెప్పుకోమంటారు ఆ P.A. లకు ఒక్కొక్క మంత్రిగారు "నీవు

ఈ జిల్లాలో ఫలానా వారు చెప్పిన మాటలు వినక, అంతకు మించి ఎవరి మాటలయినా విన్నావంటే నీ పని పడతాం" అనే సందేశం చెప్పవలసి వుంటుంది ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయంతో ఆ P A వుంటాడు ఇంక ఎక్కడ వెళ్ళినా చెప్పవలసినదేమీ లేదు ఆయన regular గా tours చేస్తుంటాడు ఏ ఊళ్లలో ఎవరికి ఏ అవసరం వుంటే అప్పుడు చెప్పి వాయిదా ఆ ఊళ్ళకు వెళ్ళినప్పుడు వారందరికీ ... చేస్తున్నాడు ... అయితే Administration ఎవరి చేతిలో ఉంది? పరిపాలనా విధానం ప్రజాస్వామ్యం చేతిలో ఉండాలి ప్రజాస్వామ్యం అంటే సంఘంగా ఉండడమే కాబట్టి వీరిని సంఘాలుగా ఏర్పడుటకు అవకాశం కల్పించి ఆ సంఘాలలో ఏమైన తప్పు చేస్తే చర్య తీసుకోవడం న్యాయంగా వుంటుంది అసలు సంఘంలో చేరడమే తప్పు అనేది చాలా ప్రమాదకరమైనది అందువల్ల ఆ G O ను ఉప-సంహరించుకోవడం న్యాయం ఉపసంహరించుకోవడం మాట అట్లాపెట్టి అసలు ఆ G O చేయడమే తప్పు Constitution లో ఉన్నటువంటి హక్కును కప్పిపుచ్చి G O తెచ్చే హక్కు ఎక్కడిది ప్రభుత్వానికి? Constitution యొక్క definition కూడా Executive చెప్పవలసిన స్థితివస్తే యిక వేరే చెప్పవలసినదేమీ ఉండదు కాని మన ఇండియాలో యింకా అటువంటి అన్యాయం రాలేదు కనుక మనకు కొంత ఆశా జనకంగా ఉన్నది ఇతర పరిస్థితులు కొంతవరకూ బాగానే వున్నాయి ఇందాక లక్ష్మణ దాసుగారు చాలా ఆనందంగా వుందని చెప్పారు నిజమే! ఊరు చుట్టూ తిరిగి వస్తే ఆనం దంగానే వుంటుంది, ఇంటికి వస్తే ఏ బాధ వస్తుందీ అదీ ఇప్పుడున్న సమస్య జాతీయంగా అంతర్జాతీయంగా అన్ని పరిస్థితులూ బాగానే వుంటున్నాయి కాని, ఒక్కొక్క వృత్తివారిని పిలిచి "మీ స్థితి ఏమిటయ్యా?" అని అడిగితే "మేమం ఎక్కడున్నామో, మాకే అర్థం కావడం లేదు" అంటున్నారు దీనిని బట్టి ఏదీకూడా సజీవమైన పునాదుల మీద లేదని జ్ఞాపకం వస్తున్నది అసలు విద్యావిధానం ప్రధానమైనది Teachers కు జీతాలు యివ్వ డానికి డబ్బు లేదని గోపాలరెడ్డిగారు అంటారు "మాకు సరిగా జీతాలు ఇవ్వడంలేదు, ఇంకా ఎక్కువ భారం పెట్టారు, అని చెప్పకోడానికి రూల్సు అడ్డం వచ్చాయని P A ల ద్వారా పట్టాభి రామారావుగారు అడ్డం వస్తారు? పోనీ ఇదికాదు పని అని High Court కు పెడదాము అంటే అక్కడ 100 రూపాయలు వేశాము అని వెంకటరెడ్డిగారు అడ్డం వస్తారు అయితే మరి వీరంతా ఇంకెక్కడికి పోగలరు? ఈ విధంగా Executive Encroachment చాలా అన్యాయంగా ఉన్నది ప్రజాస్వామ్యబద్ధంగా వారు సంబంధాలు పెట్టుకోడానికి అవకాశం ఇవ్వాలి Permission అడగడం, తీసుకోవడం అనేదిసరయిన పద్ధతికాదు సంఘాలుగా ఏర్పడిన తరువాత ఏమైనా తప్పు చేశాడని తోచినట్లయితే, వారిమీద చర్య తీసుకొంటే ఎవ్వరూ ఏమీ అనరు కాబట్టి ఈ తీర్మానాన్ని అంగీకరిస్తారని ఆశిస్తూ బలపరుస్తూ నేను విరమిస్తున్నాను

శ్రీ ప్రగడ కోటయ్య —అధ్యక్షా, బడి పంతుళ్ళకు జీతాలు యివ్వమని వెంకటేశ్వర్లుగారు తీర్మానం ప్రవేశపెట్టి ఉండినట్లయితే మేమంతా హృదయ పూర్వకంగాఆమోదించేవాళ్ళము కాని ఈ తీర్మానంలో ఆ సంగతిలేదు ఒక వర్గంతో అవిధేయతను ప్రోత్సహించడానికి మాత్రమే

ఈ తీర్మానం ఉద్దేశించబడినది తప్ప ఆ వర్గం యొక్క లాభం కోసం ప్రవేశపెట్టబడిందని నేనను కోవడంలేదు దీనిపై మాట్లాడేవారంతా చాలావరకు twist చేసి మాట్లాడుతున్నారు తప్ప సాఫీగా మాట్లాడి ప్రత్యేక సభ్యులెవరూ నిరూపించలేదు ఇది చాలా దురదృష్టకరమైన విషయం (పెంపుర ప్రతిపక్షాలు ఒకసారి ట్యాగ్ ఒక ప్రయత్నం)

ఊరకనే వారు ఉండడానికి ప్రయత్నం చేసినంతమాత్రాన వినగి కూర్చునేవాడుకాదు యొక్క నిర్ణయించినది ఎందుకు ముఖ్యంగా గమనించాలని కోరుతున్నాను

హైకోర్టు ఏం చెప్పింది, దానికి విరుద్ధంగా ప్రభుత్వం ఒక G O pass చేసిందంటున్నారు High Court చెప్పిన దానికి విరుద్ధంగా ప్రభుత్వం G O Pass చేసివుంటే వెంకటేశ్వర్లుగారు యిక్కడివరకు వచ్చివుండే వారుకాదు రూ 100 తో High Court లో writ వేసి ఆ G O ను అమలులోనికి రాకుండా వున్నంతవరకూ ప్రయత్నించేవారు G O pass అయిందంటున్నారు, కాని అసలు అది G O కానేకాదు Service Conditions ను regulate చేస్తున్నారు Service Conditions లోని Rule No 21 కు Amendment చేశారు అసలు Service Rules తయారు చేయవలసింది ఎవరు? ప్రభుత్వం చేస్తారా, లేకపోతే High Court Judge గారు చేయాలా? ఈనాడు 'ఆ సర్వీసు రూల్సులోబడి మేము ఉద్యోగాలు చేస్తాం' అని వచ్చి వారే ఒడి పంతుళ్ళ ఉద్యోగాలు చేస్తున్నారు ఆట్లా వచ్చిన వారు సర్వీసు రూల్సుకు లోబడి పనిచేయాలేదా Service Rules లో 'అది ఉన్నది, యిది ఉన్నది అని ఉండడంవలన ప్రయోజనంలేదు ఆ Rules ప్రకారం కొన్ని ప్రతిబంధకాలు ఉన్నప్పటికీ కూడా తమ జీవితాన్ని గడుపుకోవడానికి వాటికి లోబడే పనిచేయాలి ఈ రూల్సుకు లోబడి ఉంటాం అని పంతులు ఉద్యోగం కావాలని దరఖాస్తులు పెట్టుకొని వచ్చారు ఉద్యోగంలో చేరిన తరువాత, 'మాకు సర్వీసు రూల్సుతో నిమిత్తంలేదు మేము సంఘాలు పెట్టుకోడానికి అవకాశం కలుగజేయాలంటే'' అసలు సంఘాలు పెట్టుకోడానికి వీలులేదనేమాట ఎక్కడ ఉన్నది? Teachers సంఘాలు పెట్టుకోడానికి అవకాశం కల్పించాలని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు ఇదీ twist చేసి మాట్లాడడంకాదాయని వారిని ప్రశ్నిస్తున్నాను ఉన్నదున్నట్లుగా మాట్లాడడానికి వారు ముందుకు వచ్చారా? సంఘాలు పెట్టుకోడానికి వీలులేదని ప్రభుత్వం ఎక్కడ చెప్పింది? G O లో ఎక్కడాకూడా సంఘాలు పెట్టుకోకూడదని చెప్పలేదు వారు సంఘాలు పెట్టుకోడానికి Service Conditions లో సంపూర్ణమైన అవకాశాన్ని యిచ్చారు అయితే, 'సంఘాలలో చేరేటప్పుడు మా అనుమతి పొందవలసినది' అని సర్వీసు రూల్సులో తప్పని సరిగా కోరవలసి నటువంటి ఒక రూలును పెట్టారు సంఘాల యొక్క క్షేమం కోసమే ప్రభుత్వం ఆ నిబంధనను పెట్టింది ఇందులో పంతుళ్ళ క్షేమానికి విరుద్ధంగా ప్రభుత్వం నిర్ణయించిన దేమీ లేదు ప్రజాస్వామ్యంమీద విశ్వాసం లేనటువంటి వారు ప్రజాస్వామ్యాన్నిగూర్చి యిక్కడ

ఎవరికోసం ఉపన్యాసాలు చేస్తున్నారని అడుగుతున్నాను ప్రజాస్వామ్యంపట్ల మీకు సంపూర్ణమైన విశ్వాసంలేదు, అసలు విశ్వాసంలేదు అసలు విశ్వాసమే లేనటువంటి వారు ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్నటువంటి మాకు ప్రసంగాలు చేయడం చాలా హాస్యాస్పదమైన విషయం

మిస్టర్ డిప్యుటీ స్పీకర్ —మీరు Chair ను address చేయండి మీరు, మీరు అంటే బాగాలేదు

శ్రీ ప్రగడ కోటయ్య —అందువల్ల నేడు సంఘాలు ఎవరయినా పెట్టుకో వచ్చునంటే మిలిటరీవారు, పోలీసువారువచ్చి "మేము సంఘాలు పెట్టుకుంటాం" అంటే ప్రభుత్వం అంగీకరింపవలసినదేనా ? "ఇది ప్రజాస్వామికం రాజ్యాంగ చట్టంలో freedom of vote, freedom of speech, freedom of movement వున్నది కాబట్టి బజార్లలో ఏదిబడితే అది చేయడానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వుంది" అని చెప్పడం సరియేనా అని అడుగుతున్నాను ఇవ్వాళ మేమంన్న స్థానంలో రేపు కమ్యూనిస్టులుగాని, సోషలిస్టులుగాని వుంటే మిలిటరీకి, పోలీసులకు సంఘాలను పెట్టుకోడానికి అవకాశం ఇస్తారా ? ఈ ప్రజాస్వామికంలో వారు అక్కడ కూర్చుని మాట్లాడడానికైనా అవకాశం వున్నది కాని దురదృష్టవశాత్తు యీ దేశంలో వారే అధికారంలోకి రావడం సంభవిస్తే మళ్ళా మేము తిరిగి ఇక్కడ కూర్చుని మాట్లాడడానికైనా అవకాశం వుండదనే సంగతి మాకు తెలుసును

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు - అప్పుడు కూర్చోడానికి వారినెవరూ ఎన్నుకోరు

శ్రీ ప్రగడ కోటయ్య -అవునవును ! అదే చాలా పొరపాటు 1952 లో కాంగ్రెసు లోవున్న అభిప్రాయ భేదాలను ఆధారం చేసుకుని ఆంధ్ర దేశంలో అక్కడక్కడ కమ్యూనిస్టులు వస్తే "ప్రజలంతా నా ప్రక్కకే వచ్చారు, ప్రజలంతా మన 'ఇజా'న్ని సంపూర్ణంగా బల పరచారు, మనం హత్యలుచేసినా, దోపిడీలు చేసినా, దొంగతనాలు చేసినా, దౌర్జన్యాలు సాగించి నప్పటికీ కూడా, మామూలుగా ప్రజలంతా మనవెనుకనే వున్నారు "

*Mr Deputy Speaker* Please come to the point

*Sri B Sreeramamurthi* Mr Speaker, Sir, I rise on a point of Order Is it all relevant to the subject ?

*Mr Deputy Speaker* I myself have objected to it Perhaps Mr Sreeramamurthi has not heard me

శ్రీ ప్రగడ కోటయ్య —అందువల్ల ఆధోరణి అవలంబించడంకాదు నిర్మాణాత్మకమైన పతిపాదనచేసి ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ప్రయత్నం చేయాలి ఇవ్వాళ శ్రీ గోపాలరెడ్డిగారు అంగీకరించక పోవచ్చు, "బడి పంతుళ్ళకు రెండు రూపాయల జీతం అదనంగా యివ్వండి, మూడు రూపాయలు అదనంగాయివ్వండి, భారతప్రభుత్వాన్ని ఒప్పించో, లేక మరొకమార్గమేదైనా వుందేమో జాగ్రత్తగా పరిశీలనచేసి వారి జీతాలను పెంచండి" అని ప్రతిపాదిస్తే దానిని శాసన సభ్యులందరూ హృదయ పూర్వకంగా బలపరచేవారు ప్రభుత్వం కూడా దాని కనువగు మార్గాలు ఆలోచించే

వారు కాని ప్రభుత్వం క్రింద సమాజం శ్రేయస్సు కోసం పని చేయవలసిన సిబ్బందిలో విధేయత ప్రోత్సాహించే ఏ తీర్మానాన్నయినా సరే "మేము నిర్మాణయుతంగా పని చేస్తున్నాం" అనుకునే ప్రతిపక్షంగాని, మరెవరైనాగాని ప్రవేశపెట్టకూడదు ఈ దృష్ట్యా యీ తీర్మానాన్ని బలపరచలేక పోతున్నాను మిత్రులు శ్రీ వెంకటేశ్వర్లుగారు, వున్న వాస్తవాన్ని గ్రహించి తమ తీర్మానాన్ని ఉపసంహరించు కుంటారని ఆశిస్తున్నాను

*శ్రీ కె యల్ నరసింహారావు —అధ్యక్షా, ఉపాధ్యాయులకు సభాస్వాతంత్ర్య హక్కులను నిరాకరిస్తున్న G O ను ఉపసంహరించాలని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను ప్రజాస్వామిక వాదులు, Constitution కు విధేయులు అయిన పెద్దలంతా ఉపన్యాసము లిచ్చారు అయితే యజమానికి విధేయులుగానే కొంతమంది మాటలాడడం జరిగింది ఎందుకంటే విధేయతను అందరూ తప్పి ప్రవర్తిస్తున్నారంటూ తమ యజమానులకు విధేయత తెలుపుకుంటూనే బ్రతుకు తెరువు ముందు వుంటుందోలేదో అనే ధోరణిలో చెప్పుకోడానికి కూడా కొంతమంది ప్రయత్నం చేస్తున్నారు

*Sri Pragada Kotaiah* Mr Deputy Speaker, Sir, I take very serious objection to that The Member must withdraw it

*Mr Deputy Speaker* The Member must withdraw that word Nobody is a servant of anybody The Member must first withdraw that word

శ్రీ కె యల్ నరసింహారావు —దొంగలు కన్నా దొంగలు, దోపిడీవాళ్ళు అనే దానికన్న నేనేమీ చెడ్డమాట చెప్పలేదు

*Mr Deputy Speaker* The hon Member must withdraw that word Hon Members are not servants of other Members

శ్రీ కె యల్ నరసింహారావు —ఒకరిని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని నేను ఈ మాట అనలేదు దాని విషయంలో, పార్లమెంటరీ భాషా ప్రయోగం తడుముకోవలసిన అవసరం ఎవరికీ లేదు దాని విషయంలో మాకు అభ్యంతరం వుందని మీరు చెప్పినట్లయితే withdraw చేసుకోడానికి సిద్ధంగా వున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అది unparliamentary అని నేను అంటున్నాను

All hon Members are independent and nobody is servant of any other Member,

శ్రీ కె యల్ నరసింహారావు - వారు దానిని Unparliamentary అని అంటున్నారు కాబట్టి నేను ఉపసంహరించుకోడానికి నా అభ్యంతరం లేదు కాని భుజాలు తడుముకునే వారిని చూస్తే నే

*Mr Deputy Speaker* Yes, please continue

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు - Point of Order, Sir, ఇది unparliamentary అని ruling యిచ్చారు ఇదే వెందట లేదవ, ఆ ruling తెలుసుకోవడం ఇందాక "దొంగలు, దోపిడి దొంగలు" అని శ్రీ కోటయ్యగారి ఉపన్యాసంలో చెప్పారు శాసన సభ్యులలో దొంగలున్నారనా ? అది కూడా తేల్చుకుని, అది కూడా unparliamentary అని నేను యిప్పుడు తెలియ చేస్తున్నాను అదికూడా withdraw చేయించమని అడుగుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — Democratic method పైన చేసిన argument ను వారు బలపరుస్తూ democratic principle ను దాటిపోయే తత్వంగలవారు అనే base పైన మాట్లాడారేగాని ప్రత్యేకించి ఒక గౌరవ సభ్యుని విధానం అనేసంగతికాదు పార్టీ policy పైన మాట్లాడినసంగతి అది ఇంతకు పూర్వం అటువంటివి చాలాసార్లు జరిగినాయి ఎప్పుడు పార్టీల పాలసీలపైన criticism వచ్చినప్పుడు వ్యక్తిగతంగా గౌరవ సభ్యులు తీసుకోడానికి వీలుండదు

I do not think that it is any question to consider

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు —అధ్యక్షా ఇదికూడా వ్యక్తిగత గా తీసుకునేదికాదు విధానాలను సంబంధించినదే చెప్పారు

*Mr Deputy Speaker* I have given my ruling and the Member Sri K L Narasimha Rao has withdrawn it

శ్రీ కె యల్ నరసింహారావు —అధ్యక్షా, మీరు అభ్యంతరం చెప్పటం నేను withdraw చేసుకోవడం సరిపోయింది నా ఉపన్యాసమును కొనసాగనివ్వండి

*Mr Deputy Speaker* That is all right

శ్రీ కె యల్ నరసింహారావు —ప్రభుత్వం ఉత్తరువుగురించి చెబుతూ, మన రాజ్యాంగం గురించి చెబుతూ మన వ్యవహారాలన్నిటి గురించి చాలా [illegible] చెప్పారు కొన్ని ఎర్గాలలో అవిధేయతను తెచ్చిగొట్టే ఉద్దేశ్యంతో శ్రీ వెంకటేశ్వర్లుగారు తీర్మానం తెచ్చారని charge చేయడానికి కూడా ప్రయత్నం చేశారు అంతే కాదు వారు పేదవాల పెంచవలెననే తీర్మానం తెచ్చివుంటే ఉపాధ్యాయుల మీద తమ దయ ఎంతో ఒలికిపోతున్నట్లు ఉపన్యాసం చెప్పడానికి కూడా ప్రయత్నం చేశారు అయితే

ఒంటి చెయ్యన్నాం మేము రాజ్యాంగాన్ని అంగీకరిస్తున్నామా లేదా అనే అంశంపై రాజకీయ విదంగా దీనిని తీసుకునేదానికి, మన ముందున్న సమస్యపై మా పార్టీ policy ఏమిటి అని చర్చించడానికి ఎప్పుడు భారత ప్రభుత్వ చేసిన రాజ్యాంగ చట్టాన్ని అధిగమించకుండా రాష్ట్ర ప్రభుత్వాలుగాని, కేంద్ర ప్రభుత్వం గాని దానికి లోబడే పని చేయాలి. దానిని దృష్టిలో పెట్టుకొని మనం ఉపాధ్యాయుల చర్చించుకుంటే బాగు. ఇదే కాని రాజకీయంగా ఏవేవో కారణాలు చెప్పాలనుకోవడం ఆ భావ పద్దతి! గొప్పగా కేళ్లెపైనుంచే ఉండి ఒక్కడైనా ఏం మిత్రులు కూడా కొన్ని వారి అభిప్రాయాలు స్పష్టంగా చెయ్యన్నారు. లక్ష వాదించి గెలిచిన అంగీకరించక పోయినా యీ రాజ్యాంగ చట్ట ప్రకారం ఏర్పాటు కమ్యూనిస్టు ప్రభుత్వాలలో పత్రికా స్వేచ్ఛ సభ్యులు తమ అభిప్రాయాలను స్పష్టంగా చెయ్యవలెను. శ్రీ కోటయ్య గారిని ప్రజలు ఎన్నుకుంటారా, లేదా అనేది యిట్లా వున్నప్పటికీ వారిని ప్రజలు ఎన్నుకుంటే ఇక్కడ కూర్చోడానికి మాత్రం పెద్ద అభ్యంతరం వుండదని, దానిని గురించి ఇవ్వాళనే గుండెలు బాదుకొని బాధ పడవలసిన అవసరం ఏమీ లేదని వారికి సలహా యిస్తూ ప్రభుత్వం మన రాజ్యాంగ చట్టాన్ని ఏమైనా ప్రక్కకైనా గౌరవిస్తున్నదా అనేదానిని మనం చూడవలసిన అవసరం వుందని చేబుతున్నాను. దీన్ని గురించి మిత్రులు చెయుతూ రాజ్యాంగ సూత్రం ప్రకారం చేయకూడదనేది ఎక్కడా లేదు, Service Conditions కు సంబంధించిన Rule 21 ను ప్రభుత్వం మారుస్తూ ఆ విధముగా conditions ను ఏర్పాటు చేసినదని చెప్పవలసి కూడా ప్రయత్నం చేశారు. ఒప్పుకుంటున్నాను. మన దేశంలో defence కు సంబంధించిన ఉద్యోగులు పోలీసుకు సంబంధించిన ఉద్యోగులు, Executive కి సంబంధించిన అధికార్లు వున్నారు. వాళ్ళ విషయంలో, వారిని అదుపులో పెట్టడానికి ఒక రకంగా రాజ్యాంగ చట్టమే ప్రయత్నం చేసింది. కాని ఇప్పుడు మనం ఆలోచిస్తున్నది ఉపాధ్యాయుల విషయం ప్రభుత్వోద్యోగుల విషయం కాదు. వారు జిల్లా బోర్డుల క్రిందనున్న ఉపాధ్యాయులు. జిల్లా బోర్డులు సర్వ స్వతంత్ర సంస్థలనుకుంటున్నాం. వాటి క్రింద నున్న ఉపాధ్యాయుల విషయం మనం ఆలోచిస్తున్నాం. అట్లాంటప్పుడు ఆ విధంగా గాక మన దేశ రక్షణ కొరకు దేశంలో శాంతి భద్రతల కొరకు ఏర్పడిన పోలీసుల విషయంలో ఏ దృక్పథంతో మనం ప్రవర్తిస్తున్నామో మన పిల్లలకు, మన దేశానికి, రాబోయే జనాభాకు విద్య గరపి వారిని అభివృద్ధి పరచ వలసిన ఉపాధ్యాయులను సంకుచిత దృష్టితో చూడకూడదు. Order ఇవ్వడంతోటే ఆయుధాలు జరుపవలసిన పోలీసుల విధి. దాని మంచి చెడ్డలను ఆలోచించే పరిస్థితిలో వారుండరు. మిలిటరీవాళ్ళకు ఒక Order ఇచ్చారంటే ఫైర్ అంటేన్నేరే షూటంటే షూటే మాటంటే మాటే" అని ఒక సినిమాలో చూచాము కూడా. అట్లా కాకుండా ఉపాధ్యాయులు తమ విజ్ఞాన విశేషాలను పెంచుకుంటూ తమలో తాము సంఘటిత పరుస్తూ ఇతరులను సంఘటిత పరుస్తూ దేశాన్ని ముందుకు తీసుకుని పోయే బాధ్యత తమ మీద వున్నదని చాలపైనే వేసుకునేటట్లు చేయాలి. వారిని restrict చేసే వాటిని ఆలోచనలను కుదించి చేసే, మన దేశ అభివృద్ధి చెందుతుంది అనుకుంటే మాత్రం మనం చాలా పొరపడుతున్నాము. అట్లా కాకుండా ఉపాధ్యాయులు కూడా అభివృద్ధి పొందవలసిన అవసరం వున్నది.

కాన్‌స్టిట్యూషన్‌లో వారికి అటువంటి అధికారం ఇవ్వబడింది సర్వీసు కండిషన్ రూల్సు change చేస్తున్నామని ఇవాళ మంత్రిగారు చెప్పారు పర్మిషన్ తీసుకుంటే అసోసియేషన్స్‌లో చేరటానికి, యూనియన్స్ స్థాపించుకొనటానికి, వాటిని అభివృద్ధి చేసుకొనటానికి వారికేమీ అభ్యంతరము వుండదని మంత్రిగారు చెప్పారు పూర్వం ఇటువంటి order వుండేది కాని మద్రాసు హైకోర్టు దానిని రద్దు చేసింది అప్పుడు గవర్నమెంటు ఆ ఆర్డర్‌ను ఉపసంహరించుకొన్నది తరువాత rules ను మార్చటం కాన్స్టిట్యూషన్‌కు విరుద్ధం కాదని తెలుసుకొని ఆ rule ను జారీచేయుటం జరిగింది చట్టాలు చేసే అధికారం మనకు వుంది ఆ చట్టాల ద్వారా rules ను frame చేసే అధికారం మనకు వుంది కాని మనం చేసే చట్టములు కాని, rules కాని ఎట్టి పరిస్థితిలో కూడా కాన్‌స్టిట్యూషన్‌కు విరుద్ధంగా వుండకూడదు, అనే విషయమును ప్రతి వ్యక్తి దృష్టిలో వుంచుకోవాలి Rules ను చట్టాలను చేసే అధికారం వున్నదని మన ఇష్టం వచ్చినట్లు సభ్యుల స్వాతంత్ర్యపు హక్కును అపహరించే విధంగా చేస్తే అది కాన్‌స్టిట్యూషన్‌ను గౌరవించినట్లుకాదు మన duty ని అర్థం చేసుకోలేక పోయామని అర్థం ఇటువంటి సమస్యపైననే హైకోర్టులో రిట్ పిటిషన్ వేయుడింది పిటిషన్ వేసినవారి తరఫున వాదించిన లాయర్ల వాదనను, గవర్నమెంటువారి ఎడ్వకేటు జనరలు యొక్క వాదనను జడ్జీలు విని వారి మాటలు వింటే ప్రభుత్వం కాన్‌స్టిట్యూషన్ ను గౌరవిస్తున్నదా? ఈ order సరైనదని వాదించే పెద్దలు కాన్‌స్టిట్యూషన్ ను గౌరవిస్తున్నారా? లేదా? అని అనుకున్నారు

"It is well established that the exercise of any of the fundamental rights like right of free speech, right of freedom of religion or the right of freedom of association, cannot be made subject to the discretionary control of the administrative or executive authority which can grant or withhold permission to exercise such right at its discretion"

ఇది teachers "కు సంబంధించిన వ్యవహారం "మీరు మీ సంఘాలలో చేరాలంటే మా పర్మిషన్ తీసుకొని చేరాలి" అని ప్రభుత్వం అన్నప్పుడు పర్మిషన్ లేకుండా చేరరాదని మమ్మల్ని బెదరిస్తున్నారని వారు హైకోర్టులో పెట్టుకొన్నారు అప్పుడు Chief Justice మిగతా మెంబర్లు ఈ order ను రద్దు చేసి వారికి స్వేచ్ఛగా యూనియన్స్‌లో చేరే హక్కును కల్పించారు సుప్రీం కోర్టులో ఇటువంటి తీర్పు ఇదివరకు వచ్చి వుంది కనుక వారు ఈ విధంగా చేశారు సుప్రీం కోర్టువరకూ పోయే అవకాశం వుందని చెప్పిన మంత్రిగారు ఇది 1951 లో జరిగినా ఇంతవరకు సుప్రీం కోర్టుకు ఎందుకు వెళ్ళలేదో నాకు తెలియుటం లేదు

ఆర్థికమంత్రి (డాక్టర్ బి గోపాలరెడ్డి) — ఈ G O 1956 లో pass అయినా గౌరవసభ్యులు హైకోర్టుకు ఎందుకు వెళ్ళలేదో?

శ్రీ కె ఎల్ నరసింహారావు — G O pass అయినంత మాత్రాన హైకోర్టుకు పోవలసిన అవసరం మాకు లేదు ప్రభుత్వము తప్పుడు నిర్ణయముచేస్తే అది కోర్టులో నిలువదని మాకు తెలుసు ఒకసారి అది తప్పని హైకోర్టు నిర్ణయించినప్పుడు దానికొరకు మేము

కోర్టుకు పోవలసిన అవసరం లేదు ఏ ప్రభుత్వం కాని, ఏ ఆఫీసు కాని తప్పుడు పనులు చేస్తే అవి కోర్టులలో నిలవవు మీరు బుద్ధిమంతులు, రాజ్యాంగమును గౌరవించేవారు, స్వాతంత్ర్యవ ఎన్న గురించి పెద్ద పెద్ద ఉపన్యాసములు ఇచ్చేవారు కనుక ఇది చేస్తే బాగుంటుందని ప్రభుత్వమువారి ముందుకు మేము దీనిని తెచ్చాము మేము హైకోర్టుకు పోవటం పోవటమే ఒక కారణంగా తీసుకొని ఇట్లాగే వుంచుదామని ప్రభుత్వం ఆలోచించటం మంచిది కాదు ఒక తప్పు పని చేసిన తరువాత అది మేము గుర్తించామా ? మీరు గుర్తింప చేశారా ? అనే ఆత్మాభిమానమునకు పోకుండా, ఆ తప్పును ఎదుటివారు చూపినా సరే దానిని దిద్దుకొని, సక్రమమార్గంలో పరిష్కరించుకొని ముందుకు పోవటం సరియైన పద్ధతి ప్రభుత్వము అలా చేయకుండా, ప్రజాస్వామ్యమును గౌరవించకుండా అనేకదశాబ్దాలనుండివాక్, సభా స్వాతంత్ర్యాలకొరకు పోరాడామనే సంగతిని మరచి, ఇలా చేయుటంసరైన పద్ధతి కాదు గుంటూరునుండి వచ్చిన సభ్యులు ' దుష్టులు, దుర్మార్గులు, అని అన్నారు ' నేను ఒప్పుకుంటున్నాను బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోట్లాడిన గాంధీని, నెహ్రూను బ్రిటిష్‌వారు ఏమన్నారో ఆలోచిస్తే, అది దుర్మార్గత్వమే అవుతుందేమో నాకు తెలియదు మేము ఇక్కడ నైజాం ప్రభుత్వంతో పోరాడినపుడు (ఇప్పుడు చైర్‌లో వున్న డిప్యూటి స్పీకరుగారిని) మిమ్ములను పెద్ద గూండాగా నైజాము ప్రభుత్వం సృష్టించింది మమ్ములనందరిని అలాగే సృష్టించినది అధికారంలో వున్న వ్యక్తులు అదుపులో వున్న వ్యక్తి స్వాతంత్ర్యం కోరినపుడు అతనిని దుర్మార్గుడని అనటం సామాన్యమైనదే మెజారిటి వారినే follow అవాలని అనుకుంటే మనలో నిరంకుశత్వం పెరిగి పోతుంది అలా విలువ నివ్వకుండా, ప్రజాస్వామ్య దృక్పథమును దృష్టిలో వుంచుకొని దేశాన్ని పరిపాలించటం సరైన పద్ధతి యని మనవి చేస్తున్నాను 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్‌వారు ఈనాడు, ఇక్కడ లేరు మన హక్కులను వ్యతిరేకించిన నైజాము ప్రభుత్వం ఈనాడు అధికారములో లేదు ఈనాడు అధికారములో వున్నవారు వారి policy నే అనుసరిస్తే కొంత కాలమైన పిదప వీరుకూడా వారి స్థితికే వస్తారు ప్రభుత్వమునకు కొన్ని హక్కులు కావాలంటే నెహ్రూగారితో, కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి కాన్స్టిట్యూషన్‌లో మార్పు తీసుకురావటానికి సిఫార్సు చేయించాలి అంతే కాని కాన్స్టిట్యూషన్ change చేయకుండా ఇష్టం వచ్చినట్లు Rules చేస్తామని చెప్పటం న్యాయంకాదు న్యాయమైన పద్ధతి ద్వారానే అన్ని సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం పూనుకోవాలి

"Indeed we do not understand the learned Advocate-General to confer this position which has also found favour with our spirit in Supreme Court" (Sri C Ramesh Thaper *Versus* the State of Delhi)

ఇటువంటివి హైకోర్టులో వున్నాయి సుప్రీంకోర్టులో వున్నాయి అవసరం వస్తే ఏ కోర్టుకు అయినా పోవటానికి మేము సిద్ధంగా వున్నాము తాను చేసిన తప్పు ప్రభుత్వం దిద్దుకుంటుందనే ఆశతో ఈ తీర్మానము తీసుకు రావటం జరిగింది సుప్రీం కోర్టుకు వెళ్ళాలంటే మాకు డబ్బు కొరత వుందనే మాట నిజమే ప్రభుత్వము small savings అంటుంది అప్పులు సేకరిస్తుంది నిర్బంధంగా వసూలు చేసుకునే

అధికారం ప్రభుత్వానికి వుంది మేము అప్పు అడిగితే ఇచ్చేవారు చాల తక్కువగా వున్నారు మా ఇష్టం వచ్చినట్లు మేము చేస్తామనే మొండి పట్టుతోనే ప్రభుత్వము వ్యవహరిస్తే ప్రజలు సుప్రీం కోర్టువరకైనా వెళ్ళగలరని, వారు నిద్రలో లేరని నేను తెలియచేస్తున్నాను ప్రభుత్వం చిరస్థాయిగా వుండాలంటే సరైన పద్ధతిలో, జాగ్రత్తగా నడవటం అలవరచుకోవాలి దానిని వ్యతిరేకిస్తూ మాట్లాడిన మిత్రులు నేను చెప్పిన విషయాలు విన్నతరువాత వారు ఎక్కడ పొరబడ్డారో అర్థం చేసుకొని వుంటారని అనుకొంటున్నాను ఈ తీర్మానాన్ని మంత్రిగారు అంగీకరించక ఓటుకు వస్తే అందరు దీనికి అనుకూలంగా ఓటుచేసి వారి నిరంకుశత్వము పెరగకుండా చూసారని ఆశిస్తున్నాను

శ్రీ గోపిడి గంగారెడ్డి —పూజనీయ అధ్యక్షా, ఈ రోజున మేము కోరేదల్లా న్యాయంగా జరుగవలసినదనే న్యాయం కోరుతున్నామంటే అన్యాయం జరుగుతోంది కాబట్టే టీచర్లు సంఘాలు ఎందుకు కోరుతున్నారు అనేది బాగా ఆలోచించాలి అసలు టీచర్సే కాదు ఎవరైనా సరే సంఘాలు ఎందుకు కోరతారు? కడుపులో ఆకలిగా వుంటే ఆ ఆకలిని తీర్చుకోవడానికి సంఘటిత శక్తి అవసరము ఆ సంఘటిత శక్తి కావాలంటే సంఘం అవసరం ఎవరైనా ఈరోజున సంఘం కావాలంటున్నారంటే, వాళ్ళయొక్క న్యాయమైన కోర్కెలను నెరవేర్చుకొనుట కొరకు సంఘం కావాలంటున్నారు ఈ రోజున గవర్నమెంటు సర్వెంట్సును చాలా హీనంగా చూస్తోంది ప్రభుత్వం "మీరు చావండి మాకేమీ ఫర్వాలేదు" అన్న స్థితిలో ఉంటోంది టీచర్లు సంఘాలు పెట్టుకొని, పిల్లలకు చదువుచెప్పడం మానివేయడంలేదే! వాళ్ళ న్యాయమైన కోర్కెలను నెరవేర్చుకోడాని? సంఘం పెట్టుకుంటే తప్పు ఏముంది? ప్రభుత్వానికి ఎవరైనా సంఘం పెట్టుకుంటే భయం ఎందుకంటే అందరూ సంఘాలు పెట్టుకుంటేఈ ప్రభుత్వాన్ని ఎక్కడ కూలదోస్తారో అని! అటువంటప్పుడు సంఘాలు పెట్టకూడదంటే, వాళ్ళకు కడుపునిండా తిండి, కట్టుకోడానికి బట్టయిస్తే సరిపోతుందిగా మరి పోలీసులకు, ఎలక్ట్రిసిటీకి సంఘాల్ని వుంటున్నాయా అంటున్నారు? వాళ్ళకు కావలసినవన్నీ దొరుకుతున్నాయి కాబట్టి వాళ్ళకు సంఘాలు అక్కర్లేదేమో? ఒక్కసారి ఈ మంత్రులు పల్లెటూర్లకు వెళ్ళి, ఒక వారంరోజులు వుంటే ఈ పంతుళ్ళుపడే బాధలు తెలుస్తాయి పల్లెటూర్లలో పశువుల కొట్టాలవలె ఉంటున్నాయి ఈ టీచర్ల ఇండ్లు జైళ్ళలో ఖైదీల బ్రతుకు కంటే అన్యాయంగా ఉంటోంది, ఈ రోజున అధ్యాపకుల జీవితం ఇటువంటి దుర్భర జీవితంతో, ఆత్మవేదన చెందుతున్నారు అందుకోసం సంఘాలు కావాలని అడుగుతున్నారు ఈసంఘాలవల్ల ఏవో పార్టీలు లాభం పొందుతున్నాయనే దృక్పథంతోనే ప్రభుత్వం ఎప్పుడూ చూస్తుంది ఇది పార్టీల సమస్య కాదు తిండి, బట్ట సమస్య అందుకోసం ఈ జి ఓ ను వెంటనే ఉపసంహరించుకొనవలెనని నేను విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను

శ్రీ కె సుబ్బారావు —అధ్యక్షా, ఈ తీర్మానంపై చర్చ నాకు చాల ఆశ్చర్యం కలిగించింది దయ్యాలు వేదఘోష చేస్తూంటాయంట ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించేవారు రాజ్యాంగాన్ని అనుసరించి ఉపన్యాసాలు చేస్తూంటే వింతగానే కనబడుతుంది అసలు రాజ్యాంగం ఏమి చెప్పింది? రాజ్యాంగ చరిత్ర అందరు చక్కగా నేర్చుకుంటే, 'Liberty is no Licence'

స్వాతంత్ర్యము స్వేచ్ఛా విహారము కాదు ఎవరికి వారు జీతం తీసుకుంటూ, ఇష్టాను సారం ప్రవర్తించడం అనేది దేశంలో స్వాతంత్ర్యము అనుపించుకోదు అది స్వేచ్ఛ అనుకోవచ్చు అలాగే ఎవరైనా ఒక సంఘం ఏర్పాటు చేసుకొని, తమ పురోభివృద్ధికి తమ సర్వసౌఖ్యాభివృద్ధికి పాటు పడవచ్చును ఏ సంఘం అయితే ఏర్పడి, సమాజాన్ని కూకటి వ్రేళ్ళతో, కూలంకషంగా పుట్టి పురుగు తొలచినట్లు తొలుస్తుందో, అటువంటి సంఘాల గురించి ప్రభుత్వము ఆలోచన చేయవలసి యుంటుంది పుస్తకాలలో వ్రాసినంతమాత్రాన, స్వాతంత్ర్యము ఇచ్చావంటే, ఎం ఇష్టం వచ్చినట్లు వారు ప్రవర్తించమని ఎక్కడా చెప్పలేదు దానిలో హద్దూ పద్దూ ఏర్పాటు చేసి వ్యవహారించవలసినదని చెప్పారు కనుకనే స్వాతంత్ర్యంవల్ల సంఘముగా ఏర్పడవచ్చు ఏ రాజ్యాంగ సంఘం ఏర్పడుటకు స్వాతంత్ర్యము ఇచ్చినదో, ఆ రాజ్యాంగాన్ని కూకటి వ్రేళ్ళతో కదలించడానికి చేసే కుట్రలకు లోనయ్యే పసిపిల్లవాలు పన్నిన, పన్నుగడదారుల చేతులలో పెట్టుటకు మాత్రం ఎవరూ ఒప్పుకోరు ఫెడరేషన్ అంటున్నారు పాపము దానిని గురించి టీచర్సుకు తెలియదు మొదట కాని ఈ కమ్యూనిస్టు పార్టీవాళ్ళు 'They commit rape on immature brains' అని ఒక సూత్రం ఉంది ఎక్కడెక్కడ ఏ సంఘం, ఎప్పుడు ఏర్పడుతుందో, అక్కడకు ఈ పెద్దమనుష్యులు పోయి వాళ్ళ బుద్ధి చెరపడానికి పూనుకుంటారు "మీకు జీతాలు ఎక్కువ చేయవచ్చును మీరంతా ఒకటిగాకండి, అందుకోసం మీరందరూ Federation లో చేరండి" అని అంటారు అసలు టీచర్సు ఈ ఫెడరేషన్ లో చేరకుండా వుంటే, ఈ ముప్పు వచ్చేది కాదు వారికి ఒక ఫెడరేషను ఉండటం ఏర్పడ సరికి నోటికి కళ్ళు త్రాగించినట్లు అయింది ఉపాధ్యాయ వర్గానికి ఒక్క జీతం ఎక్కువ కావాలనే కాదు, ఎన్ని వికార చేష్టలు చేయవలెనో అన్నీ చేసేందుకు వీళ్ళని పురికొల్పి టీచర్సుకు పెద్ద ముప్పు తెచ్చిపెట్టినారని, నేను గట్టిగా చెప్పుచున్నాను నేను ఇందులో రాజ్యాంగ సూత్రాలకు అడ్డము చెప్పడము లేదు రాజ్యాంగ సూత్రాల ప్రకారం, శాసన నిర్వహణ, శాసనవివరణము, శాసననిర్మాణము చేసే అధికారము మాకు ఉంది నేను చేసిన శాసననిర్మాణములో, ఎక్కడైనా లోటు కనబడినట్లయితే, ఆ లోటును సవరణ చేసే అధికారం నాకు ఉంది

శ్రీ జి ఎల్లమందారెడ్డి —On a point of order, Sir శాసనానికి భాష్యంచెప్పే అధికారము High Court కు మాత్రమే ఉంది Execute చేసే వారు వీరికే భాష్యం చెప్పే అధికారం వున్నట్లు మాట్లాడుతున్నారు ఈ సందర్భంలో Ruling యివ్వమని కోరుతున్నాను

*Mr Deputy Speaker* No ruling

శ్రీ జి ఎల్లమందారెడ్డి —No Sir, వివరణ చెప్పే అధికారం ప్రభుత్వానికి వుందని చెప్పుతున్నారు ఆ అధికారం హైకోర్టుకే గాని ప్రభుత్వానికి కూడా ఉందా అని అడుగుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —కూర్చోండి

శ్రీ కె సుబ్బారావు —ఎల్లమందారెడ్డిగారికి ఈ మూడు గూడ తెలియవు శాసన వివరణము చేసే అధికారం అందరికీ వుంది శాసననిర్మాణ కర్తలము మేము శాసన నిర్మాణము చేస్తాము దేశం నాలుగు చెఱగులలో ఉండే యావన్మందిని కూడ, దేశంయొక్క సుఖ సౌభాగ్య సమృద్ధికి అదుపులో, హద్దులో ఉంచి తీరవలసినదనే చట్టము చేసే అధికారం మన చేతిలో వుంది అటువంటి అధికారం ఉండేటప్పుడు, దేశంలోని ప్రజల సుఖానికి, లేకపోతే అభివృద్ధికి కుట్రచేసే, ఏ సంఘాన్ని అయినా అభివృద్ధిలోకి రాకుండా ప్రయత్నించుటకు రెండు కండ్లే కాదు అన్ని కండ్లతోను, దేశంలో ఎక్కడెక్కడ ఏమి జరుగుతున్నది గమనించి, అవినీతిని అదుపులో పెట్టవలసిన అధికారం శాసన నిర్మాతలపై ఉంది అందుకే శాసననిర్మాతలు ఎక్కడెక్కడ వ్యవహారము ఎట్లా జరుగుతున్నదో గమనించవలసి యున్నది పురోభివృద్ధికి సంఘాలు పెట్టుకోవచ్చు తప్పులేదు

“బ్రతుకలేనివాడు బడి పంతులు” అని వారే చెప్పారు పోకిరీలకు పోలీసులని, “చదువురాని వారికి సర్వే” అని కూడా పూర్వులు చెప్పారు ఉపాధ్యాయ వృత్తి ఉత్తమోత్తమ వృత్తి అయ్యేది ఉపవాస వృత్తి అని కూడా చెప్పారు ఈ ఉపవాస వృత్తికి లోబడి దేశంలో తగినటువంటి పనిచేస్తూ దేశాన్ని వృద్ధి చేయడానికి అవకాశం వుంది “ఏనాడైతే నాదేశంలోని పిల్లల తల్లి దండ్రులకు నూరు రూపాయలు సంపాదించే శక్తి నా శాసనాలద్వారా, నేను వేసే ప్లాను, ద్వారా వస్తుందో, ఆనాడే ఉపాధ్యాయునకు నేను 100 రూపాయల జీతం యిస్తాను, అంతవరకు ఇవ్వడానికి ఈ దేశంలో మేము నోచుకోలేము” అని చెప్పడం వేరు “ఏనాడైతే మేము చేసే పథకాలను బట్టి ప్రజలకు మేలు కలుగుతుందో ఆనాడు వారు శక్తి సామర్థ్యాలను బట్టి పంతుళ్ళ జీతాలు ఉంటాయిఅనడం న్యాయంకాదు ప్రజల ఉన్నతి, ప్రజలయొక్క సుఖం ఉపాధ్యాయుని సుఖం, ప్రజలు పది మందిలో తానూ ఒకడై చావడం ఉపాధ్యాయ వృత్తిలోని ఉత్తమ రహస్యం అంతే కాని, ఆందోళన చేస్తే అనవసర ప్రచారం చేస్తే తనకుకాని, యితరులకుగాని ఎట్టి ప్రయోజనం జరగదు మాకు వారు ‘బ్రతుకలేని బడిపంతులు’ కాదు ఉపాధ్యాయ వృత్తి ఉత్తమ వృత్తి గనుక మహాప్రభో! మీరు దేశానికి మంచి మార్గం చూపించండి ఉపాధ్యాయ వృత్తిని గురించి చెప్పకపోతే నాకది తెలియదని వారు చెప్పవచ్చు నేను స్కూలు నడుపు తున్నాను ఆదివారమూ, సోమవారమూ ముందు ఈ వారాలలో? అనే చెప్పగల ఉపాధ్యాయుడు యీ పొద్దు లేడు ఆదివారం శెలవు కనుక ఆదివారమే కడపటి దినముకునే ఉపాధ్యాయులు ఉన్నారు ఈనాడు తమ ఇష్టం వచ్చిన సంఘంలో చేరుతారు అని కొందరు ఉపాధ్యాయులు చెప్పడంలో అర్థంలేదు Service is servitude ఇంకొకనిదగ్గర తాబేదారీ చేసేంతవరకు నాకు నౌకరే అతను నా అనుమతి పొందే అతను ఏమైనా పని చేయాలి పని చేయవలసినది కాని, అంతకంటె ఏమీ చేయడానికి వీల్లేదు District Board Special Officer చేతిక్రింద తాను పని చేస్తున్నంతవరకు ఆయన అనుమతి తీసుకొని, న్యాయమైన సంఘమని అతనికి చెప్పి సంఘంలో చేరవచ్చు లేకపోతే ఏమైనా సరే ఉపాధ్యాయవృత్తి అప్పుడే విడిచిపెట్టేసి “శ్రీమద్రమారమణ గోవిందో” అని ఏమైనా చేసికోవచ్చు ఎవరివద్ద వున్నాడో అతనికి సర్వాధికారం వుండాలి ఉపాధ్యాయ వృత్తిలోనే వుండి ఈ పురుగును పుట్టించి, ఈ దేశాన్ని

అనేక రకాలుగా దుర్మార్గపు వృత్తుల్లో నడిపించే పని చేయకూడదు అటువంటి పెద్దమనుష్యులు ఎంతమంది వున్నారో, నాకు దరఖాస్తు చేస్తే వారి గుణ గణాలను బట్టి వాని ఉత్తమ నడవడిని బట్టి, వారి వృత్తి భావాన్ని బట్టి నేను ఉపాధ్యాయుల వృత్తికి తగినటువంటి వారిని ఇస్తాను ఇందులో లోపభూయిష్టమైనది ఏమీ లేదు వారు ఎక్కడ service చేసినప్పటికీ, 'Service is servitude' అనేది గ్రహించాలి ఒకరి చేతి క్రింద నౌకరి చేసేంతవరకు, ఆ అనుమతి పొందీ చేయవలసినదే కాని లేకపోతే చేయడానికి వీల్లేదు ఇవన్నీ కూడా చిన్న సూత్రాలు, ధర్మ సూక్ష్మాలు కనుక అవి లేకుండా స్వాతంత్ర్యం వుంది, స్వాతంత్ర్యముంది అంటే, దేశాన్ని కూకటి వేళ్ళతో కదలించమని స్వాతంత్ర్యము చెప్పలేదు ఏవిషయంలో నైనా తప్పు చెయ్యమని చెప్పలేదు మాట్లాడడానికి అధికారమున్నదని ఎక్కడంటే అక్కడ ఏమండీ అది మాట్లాడడానికి నాకు అధికారం లేదు కనుక కాంగ్రెసు Constitution లో వుండే, ఒక హద్దుకు లోబడి దేశాన్ని సంరక్షణ చేసుకు వస్తున్నదని అనుకుంటున్నాను ఈ దేశంలో Citizenship అటువంటి వానికి లేదని నేను చెబుతున్నాను

శ్రీ బసవ మానయ్య —కాంగ్రెస్ Constitution అని చెప్పుకుంటున్నారే, అది భారతదేశం Constitution కాని ఒక్క పార్టీ Constitution అనేది ఏమున్నది

శ్రీ ఈగూరి చిన్నప్ప (మహబూబ్ నగర్) —అధ్యక్షా, ముఖ్యంగా ఇంతవరకు చాలామంది సభ్యులు ఈ విషయంపైన చాలా రసాభాసలతో ఒక పార్టీపై ఇంకోపార్టీ నిందారోపణలు చేసికోవడం జరుగుచున్నది అయితే నేడు ముఖ్యంగా స్వతంత్ర ప్రజా స్వామ్య మంటే ఇప్పుడు మన సుబ్బారావుగారు చెప్పినట్లు విచ్చల విడిగా ఒక హద్దు లేకుండా ఒక పద్దు లేకుండా యీ విధంగా సంచరించడమనేది కాదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను చాలా శాంతంగా యీ విషయాలను ఆలోచించవలసి వుంటుంది ముఖ్యంగా నేడు ప్రజాస్వామ్య యుగంలో ప్రతి పౌరునకు, ప్రతి బాల, బాలికకు విద్య తప్పకుండా చెప్పేటటువంటి ఒక బాధ్యత చాలా మట్టుకు ప్రభుత్వంపై వున్నదని అందరకు తెలుసును అటువంటప్పుడు నేడు ఒక ప్రైపు రాజకీయ పార్టీల యొక్క ప్రమేయాలకు లోబడి విద్యార్థి సంఘాలు పెరుగుతున్నాయి వారి సానుభూతి సంపాదించుకోవడానికి ఏదో ఒక పార్టీ వారి సమస్యలను తీసుకొని మాట్లాడుతుంది నేడు ఉపాధ్యాయులకు కూడా ఈ విధంగా సానుభూతిని తెలుపుతూ Federations, సంఘాలు, ఏర్పాటు చేసి యీ విధానాన్ని అవలంబించి, వారందరికీకూడ, ముఖ్యంగా సంఘ బలానికి మించినది లేదని నచ్చ చెప్పడానికి అవకాశం కలుగుతోంది అటువంటప్పుడు ఉపాధ్యాయులందరూ కూడా ఇదేవిధంగా నేడు సంఘటితమై కొన్ని రాజకీయ పార్టీలకు లోనై, విద్యార్థులు చేసినట్లుగానే strikes కు, ఊరేగింపులుకు దిగుతున్నారు ప్రతి వ్యక్తి తప్పకుండా ప్రజాస్వామ్య పరిస్థితులలోవుండి విద్యావంతుడు కావాలి మనకు స్వాతంత్ర్యం వచ్చి 10 సంవత్సరాలు నిండినప్పటికినీ నూటికి 80 మంది విద్యావంతులు కావాలని మనము ఆశిస్తున్నప్పటికీ, అది అంతా కూడా ఏమీ లాభం లేకుండా అయిపోతున్నదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను ఈ విధంగా

సమ్మెను ప్రారంభంచేసి ఒక హద్దూ పద్దూ లేకుండా సాగితే, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా చేరితే ఇంక పాఠశాలలన్నీ మూత పడితే విద్యార్థులు చెడిపోక ఏమి ఒరుగుతుంది విద్య అనేది బొత్తిగా పిల్లలకు లేకుండా పోతుంది ముఖ్యంగా కూలీలకు సంఘాలున్నాయి దేశంలో ఇలాంటి సంఘాలు అనేకం వున్నాయి వాటితోపాటు ఉపాధ్యాయుల సంఘాలు కూడా ఉండాలి" అంటున్నారు కూలీల, రైతుల సంఘాలకు, తరువాత ప్రభుత్వ ఉద్యోగుల,ఉపాధ్యాయుల, సంఘాలకు భూమ్యాకాశమంత తేడా వుందని నేను మనవి చేస్తున్నాను

The House then adjourned till Two of the Clock on **Tuesday**, the 25th February 1958

---